ప్రభాతనవ
SINGIDI
తెలుగు దినపత్రిక
# సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
మంగళవారం 30 జూన్ 2026 సంపుటి: 1 సంచిక: 13 పేజీలు 12 వెల: 6.50
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar Adilabad

## ఘనంగా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం

### ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

**విక్టోరియా, జూన్29 (సింగిడి):** భారత్–సీషెల్స్ మధ్య ఉన్న చిరకాల స్నేహబంధానికి అద్దం పట్టేలా సీషెల్స్ 50వ స్వాతంత్య దినోత్సవం ఘనంగా జరుగుతోంది. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా సీషెల్స్‌కు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ జాతీయ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



2



## ఖమేనీ అంత్యక్రియలకు మోదీ దూరం

**జులై 4న ఖమేనీ అంతక్రియలు ప్రారంభం**

**ఆ సమయంలో ఇండోనేషియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పర్యటనకు మోదీ**

**భారత్ తరపున బిహార్ గవర్నర్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి**

2

### రామమందిర విరాళాల కేసు-

## అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నో

వేసవి సెలవుల తర్వాత విచారణకు జాబితా

**మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ వాంగ్మూలం నమోదు**

**చంపత్‌రాయ్, అనిల్ మిశ్రా, గోపాల్ రావు**

**అయోధ్య విడిచి వెళ్లాలని న్యాయవాదుల డిమాండ్**



2

## భారీ వర్షాల కారణంగా మధిర సభ రద్దు

సీఎం రేవంత్ సభను హైదరాబాద్‌కు మార్చిన ప్రభుత్వం

శిల్పకళా వేదికలో 'రైతు భరోసా పంపిణీ సదస్సు'

నేడు సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం

రైతు వేదికల నుంచి వర్చువల్‌గా రైతుల భాగస్వామ్యం

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు ప్రభుత్వ కార్యక్రమాలపైనా ప్రభావం చూపుతున్నాయి. ఖమ్మం జిల్లా మధిరలో మంగళవారం జరగాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'రైతు ఆశీర్వాద సభ'ను చివరి నిమిషంలో రద్దు చేశారు. వర్షాల కారణంగా సభను హైదరాబాద్‌కు మార్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మధిర నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది.

**- హైదరాబాద్, జూన్ 29 (సింగిడి)**



2



మూసి పునరుజ్జీవ ప్రాజెక్ట్... తెలంగాణ భవిష్యత్తుకు

## బలమైన పునాది

### పేదలకు అన్యాయం జరగనివ్వం..

**భూ సేకరణ, పునరావాసంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమీక్ష**

**సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష.. మానవీయ కోణంలో భూసేకరణ**

*మూసీ ప్రాజెక్టుతో ఎవరికీ అన్యాయం జరగనీయబోమని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మానవీయ కోణంలో భూసేకరణ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. మూసీ ప్రాజెక్టు భూసేకరణ, పునరావాసంపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇళ్లు కోల్పోయేవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలన్నారు. భూములు కోల్పోయే వారికి పరిహారం, పునరావాసంలో రాజీ ఉండదని పొంగులేటి స్పష్టం చేశారు.*

**- హైదరాబాద్, జూన్ 29 (సింగిడి)**

తెలంగాణ రాష్ట్ర రాజధాని, మహానగరం హైదరాబాద్ భవిష్యత్ చిత్రపటాన్ని తిరగరాసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'మూసి పునరుజ్జీవ ప్రాజెక్ట్' కేవలం ఒక నది శుద్ధీకరణ కార్యక్రమం మాత్రమే కాదు, ఇది తెలంగాణ భవిష్యత్తు ఆర్థిక, పర్యావరణ ప్రగతికి ఒక బలమైన పునాది అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. భాగ్యనగరానికి సరికొత్త ...మిగతా 2లో

## దమ్ముంటే చర్చకు రండి..

### కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కిషన్ రెడ్డి చాలెంజ్!

**సీఎం రేవంత్ రెడ్డి సిబ్బంది కూడా బీజేపీనే కోరుకుంటున్నారని హాట్ కామెంట్స్**

2

# మందేమోసం... ప్రాణమే ఫణం


### అంతా నాసిరకం కోట్ల వ్యాపారం

**రాష్ట్రంలో మెడికల్ దందా జోరుగా సాగుతోంది. భారీ ఎమ్మార్పీలతో నాసిరకం మందులు అంటగడుతూ జనం ప్రాణాలతో చెలగాట మాడుతున్న పరిస్థితి. సంపాదనే లక్ష్యంగా యథేచ్ఛగా అడ్డదారులు తొక్కుతున్నా పట్టించుకునే వారే కరువవుతున్నారు. ఫార్మా కంపెనీలు, ఏజెన్సీల సహకారంతో స్వల్ప వ్యవధిలోనే కొందరు కోట్లకు పడగలెత్తుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు 'మామూలు'గా వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది.** - స్టేట్ బ్యూరో - (సింగిడి)

### భారీ ఎమ్మార్పీలతో జనంపై భారం..

ఆఫర్లతో వైద్యులను ఆకర్షిస్తున్న వైనం.. పట్టించుకోని అధికారులు..

రాష్ట్రంలో 45 వేల మెడికల్ షాపులు.. కేవలం గ్రేటర్ పరిధిలోనే 25వేలు



**డాక్టర్లకు భారీ ఆఫర్లు ఇస్తూ....**

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మందుల దుకాణాలు, ఏజెన్సీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఈ దందాలో ఫార్మా కంపెనీలు, ఏజెన్సీలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. స్కీంలు, ఆఫర్లతో వైద్యులను ప్రలోభాలకు గురి చేస్తున్నాయి. తమ కంపెనీ మందులనే రాసేలా భారీ తాయిలాలతో ఆకర్షిస్తున్నాయి. ఇన్సెంటివ్‌లకే పరిమితం కాకుండా ఖరీదైన కార్లను సైతం ఆఫర్ చేస్తున్నాయి. విదేశీ టూర్ల వంటి ప్యాకేజీలతో ఆకట్టుకుంటూ తమ పని కానిచ్చుకుంటున్నాయి. వృత్తి ధర్మం మరిచిన కొందరు వైద్యులు, సదరు కంపెనీలు, ఏజెన్సీల మాయలో పడిపోతున్నారు. వారిచ్చే మందులను రాస్తూ ఈ దందాలో భాగస్వాములవుతున్నారు.

**ఆసుపత్రికి వస్తే చాలు....**

చిన్నపాటి జ్వరం, జలుబు, దగ్గు తదితర సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే చాలు.. అడుగు పెట్టగానే బాదడం మొదలు పెడతారు. అవసరం లేకున్నా ఐదారు రకాల పరీక్షలు రాసేస్తారు. ఆ రిపోర్ట్ సాధారణంగా వచ్చినా మళ్లీ పేజీ నిండే మందుల ప్రిస్క్రిప్షన్ ఉంటుంది. ఇక్కడ ప్రత్యేకం ఏంటంటే ఆ మెడిసన్ ఆసుపత్రి అనుబంధ మెడికల్ షాపులో మాత్రమే లభ్యమవడం. ఒకవేళ మనం బయట డిస్కౌంట్ ఉంటుందని చెబితే అక్కడ ఇవి దొరకవని ఓ ఉచిత సలహా ఇస్తారు. పోనీ కొందామని చూస్తే బైర్లు కమ్మే రేట్లతో బిల్లు చేతికి ఇస్తారు. పేషెంట్లను భయపెట్టేలా వ్యవహరించే వారి తీరుతో గత్యంతరం లేక వాటిని తీసుకోక తప్పని పరిస్థితి. ఇలా తమకు అధిక శాతం పర్సెంటేజీ వచ్చే మెడిసిన్‌ను విక్రయిస్తూ రద్దీకి అనుగుణంగా నిర్వాహకులు రోజు రూ.వేలు కాదు.. లక్షల్లోనూ ఆర్జిస్తుండడం గమనార్హం. నిబంధనల ప్రకారం ప్రిస్క్రిప్షన్‌పై మందు స్వభావాన్ని తెలిపే మాలిక్యూల్ మాత్రమే రాయాల్సి ఉన్నా పట్టించుకోకుండా తమకు ఇన్సెంటివ్‌లు ఇచ్చే కంపెనీల పేర్లను కొందరు వైద్యులు బాహాటంగానే రాస్తున్నారు. కంపెనీల పేర్లు రాయడం ఇండియన్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధమని తెలిసినా పట్టించుకోకపోవడం గమనార్హం.

**నాసిరకం మందులు....**

నాసిరకం, ప్రత్యామ్నాయ మందులు తయారు చేస్తున్న కొన్ని ఫార్మా కంపెనీలు వాటిని అమ్ముకునేందుకు వైద్యులనే ఎంచుకుంటున్నారు. స్కీంలు, ఆఫర్లతో డాక్టర్లను ఆకర్షిస్తుండగా వారు వాటిని ప్రిస్క్రిప్షన్‌లో పొందుపరుస్తున్నారు.

**అధిక ఎమ్మార్పీ.....**

రూ.10తో తయారైన మందులకు పలు ఫార్మా కంపెనీలు రూ.200 నుంచి రూ.300 వరకు ఎంఆర్‌పీ ముద్రిస్తున్నాయి. వాటిని విక్రయించేందేందుకు ఏజెంట్లు, డాక్టర్లకు భారీ ఆఫర్లు ఇస్తున్నాయి. అంతేకాకుండా మెడికల్ షాపులకు వన్ ప్లస్ వన్ ఆఫర్లు, స్పెషల్ డిస్కౌంట్లు ఇస్తుండడంతో వారు పేషెంట్లకు బ్రాండెడ్‌వి కాకుండా వీటినే అంటగడుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత డ్రగ్స్ కంట్రోల్ అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

## సాయికృష్ణ లాకప్ డెత్ కేసు.. లొంగిపోయిన హెడ్ కానిస్టేబుల్స్



రౌడీ షీటర్ సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ రోజు ఉదయమే క్రైమ్ కానిస్టేబుల్ బాబురావును సిట్ అధికారులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచగా.. సాయంత్రానికి మరో ఇద్దరు లొంగిపోయారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, నాని లు సూర్యారావు పేటలోని ఏసీపీ ఆఫీసులో లొంగిపోయారు. దీంతో కేసు కీలక మలుపు తిరిగింది. ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న పోలీసులు.. అసలు సాయికృష్ణ చనిపోయిన రోజున ఏం జరిగింది? అతని మృతదేహం ఏం చేశారు? అనే విషయాలపై ఇద్దరినీ విచారిస్తున్నట్లు సమాచారం.

**- విజయవాడ, జూన్ 29 (సింగిడి)**

2

### రాజ్యసభ ప్రతిపక్ష నేతగా

## మరోసారి మల్లికార్జున ఖర్గే

### ఖర్గేను ప్రతిపక్ష నేతగా గుర్తించిన రాజ్యసభ ఛైర్మన్

**ఈనెల 26నుంచి అమల్లోకి రానున్న ఖర్గే నియామకం**

రాజ్యసభకు తిరిగి ఎన్నికైన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రతిపక్ష నేతగా మళ్లీ గుర్తింపు పొందారు. ఆయన పదవీకాలం ఈనెల 25తో ముగియనుండగా ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో తిరిగి ఎన్నికయ్యారు. దీంతో రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్ ఖర్గేను ప్రతిపక్ష నేతగా గుర్తించారు. ఈనెల 26నుంచి ప్రతిపక్ష నేతగా ఆయన నియామకం అమల్లోకి వస్తుందని రాజ్యసభ సెక్రటరీ జనరల్ PC మోదీ బులెటిన్ విడుదల చేశారు.

**- న్యూఢిల్లీ, జూన్ 29 (సింగిడి)**



2



### వినూత్న ఆలోచనల వేదికగా

## విశాఖ సిఐఐ సదస్సు

### భవిష్యత్ అభివృద్ధి దిశలపై విస్తృత చర్చలు

ఫ్యూచరిస్టిక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ఏర్పాట్లపై చంద్రబాబు సమీక్ష

విశాఖలో జరగబోయే పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో కేవలం పెట్టుబడులు, వ్యాపార అవకాశాలపైనే కాకుండా పబ్లిక పాలసీలు, వినూత్న ఆలోచనలు, భవిష్యత్ అభివృద్ధి దిశలపై కూడా విస్తృత చర్చలు జరగాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రాంతీయ సదస్సుల్లో కూడా ఎంఓయూలు కుదుర్చుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వ్యవసాయం, ఉద్యానరంగం, ప్రకృతి వ్యవసాయం, సర్క్యులర్ ఎకానమీ, ఆధ్యాత్మికత, స్ట్రెస్ ఫ్రీ వర్క్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు.

**- అమరావతి, జూన్29 (సింగిడి)**

## ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

### విజయ్ ప్రభుత్వం ఎక్కువకాలం కొనసాగకపోవచ్చు

**టీవీకే ప్రభుత్వంపై స్టాలిన్ విమర్శలు.. మరో మూడు నుంచి ఆరు నెలల్లోనే ప్రభుత్వం కూలిపోయే అవకాశం ఉందన్న సంకేతాలు**

**ఎప్పుడైనా ఎన్నికలు రావొచ్చని పార్టీ శ్రేణులకు అప్రమత్తం చేసిన స్టాలిన్**

2



### వైద్య పరీక్షల కోసం

## ముంబైకి పవన్

**రెండు భుజాలకు గాయాలతో బాధపడుతున్న పవన్**

**కోకిలాబెన్ అంబానీ ఆసుపత్రిలో చేరనున్న డిప్యూటీ సీఎం**

**ఆయన వెంట భార్య అన్నా కొణిదెల కూడా పయనం**

2

### తెలంగాణలో భారీగా

## డీఎస్పీల బదిలీలు

ఒకేసారి 36 మంది ట్రాన్స్‌ఫర్, ఎక్కువ మంది వాళ్లే..!

తెలంగాణ పోలీస్ శాఖలో భారీగా ట్రాన్స్‌ఫర్లు చోటు చేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 36 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ, పోస్టింగ్‌లు ఇస్తూ.. తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సీవీ ఆనంద్ ఆర్డర్స్ ఇచ్చారు. అయితే ఇందులో కొన్ని రోజులుగా పోస్టింగ్స్ కోసం ఎదురుచూస్తున్న డీఎస్పీలే అధికంగా ఉండటం గమనార్హం.

**- హైదరాబాద్, జూన్ 29 (సింగిడి)**

### డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే

## తెలంగాణ అభివృద్ధి

### బీజేపీ చీఫ్ నితిన్ నబిన్

రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని నితిన్ నబిన్ ధీమా

యువతకు ఇచ్చిన హామీలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శ

స్టార్టప్‌లతో యువత ఉద్యోగ సృష్టికర్తలుగా మారుతున్నారని వెల్లడి

నిర్ణయాత్మక నాయకత్వంతోనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్న బీజేపీ చీఫ్




2

తెలంగాణ సమగ్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, 'డబుల్ ఇంజిన్ సర్కార్' వస్తేనే రాష్ట్ర భవిష్యత్తు మారుతుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నేడు ఘట్‌కేసర్ సమీపంలో జరిగిన 'వికసిత్ భారత్ స్టూడెంట్ కాంక్లేవ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**- హైదరాబాద్, జూన్ 29 (సింగిడి)**

### 2034 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల

## ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

2



2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వన్ ట్రిలియన్‌కు, భారత స్వాతంత్ర్య శతవార్షికోత్సవం జరిగే 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు.

**- హైదరాబాద్, జూన్ 29 (సింగిడి)**

ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం
30 జూన్ 2026

# 2034 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం



2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వన్ ట్రిలియన్‌కు, భారత స్వాతంత్ర్య శతవార్షికోత్సవం జరిగే 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. తెలంగాణ ప్రస్తుతం దేశ జీడీపీలో దాదాపు 5 శాతం వాటాను అందిస్తున్నదని.. 2047 నాటికి ఈ వాటాను 10శాతానికి రెట్టింపు చేయాలని భావిస్తున్నామని తెలిపారు. ఈ లక్ష్య సాధనకు పాలన, పరిశ్రమలు, అట్టడుగు స్థాయి ఆర్థిక కార్యకలాపాలలో నూతన సాంకేతికతలను ప్రవేశపెట్టడం కీలకమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలు కూడా భాగమని.. వీరికి ఈ ఏడాదే రూ.21,000 కోట్ల రుణాలు అందించామని.. ఎన్‌పీఏలు దాదాపు సున్నా స్థాయిలో ఉన్నాయని తెలిపారు. రాజకీయ పార్టీలు మారినా కొనసాగుతున్న విధాన స్థిరత్వం, సులభతర వాణిజ్య నిర్వాహణ పెట్టుబడిదారులకు భరోసానిస్తున్నాయని చెప్పారు. టీఎస్ ఐపాస్ సింగిల్ విండో వ్యవస్థ ద్వారా అనుమతులు 21 రోజుల్లోనే మంజూరవుతున్నాయని.. ఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0 ద్వారా సాంకేతికత సహాయంతో మరింత పారదర్శకత, పెండింగ్ అనుమతుల రియల్-టైమ్ ట్రాకింగ్ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఏరోస్పేస్ రంగం ఇప్పుడు ఐటీ, ఫార్మా ఎగుమతులను మించిపోయిందని పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్, రాబోయే రీజినల్ రింగ్ రోడ్, వరంగల్, ఆదిలాబాద్‌లలో నిర్మిస్తున్న కొత్త విమానాశ్రయాలు వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ద్వారా జిల్లా కేంద్రాలకు హైదరాబాద్ స్థాయి కనెక్టివిటీని విస్తరించనున్నట్లు తెలిపారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నెట్ జీరో కాలుష్య రహిత నగరంగా అభివృద్ధి చేయనున్నారు. ఇందులో 200 ఎకరాల్లో ఏఐ సిటీ, గ్రీన్ ఫార్మా యూనిట్లు, అన్ని తరగతుల వారికి నివాస ప్రాంతాలు, దేశంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలో మొదటి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఉంటాయి. ఎంఎస్ఎంఈల విషయంలో వచ్చే ఐదేళ్ల కోసం రూ.600 కోట్లు కేటాయించామని.. ప్రతి జిల్లాలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయనున్నామని మంత్రి ప్రకటించారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి

ఈ సందర్భంగా నితిన్ నబిన్ మాట్లాడుతూ.. "ప్రస్తుత యువతరం (Gen Z) దేశ వ్యతిరేక ఆలోచనలతో కాకుండా, దేశ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోంది. కొందరు క్రీడల్లో, మరికొందరు స్టార్టప్‌లతో తమ భవిష్యత్తును, దేశ భవిష్యత్తును నిర్మిస్తున్నారు. దేశంలో 2.25 లక్షల మంది యువత స్టార్టప్‌ల ద్వారా ఉద్యోగ సృష్టికర్తలుగా మారారు" అని అన్నారు. దేశ రాజ్యాంగాన్ని, సంస్కృతిని ప్రశ్నించే వారు నిజమైన యువతరం కాదని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే దేశంలో 2 లక్షలకు పైగా స్టార్టప్‌లు, 125కు పైగా యునికార్న్‌లు ఆవిర్భవించాయని తెలిపారు. "నేటి యువత ఉద్యోగాలు సృష్టించే వారిగా మారుతున్నారు. వారి ఆవిష్కరణలు, సామర్థ్యాలు దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి" అని వివరించారు. యువత రాజకీయాల్లోకి రావాలని, స్పష్టమైన లక్ష్యంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై నితిన్ నబిన్ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర యువతకు ఉపాధి, అభివృద్ధి వంటి కీలక హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ యువతలో అపారమైన ప్రతిభ, నైపుణ్యం ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిర్ణయాత్మక నాయకత్వం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఆయన బీహార్ అనుభవాన్ని పంచుకున్నారు. "2005లో బీహార్‌లో మా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడింది. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటికే చాలాకాలంగా ఉన్న డీజీపీనే కొనసాగించారు. అయితే, నాయకత్వం మారడంతో అదే డీజీపీ ఒకటిన్నర సంవత్సరాల్లో బీహార్‌లో శాంతిభద్రతలను అదుపులోకి తెచ్చారు. దీన్నిబట్టి సమర్థవంతమైన నాయకత్వం ఉంటే వ్యవస్థ ఎంతలా మారుతుందో అర్థం చేసుకోవచ్చు" అని ఉదహరించారు. సోషల్ మీడియా వాడకం పెరగడంతో ప్రజల్లో చైతన్యం పెరిగిందని, నాయకులు ఇచ్చిన హామీలను ప్రజలు గుర్తుంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా మధిర సభ రద్దు

అయితే రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సభను రద్దు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సభను హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని 'రైతు భరోసా పంపిణీ సదస్సు'గా నిర్వహించనున్నారు. కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని మంత్రులు, ఉన్నతాధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు ఇందులో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాల్లోని రైతు వేదికల ద్వారా డిజిటల్, వర్చువల్ విధానంలో సమావేశాన్ని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించనున్నారు.

## దమ్ముంటే చర్చకు రండి..

తెలంగాణకు, వరంగల్‌కు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో ఇదే వరంగల్ గడ్డమీద చర్చకు నేను సిద్ధం అని ఎవరు ఎంత అభివృద్ధి చేశారో లెక్కలు తేలుద్దాం దమ్ముంటే చర్చకు రావాలని కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చాలెంజ్ చేశారు. ఇవాళ హనుమకొండలో నిర్వహించిన బీజేపీ సభలో మాట్లాడిన ఆయన.. తాను ఇవాళ నేరుగా ఢిల్లీ నుంచి వచ్చానని మీకులా అబద్ధపు చాలెంజ్‌లతో కాకుండా పక్కా లెక్కలతో వచ్చానన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని వరంగల్ నగరాభివృద్ధికి రూ.17 వేల కోట్లు కేటాయించామని చెప్పారు. వరంగల్‌కు రాదనుకున్న రైల్ కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఏడాది వరంగల్ ఎయిర్ పోర్టు పనులు ప్రారంభమవుతాయని, దేశంలో 7 మెగా టెక్స్ టైల్ పార్కులు ఇస్తే అందులో ఒకటి వరంగల్‌కు మంజూరు చేశామన్నారు. రామప్ప ఆలయానికి యునెస్కో గుర్తింపు తెచ్చిన ఘనత బీజేపీది అన్నారు. వరంగల్‌లో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు లేకున్నా అభివృద్ధి చేశామన్నారు. సమ్మక్క సారలమ్మ యూనివర్సిటీ పనులు ఈ సంవత్సరం ప్రారంభం కాబోతున్నాయని చెప్పారు.బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణను నిలువునా ముంచారని ఈసారి బీజేపీకే ఓటు వేస్తామని తెలంగాణ ప్రజానీకం అంటోందని కిషన్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ఐఏఎస్, ఐపీఎస్, రెవెన్యూ అధికారులతో పాటు సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయ సిబ్బంది కూడా తనను కలిసినప్పుడు చెబుతున్నారని హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సి ఉందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులతో దగా చేశారని మండిపడ్డారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో బీజేపీ గెలవబోతందని దీనికి వరంగల్ కార్పొరేషన్ ఎన్నికలు నాంది కాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు.

## వైద్య పరీక్షల కోసం ముంబైకి పవన్

**ముంబై, జూన్ 29 (సింగిడి)**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోమవారం ముంబైకి వెళ్లారు. కొంతకాలంగా ఆయనను ఇబ్బంది పెడుతున్న భుజం గాయానికి సంబంధించిన వైద్య పరీక్షల నిమిత్తం ఆయన ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రికి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట భార్య అన్నా కొణిదెల కూడా ఉన్నారు. గత కొంతకాలంగా పవన్ కల్యాణ్ రెండు భుజాలకు సంబంధించి 'రొటేటర్ కఫ్' గాయంతో బాధపడుతున్నారు. ఈ గాయం కారణంగా ఆయన భుజాల కండరాలు చిట్లినట్లు సమాచారం. ఎన్నికల ప్రచార సమయంలోనూ ఈ నొప్పితో ఇబ్బంది పడినప్పటికీ, ఆయన తన పర్యటనలను కొనసాగించారు. ప్రస్తుతం ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే ఆయన ముంబైలోని ప్రముఖ ఆసుపత్రికి వెళ్లినట్లు తెలుస్తోంది. తాను వరుసగా సినిమాలు చేసిన సమయంలో తగిలిన గాయాలు ఇప్పుడు బాధిస్తున్నాయని పవన్ పలు సందర్భాల్లో చెప్పారు. ఇటీవల ఆయనకు సైనస్ శస్త్రచికిత్స కూడా జరిగింది.

## రాజ్యసభ ప్రతిపక్ష నేతగా మరోసారి మల్లికార్జున ఖర్గే

అంతకుముందు రాజ్యసభ ఛైర్మన్ ఛాంబర్‌లో సోమవారం మల్లికార్జున ఖర్గే ప్రమాణం చేశారు. ఖర్గే చేత రాజ్యసభ ఛైర్మన్ ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఖర్గే తన చేతిలో రాజ్యాంగ ప్రతిని పట్టుకుని హిందీలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హాజరయ్యారు. రాజ్యసభ సభ్యుడిగా మరోసారి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం, ప్రతిపక్ష నాయకుడిగా తన సేవలను కొనసాగిస్తానని ఖర్గే అన్నారు. రాజ్యసభకు తన పునఃనియమించడాన్ని, ప్రతిపక్ష నాయకుడిగా తనను కొనసాగించడాన్ని అపారమైన గర్వకారణంగా అభివర్ణించారు. అటు అధికారులు, పార్టీ నాయకత్వం, రాజకీయ సహచరులు అందించిన మద్దతుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో మరింత బలమైన సమన్వయం కోసం ఎదురుచూస్తున్నాను. తద్వారా మనమందరం కలిసి అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని మరింత జవాబుదారీగా చేయగలం. ప్రజల తీవ్రమైన ఆందోళనలు, ఆకాంక్షలు, గొంతులను మేము చిత్తశుద్ధితో, దృఢ విశ్వాసంతో, సంకల్పంతో లేవనెత్తుతూనే ఉంటాం. అదే మా ప్రధాన కర్తవ్యం. ఇది నా బాధ్యత కూడా. దీనిని నేను అత్యంత నిబద్ధతతో నిర్వర్తిస్తాను." అని ఖర్గే ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే, బీజేపీ నేత తరుణ్ చుగ్ సహా ఎనిమిది మంది నూతన రాజ్యసభ ఎంపీలు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఖర్గే ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఛాంబర్‌లో ప్రత్యేకంగా ప్రమాణ స్వీకారం చేయగా, మిగిలిన ఏడుగురు సభ్యులు రాజ్యసభ ఛాంబర్‌లో ప్రమాణం చేశారు. నూతనంగా ప్రమాణం చేసిన వారిలో జితేంద్ర మేఘ్‌జీభాయ్ కంజారియా, మాన్‌సింగ్ మేరామన్ పర్మార్ (గుజరాత్), ఎం. నాగరాజ (కర్ణాటక), రాజేంద్ర హీరాలాల్ జైన్ (మహారాష్ట్ర), అధికారిమయుమ్ శారదా దేవి (మణిపుర్), అల్కా సింగ్ (రాజస్థాన్) ఉన్నారు.

## మూసి పునరుజ్జీవ ప్రాజెక్ట్... తెలంగాణ భవిష్యత్తుకు బలమైన పునాది

జీవం పోస్తూ, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజా జీవన ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి పెంచేలా ఈ చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రభుత్వం రూపుదిద్దుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని, మహానగరం హైదరాబాద్ భవిష్యత్ చిత్రపటాన్ని తిరగరాసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'మూసి పునరుజ్జీవ ప్రాజెక్ట్' కేవలం ఒక నది శుద్ధీకరణ కార్యక్రమం మాత్రమే కాదు, ఇది తెలంగాణ భవిష్యత్తు ఆర్థిక, పర్యావరణ ప్రగతికి ఒక బలమైన పునాది అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. భాగ్యనగరానికి సరికొత్త జీవం పోస్తూ, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజా జీవన ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి పెంచేలా ఈ చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రభుత్వం రూపుదిద్దుతోందని ఆయన పేర్కొన్నారు.

ఈ మహా ప్రాజెక్టుకు అత్యంత కీలకమైన భూ సేకరణ, నిర్వాసితుల పునరావాసం తదితర అంశాలపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం ఉన్నతాధికారులతో ఒక సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరాల సరసన నిలబెట్టాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. మూసి నదిని పునరుజ్జీవింపజేసి, దాని చుట్టుపక్కల ప్రాంతాలను పర్యాటకం, ఉపాధి, మరియు ఆర్థికాభివృద్ధికి ప్రధాన కేంద్రాలుగా మార్చాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యొక్క దూరదృష్టి అని కొనియాడారు. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన మరియు పచ్చని జీవన వాతావరణాన్ని అందించడమే ఈ ప్రాజెక్ట్ యొక్క అసలు లక్ష్యమని వివరించారు.

**సరికొత్త జీవన కేంద్రాలుగా మూసి తీరాలు..**

గత కొన్ని దశాబ్దాలుగా మూసి నది కాలుష్యం కారణంగా పరివాహక ప్రాంతాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను, ముఖ్యంగా వర్షాకాలంలో వరదల వల్ల ఎదుర్కొంటున్న కష్టాలను మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రాజెక్ట్ ప్రణాళికలు సిద్ధమయ్యాయి. వరద నియంత్రణ & నీటి శుద్ధి: అత్యాధునిక సాంకేతికతతో వరదలను నియంత్రించడం, నీటిని శుద్ధి చేయడం. నది వెంబడి భారీగా పచ్చదనం పెంపొందించడం, అంతర్జాతీయ స్థాయి పార్కులు, వాక్‌వేలు, వినోద కేంద్రాల ఏర్పాటు. సరికొత్త రోడ్ల నెట్‌వర్క్ ద్వారా రవాణా వ్యవస్థను మెరుగుపరచడం. వీటి ద్వారా మూసి పరివాహక ప్రాంతాలు సరికొత్త వైభవాన్ని సంతరించుకోనున్నాయి.

**పేదలకు అన్యాయం జరగనివ్వం.. అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు**

అభివృద్ధి పేరుతో పేదల పొట్ట కొట్టే సంస్కృతి ఈ ప్రభుత్వానికి లేదని మంత్రి పొంగులేటి గట్టిగా నొక్కి చెప్పారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగానే.. మూసి ప్రాజెక్ట్ ఎవరికీ వ్యతిరేకం కాదని, ప్రతి ఒక్క నిర్ణయం మానవీయ కోణంలోనే ఉంటుందని స్పష్టం చేశారు. భూ సేకరణ ప్రక్రియలో అధికారులు ప్రజా పక్షాన ఆలోచించి, కారుణ్య దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు.

**మంత్రి జారీ చేసిన ముఖ్య ఆదేశాలు..**

తక్షణ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు: ప్రాజెక్ట్ కారణంగా ఇళ్లు కోల్పోయే ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలి. ఇందుకు సంబంధించిన కార్యాచరణను తక్షణమే రూపొందించి క్షేత్రస్థాయిలో అమలు చేయాలి. భూములు, ఆస్తులు కోల్పోయే బాధితులకు చట్టబద్ధమైన గరిష్ట పరిహారంతో పాటు, మెరుగైన పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం ఎటువంటి రాజీ పడబోదు. తెలంగాణను ప్రగతి పథంలో నడిపించే ఈ బృహత్తర కార్యాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు.



## ఘనంగా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం

ఈ సందర్భంగా సోమవారం భారత ఆర్మీ, నౌకాదళ దళాలు కవాతు నిర్వహించగా.. వారికి గౌరవ సూచకంగా ప్రధాని మోదీ లేచి నిలబడటం కార్యక్రమానికి విశేషంగా నిలిచింది. రాజధాని విక్టోరియాలో నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ పరేడ్‌లో భారత ఆర్మీకి చెందిన అస్సాం రెజిమెంట్ సైనికులు, భారత నౌకాదళానికి చెందిన సిబ్బంది కవాతు నిర్వహించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా అస్సాం రెజిమెంట్ జవాన్లు తమ ప్రసిద్ధ రెజిమెంటల్ గీతం 'బద్లు రామ్ కా బదన్' ఆలపిస్తూ మార్చ్ చేయడం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భారత నౌకాదళానికి చెందిన అత్యాధునిక స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కష్, స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఐఎన్ఎస్ ఇక్షాక సర్వే నౌకలూ పాల్గొన్నాయి. దీంతో ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం మరింత బలపడుతున్న సంకేతాలు స్పష్టం అయ్యాయి. ఈ సందర్భంగా భారత నౌకాదళం స్పందించింది. సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవాల్లో ఐఎన్ఎస్ తార్కష్, ఐఎన్ఎస్ ఇక్షాక నౌకలు, భారత నౌకాదళ బ్యాండ్, మార్చింగ్ కంటింజెంట్ పాల్గొన్నాయని తెలిపింది. ఇది భారత్-సీషెల్స్ సముద్ర సహకారానికి ప్రతీకని పేర్కొంది. మరోవైపు, ఈ వేడుకల అనంతరం ప్రధాని మోదీ కూడా ఎక్స్‌లో స్పందించారు. ఈ సందర్భంగా సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక హెర్మినీ ఆతిథ్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'అస్సాం రెజిమెంట్, భారత నౌకాదళ దళాలు సీషెల్స్ జాతీయ దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ఇరు దేశాల మధ్య ఉన్న చిరస్థాయి స్నేహానికి మరో నిదర్శనం' అని ప్రధాని పేర్కొన్నారు. కాగా, ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' లభించింది. దీనిని ఆ దేశ ప్రధాని ప్యాట్రిక హెర్మినీ.. భారత ప్రధానికి అందజేశారు.

## ఖమేనీ అంత్యక్రియలకు మోదీ దూరం

**న్యూఢిల్లీ, జూన్ 29 (సింగిడి)**

ఇరాన్ దివంగత మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకావడం లేదు. ఆయన స్థానంలో బీహార్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అతా హస్నైన్, కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గెరిటా భారత ప్రతినిధులుగా పాల్గొననున్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ఇటీవల ప్రధాని మోదీకి అధికారికంగా ఆహ్వానం పంపారు. అయితే ఆ సమయంలో ఇండోనేషియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పర్యటన ఇప్పటికే ఖరారు కావడంతో మోదీ హాజరు కాలేకపోతున్నారు. ఈ షెడ్యూల్ ముందుగానే ఖరారైందని అధికార వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడిలో ఖమేనీ మరణించారు. తొలుత మార్చిలో అంత్యక్రియలు నిర్వహించాలని భావించారు. కానీ ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా వాటిని వాయిదా వేశారు. ఇప్పుడు జులైలో పలువురు దేశాధినేతలు, ప్రతినిధుల సమక్షంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జులై 4న టెహ్రాన్‌లోని గ్రాండ్ మొసల్లా సముదాయంలో ఖమేనీ భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. చివరి అంత్యక్రియలు జులై 9న ఖమేనీ స్వస్థలమైన మష్హద్‌లోని ఇమామ్ రెజా దర్గా వద్ద జరగనున్నాయి.

## సాయికృష్ణ లాకప్ డెత్ కేసు.. లొంగిపోయిన హెడ్ కానిస్టేబుల్స్

వీరిద్దరి లొంగుబాటుతో ఈ కేసులో నిందితుల సంఖ్య నాలుగుకు చేరింది. కొద్దిరోజుల క్రితమే కృష్ణలంక పీఎస్ సస్పెండెడ్ సీఐ నాగరాజును ఇదే కేసులో ప్రధాన నిందితుడిగా సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. సాయికృష్ణ మిస్సింగ్ కేసు హాట్ టాపిక్ గా మారడం, రాజకీయంగా చర్చకు దారితీయడంతో.. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసుపై సిట్ వేసింది. అప్పటి నుంచి దర్యాప్తు వేగవంతమయింది. సీఐ నాగరాజు, కానిస్టేబుల్ బాబురావు, హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, నాని లే కాకుండా.. ఆరోజున స్టేషన్లో ఇంకా ఎవరెవరు ఉన్నారన్నదానిపై కూపీ లాగుతున్నారు.

## రామమందిర విరాళాల కేసు- అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నో

**న్యూఢిల్లీ, జూన్ 29 (సింగిడి)**

అయోధ్యలోని రామాలయానికి వచ్చిన విరాళాల దుర్వినియోగానికి సంబంధించిన ఆరోపణలపై తక్షణ విచారణ చేపట్టాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం అత్యవసరంగా విచారించేందుకు నిరాకరించింది. ఈ పిటిషన్‌ను వేసవి సెలవుల అనంతరం విచారణకు తీసుకుంటామని తెలిపింది. ఈ సందర్భంగా ఆకాశం కూలిపోదు కదా, ఇందులో అంత అత్యవసరం ఏముంది? అంటూ జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ శీల్ నాగుతో కూడిన ధర్మాసనం మౌఖికంగా వ్యాఖ్యానించింది. రామాలయం కానుకల దుర్వినియోగం ఆరోపణలపై సీబీఐ, ఇతర ఏజెన్సీలతో సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని న్యాయవాదులు అజయ్ కుమార్ రాయ్, దినేశ్ కుమార్ యాదవ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఉత్తరప్రదేశ్ పోలీసుల దర్యాప్తుపై తమకు నమ్మకం లేదన్నారు. ఈ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, ఆలయ ట్రస్టుకు అవసరమైన పర్యవేక్షణ, ఆడిట్, నియంత్రణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని కూడా పిటిషన్‌లో కోరారు. అందువల్ల తక్షణమే విచారణ జరపాలన్న పిటిషనర్ల విజ్ఞప్తిని సుప్రీంకోర్టు ధర్మాసనం తిరస్కరించింది. ఈ పిటిషన్‌పై జులై 12-17తేదీల మధ్య విచారణ చేపడ్తామని పేర్కొంది.

**మూడు నెలల క్రితమే సిబ్బందిని తొలగించాలన్న ఎస్‌బీఐ**

ఇదిలా ఉండగా అయోధ్య రామమందిరానికి వచ్చే విరాళాలు, నిధులు లెక్కించే సిబ్బంది దొంగతనానికి పాల్పడ్డారన్న అనుమానంతో వారిని తొలగించాలని మూడు నెలల క్రితమే ఆలయాధికారులకు ఎస్‌బీఐ తెలిపింది. అయితే ట్రస్ట్‌లోని కొందరు అధికారులు సిబ్బంది తొలగింపును అడ్డుకున్నారని అక్కడి వర్గాలు తెలిపాయి. మరోవైపు ఈ కేసులో భాగంగా మాజీ శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అవసరమైతే ట్రస్టు సీనియర్ సభ్యుడు అనిల్ మిశ్రాతో పాటు ఇతర కీలక వ్యక్తుల వాంగ్మూలాలను కూడా నమోదు చేయనున్నట్లు సమాచారం.

**అయోధ్య ప్రత్యేక కోర్టులో 8మంది నిందితులు**

మరోవైపు ఈ కేసులో నిందితులుగా ఉన్న ఎనిమిది మందిని సోమవారం అయోధ్యలోని అవినీతి నిరోధక చట్టాల ప్రత్యేక కోర్టులో హాజరపరచనున్నారు. శుక్రవారం రిమాండ్ మేజిస్ట్రేట్ నిందితులను సోమవారం వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపించారు. వారి కస్టడీని పొడిగించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో కోర్టు ప్రాంగణంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే నిందితులను కోర్టుకు తీసుకురాకుండా జైలు నుంచే వర్చువల్ పద్ధతిలో విచారణ నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఆదివారం పోలీసులు ఎనిమిది మంది నిందితుల ఇళ్లలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. విరాళాల లెక్కలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

**నిందితులకు న్యాయ సాయానికి నిరాకరణ**

ఈ కేసులో అరెస్టు అయిన ఎనిమిది మంది నిందితుల తరఫున తమ సంఘానికి చెందిన ఏ న్యాయవాది కూడా వాదించరాదని ఫైజాబాద్ బార్ అసోసియేషన్ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ తీర్మానాన్ని ఉల్లంఘించి నిందితుల తరఫున కోర్టులో హాజరయ్యే న్యాయవాదిపై రూ.5లక్షల జరిమానా విధిస్తామని హెచ్చరించింది. అలాగే బార్ అసోసియేషన్ సమావేశంలో న్యాయవాదులు రామాలయ నిర్వహణతో సంబంధం ఉన్న చంపత్‌రాయ్, అనిల్ మిశ్రా, గోపాల్ రావు వెంటనే అయోధ్యను వీడాలని డిమాండ్ చేశారు. వీరు మూడు రోజుల్లో నగరాన్ని విడిచి వెళ్లకపోతే అయోధ్యను పూర్తిగా దిగ్బంధనం చేస్తామని, ఎవరినీ నగరంలోకి అనుమతించబోమని హెచ్చరించారు.

## ఎన్నికలకు సిద్ధంగా ఉండండి: స్టాలిన్

**చెన్నై, జూన్ 29 (సింగిడి)**

తమిళనాడులోని విజయ్ ప్రభుత్వంపై మాజీ సీఎం, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వం పూర్తి ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేయకపోవచ్చని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వం మైనారిటీ ప్రభుత్వమని, మరో మూడు నుంచి ఆరు నెలల్లోనే రాజకీయ పరిణామాలు మారే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. చెన్నైలో ఆదివారం జరిగిన పార్టీ చేరిక కార్యక్రమంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. అధికార టీవీకే పార్టీకి స్వతంత్రంగా పాలించేంత ప్రజా మద్దతు లేదని స్టాలిన్ విమర్శించారు. టీవీకేకు అసెంబ్లీలో అవసరమైన 118 స్థానాల మెజారిటీ లభించలేదని, కేవలం 108 స్థానాలకే పరిమితమైందని అన్నారు. ప్రజలు వాస్తవానికి డీఎంకే అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ఓటు వేశారని ఆయన పేర్కొన్నారు. ఇటీవల వరకు డీఎంకే నేతృత్వంలోని కూటమిలో ఉన్న కొన్ని పార్టీలు వ్యూహాత్మకంగా టీవీకేకు మద్దతు ఇవ్వడంతోనే ఆ ప్రభుత్వం కొనసాగుతోందని ఆయన ఆరోపించారు.

**'ఎప్పుడు కూలిపోతుందో తెలియని ప్రభుత్వం'**

ప్రస్తుత ప్రభుత్వం చాలా బలహీనమైన ఏర్పాటుపై నడుస్తోందని స్టాలిన్ వ్యాఖ్యానించారు. ఈ రాజకీయ వాహనం ఏ దశలో సమతుల్యతను కోల్పోయి ఆగిపోతుందో చెప్పలేమని అన్నారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని చెప్పారు. అది మూడు లేదా ఆరు నెలల్లోనైనా ఎన్నికలు రావచ్చని, ఐదేళ్ల పదవీకాలం పూర్తయ్యే వరకు వేచి చూసే పరిస్థితి లేదని పేర్కొన్నారు.

## తెలంగాణలో భారీగా డీఎస్పీల బదిలీలు

పోస్టింగ్స్ కోసం వెయిటింగ్‌లో 28 మంది సివిల్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అధికారులను ట్రాన్స్‌ఫర్ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు (పీఈబీ) చేసిన సిఫార్సులతో డీజీపీ సీవీ ఆనంద్.. సోమవారం.. ఈ డీఎస్పీల బదిలీలకు సంబంధించి అధికారిక ఉత్తర్వులను విడుదల చేశారు. ఖాళీగా ఉన్న స్థానాల్లో పోస్టింగులు కల్పించేందుకు వెంటనే ఈ ఉత్తర్వులు అమలు చేయాలని ఆదేశించారు.

బదిలీ అయిన డీఎస్పీలు, వారి కొత్త పోస్టింగులు
పి. సృశిలం: ఏసీపీ, సీసీఎస్, నిజామాబాద్
సంకెళ్ల వెంకటేష్: డీఎస్పీ, సీఐడీ
కంప రవీందర్: ఏసీపీ, సీసీఎస్, రామగుండం
సి. విజయ్ రాజు: డీఎస్పీ, పీసీఎస్ అండ్ ఎస్, చీఫ్ ఆఫీస్
జీ. వెంకటేశ్వర్లు: డీఎస్పీ, ఎస్బీ, సిరిసిల్ల
బొబ్బాల ప్రవీణ్: డీఎస్పీ, ఇంటెలిజెన్స్
బూర శ్రీనివాస్: డీఎస్పీ, రోడ్ సేఫ్టీ (నార్త్ జోన్)
ఎం. వెంకట్ నరసయ్య: డీఎస్పీ, డీసీఆర్‌బీ, ఫంక్షనల్ వర్టికల్స్, ఆదిలాబాద్
జీ. మహేందర్ రెడ్డి: డీఎస్పీ, ఏసీబీ
గొర్ల సీతారెడ్డి: డీఎస్పీ, వీఅండ్ఈ
బి. బాలాజీ: ఏసీపీ, టాస్క్‌ఫోర్స్, సిద్ధిపేట
అడప నరసింహారావు: ఏసీపీ, సీసీఆర్‌బీ, ఖమ్మం
ఎం. వెంకట రామయ్య: డీఎస్పీ, రాజీవ్ గాంధీ నాలెడ్జ్ టెక్నాలజీస్ యూనివర్సిటీ (బాసర)
పబ్బతి వెంకటేశ్వర్లు: డీఎస్పీ, సీఐడీ
కీత రామకృష్ణ: ఏసీపీ, సీఎస్‌డబ్ల్యూ, హైదరాబాద్ సిటీ (ఫ్యూచర్ సిటీకి అటాచ్)
కొస్గి భాస్కర్: డీఎస్పీ, డీసీఆర్‌బీ, ఫంక్షనల్ వర్టికల్స్, రాజన్న సిరిసిల్ల
పి. కరుణాకర్ (పి. కరుణాకర్ రెడ్డి): ఏసీపీ, ఎస్బీ, హైదరాబాద్ సిటీ
ఎం. వెంకట్ రెడ్డి: డీఎస్పీ, ఇంటెలిజెన్స్
పార రాజు: డీఎస్పీ, టీజీ సీఎస్‌బీ
నూనె వెంకటేశ్వర్లు: డీఎస్పీ, వీఅండ్ఈ
జీ.గోవర్ధన గిరి: ఏసీపీ, ఎస్బీ, హైదరాబాద్ సిటీ
ఎస్.వెంకటేష్: ఏసీపీ, క్రైమ్స్, సైబరాబాద్
బి.గురునాయుడు: ఏసీపీ, సీసీఆర్‌బీ , ఫంక్షనల్ వర్టికల్స్, నిజామాబాద్
భూపతి గట్టుమల్లు: డీఎస్పీ, డీసీఆర్‌బీ, ఫంక్షనల్ వర్టికల్స్, కామారెడ్డి
బి. హరినాథ్ బాబు: ఏసీపీ, సీటీసీ, ఖమ్మం
చిలుక రాజిరెడ్డి: డీఎస్పీ, సీఐడీ
ఆర్. నరేందర్: ఏసీపీ, టాస్క్‌ఫోర్స్, నిజామాబాద్
ఆవుల రాజయ్య: డీఎస్పీ, ఇంటెలిజెన్స్
బొల్లగాని శ్రీనివాసరావు: ఏసీపీ, టాస్క్‌ఫోర్స్, రామగుండం
ఎ.పెద్దన్న కుమార్: డీఎస్పీ, పీటీసీ, అంబర్‌పేట్
తోటిచర్ల స్వామి: ఏసీపీ, సీసీఆర్‌బీ, ఫంక్షనల్ వర్టికల్స్, కరీంనగర్
టి. ప్రవీణ్ కుమార్: ఏసీపీ, సీసీఎస్, రామగుండం
కె. పురుషోత్తం: ఏసీపీ, ఎస్బీ, సైబరాబాద్
సర్ల రాజు: ఏసీపీ, సీసీఎస్ అండ్ డీడీ, హైదరాబాద్ సిటీ
సదన్ కుమార్: ఏసీపీ, సీసీఎస్, సిద్దిపేట
ఎం. రాజేష్: డీఎస్పీ, ఏసీబీ

## వినూత్న ఆలోచనల వేదికగా విశాఖ సిఐఐ సదస్సు

పెట్టుబడుల విలువ, ఎంఓయూల సంఖ్య కంటే నాలెడ్జ్ షేరింగ్ ఎంత మేరకు జరిగిందన్నదే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. నవంబర్ నెలలో నిర్వహించనున్న 31వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు నాయుడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. భాగస్వామ్య సదస్సులో జరిగే చర్చలు ప్రజల్లో ఆలోచనలు రేకెత్తించేలా ఉండాలని, ఫ్యూచరిస్టిక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చంద్రబాబు సూచించారు. అలాగే ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలకు చెందిన నిపుణులు సదస్సులో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అమరావతిలో సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కేంద్రం భవిష్యత్ నాయకత్వం, ఆవిష్కరణలు, ప్రపంచ స్థాయి విధాన చర్చలకు వేదికగా నిలవనుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో 31వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రభాతవన
సింగిడి
తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం
30-6-2026

# సమస్యలపై ఉద్యమానికి సిద్ధం కావాలి

## ఛత్రోంకి గూంజ్ శిక్షణ శిబిరంలో విద్యార్థులు, యువతకు బల్మూరి వెంకట్ పిలుపు



**హైదరాబాద్, జూన్ 29 (సింగిడి):** విద్యార్థులు, యువత జీవితాలతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, ఆ విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో విద్యార్థులు, యువకులు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్ పిలుపునిచ్చారు. ఏఐసీసీ ఆదేశాలు, రాహుల్ గాంధీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న "ఛత్రోంకి గూంజ్"లలో కార్యక్రమంలో భాగంగా సోమవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో యూత్ టీమ్ శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు, యువకులు, వివిధ విభాగాల రాష్ట్ర ఇన్‌చార్జీలు, విద్యార్థి, యువజన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 రోజుల పాటు నిర్వహించనున్న ఉద్యమ కార్యాచరణను ఛత్రోంకి గూంజ్ కార్యక్రమ కన్వీనర్ బల్మూర్ వెంకట్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ఉద్యమంలో భాగంగా రాష్ట్రానికి వచ్చే కేంద్ర మంత్రులు, బీజేపీ నాయకులకు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు.
కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న విధానాల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు, పరీక్షల నిర్వహణ, నియామకాలలో చోటు చేసుకుంటున్న సమస్యలపై యువత చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, యువత భవిష్యత్తు కోసం చేపట్టనున్న ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేయాలని, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బల్మూర్ వెంకట్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**పటాన్చెరు, జూన్ 29 (సింగిడి):** గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్, నల్లవల్లి, కొత్తపల్లి, నాగిరెడ్డి గూడెం, అనంతారం, కానుకుంట గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా మంజూరైన 70 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సోమవారం ఉదయం శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి వెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. హాజరైన గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, ఎంపీడీఓ ఉమాదేవి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, వెంకటేష్, సర్పంచులు శ్రీను, నర్సింగ్ రావు, గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అల్వాల్, జూన్ 29 (సింగిడి):** అర్హతులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమపథకాలు ప్రయోజనం చేరేలా నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, శ్రీధర్ గౌడ్, శ్రీనివాసులు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, పవన్, ప్రశాంత్ రెడ్డి, ఫరీద్, కిట్టు సురేష్ పాల్గొన్నారు

# షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**దుబ్బాక, జూన్ 29 (సింగిడి):** దుబ్బాక పట్టణంలో నూతనంగా నిర్మించిన నీలకంఠ షాపింగ్ కాంప్లెక్స్‌ను దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఆయన, అనంతరం వివిధ దుకాణాలను సందర్శించి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దుబ్బాక పట్టణం వాణిజ్య రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతుండటం ఆనందదాయకమని అన్నారు. ఆధునిక షాపింగ్ కాంప్లెక్స్‌ల ఏర్పాటు వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పట్టణ ఆర్థికాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. నీలకంఠ షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు వ్యాపారంలో విజయాలు సాధించి, వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించాలని ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్, శ్రీరామ్ సంగీత రవీందర్ వైస్ చైర్మన్, ఆసు లోచన స్వామి మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రవీందర్‌కు సేవా శిరోమణి అవార్డు




**కుత్బుల్లాపూర్, జూన్ 29 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారంకు చెందిన సామాజిక సేవా కార్యకర్త, పర్యావరణ పరిరక్షణకు, ఈత ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని, ప్రతి ఇంట్లో విధిగా ఇంకుడు గుంత నిర్మించుకోవాలనే ప్రచారంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న కోలా రవీందర్ ముదిరాజ్ సామాజిక సేవలను గుర్తించి సేవా శిరోమణి అవార్డుతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ న్యాయమూర్తి మధుసూదన్, ప్రముఖ పారిశ్రామికవేత్త చల్లా రాజశేఖర్ రెడ్డి, ప్రముఖ జ్యోతిష్యులు భాగ్యలక్ష్మి రెడ్డి, రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ ఎండి హమీద్ పాల్గొని కుల రవీందర్ ముదిరాజ్ దశాబ్దాల కాలంగా చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి సేవా శిరోమణి అవార్డుతో సత్కరించడం సంతోషాన్నిస్తుందన్నారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేస్తూ, అనుభవమున్న పనిని ఎన్నుకొని ముందుకు సాగాలని సూచించారు. న్యాయాన్ని గౌరవిస్తూ యువత ముందుకు సాగాలని, సాయ శక్తుల ఇతరులకు సహాయ పడాలని తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త చెల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ యువత తాము నేర్చుకున్న విద్యను సామాజిక అభివృద్ధికి దోహదపడేలా చూడాలన్నారు. యువత శాస్త్ర సాంకేతిక రంగాలలో నైపుణ్యం సాధించి ఉద్యోగాల కోసం వెతుకకుండా స్వయంకృషితో ముందుకు సాగుతూ, పరిశ్రమలు నెలకొలుపుతూ, మరి కొంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. యోగా విద్యను ఒక దినచర్యగా పాటించాలని, యోగ వల్ల సర్వరోగ నివారిణి అవుతుందని, యోగా విద్యను నేర్పించే గురువులను గుర్తించాలని వారికి తగిన గౌరవం కలిగేలా సహకరించాలని సూచించారు. యోగ చేస్తున్న విద్యార్థులను సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి హమీద్ రిటైర్డ్ ఎక్సైజ్ సిఐ, ప్రముఖ జ్యోతిష్కురాలు భాగ్యలక్ష్మి పాల్గొని రవీందర్ చేస్తున్న సామాజిక సేవను గుర్తు చేసుకుంటూ ప్లాస్టిక్ పై నిరంతరం పోరాడుతూ, ప్రతి పాఠశాలకు వెళ్లి ఈత ఒక సాధనం కావాలని పిల్లలకు అవగాహన కల్పిస్తూ, నీటిని పొదుపుగా వాడాలని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఉండాలని అవగాహన, ప్రచారం నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ ని ఘనంగా సన్మానించి సేవ శిరో శిరోమణి అవార్డు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ సేవా శిరోమణి అవార్డు పొందడంతో నాకు బాధ్యత పెరిగిందని, ఇకముందు సమాజ సేవకు కొద్ది సమయం కేటాయిస్తానని, అందరి సహకారం ఉంటే ఏ పనైనా సాధించవచ్చుని, ప్రతి మనిషికి పట్టుదల, కసి ఉండాలని రవీందర్ ముదిరాజ్ వివరించారు.

# ఎమ్మెల్యే నారాయణ రెడ్డికి సన్మానం



**ఆమనగల్లు, జూన్ 29(సింగిడి):** కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని సోమవారం టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కల సహకారంతో 100 కోట్లతో 28 రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి పల్లె, తండాకు రోడ్లు వేయడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి, గుర్రం కేశవులు, వెంకటేశ్వర్ రావు, వేణుగోపాల్, శ్రీనివాస్ రెడ్డి, మండ్లి రాములు, గోపాల్ రెడ్డి, రఘు నాయక్, మల్లేష్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించండి

- జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశం



**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 29 (సింగిడి):** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ చంద్రావతి తో కలిసి అదనపు కలెక్టరు (95) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలి

## మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, జూన్ 29 (సింగిడి):** అర్హతులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఉండేలా చూడాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా సోమవారం అల్వాల్ డివిజన్ లోని వాసవి నగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు పరిశీలిస్తూ. అర్హతులైన ప్రతి ఓటరుకు ఆమె అవగాహన కల్పించారు. పత్తి అర్హుడు కి ఓటర్ జాబితాలో కొనసాగించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఒక నిజమైన ఓటు కూడా తొలగిపోకుండా కాపాడుకోవాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యాదగిరి, మహేందర్ పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

## మీడియా సమావేశంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ఎల్పీ విప్ వివేకానంద



**కుత్బుల్లాపూర్, జూన్ 29 (సింగిడి):** మేడ్చల్ మెట్రో రైలు సాధన సమితి ప్రతినిధులతో కలిసి కొంపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ఎల్పీ విప్ కే.పీ. వివేకానంద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండేళ్లుగా ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా మేడ్చల్ మెట్రో రైలు ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ప్రజల దృష్టి మళ్లించేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు చిత్రీకరించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని ఆరోపించారు. ఢిల్లీలో కేంద్ర నాయకులతో సఖ్యతగా వ్యవహరిస్తూనే, రాష్ట్రానికి వచ్చాక భిన్నంగా మాట్లాడటం ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయమని అన్నారు. ఎల్ అండ్ టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మెట్రో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాత దాని పురోగతి పూర్తిగా నిలిచిపోయిందని, అభివృద్ధి పనులు ముందుకు సాగకుండా కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టినట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికైన రేవంత్ రెడ్డి, ఆ ప్రాంత ప్రజలకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు చేయకుండా కేవలం రాజకీయ ప్రచారానికే పరిమితమయ్యారని పేర్కొన్నారు. మేడ్చల్ మెట్రో రైలు సాధన సమితి చేపట్టే ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మెట్రో ప్రాజెక్టు అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా ఒత్తిడి తీసుకొచ్చేలా కార్యాచరణ రూపొందిస్తామని ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద వివరించారు.

# డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలి

## జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌కు వినతి



**కుత్బుల్లాపూర్, జూన్ 29 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్, మహాదేవపురం డివిజన్‌లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ (ఐఏఎస్) కు, గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో గాజులరామారం సర్కిల్ కు చెందిన బి ఆర్ ఎస్ నేతలు వినతి పత్రం అందజేశారు. చింతలచెరువు లో చెత్త పేరుకుపోవడం పై సత్వరమే చెత్తను తొలగించాల్సిందిగా జోన్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన అధికారులు సమస్యలపై చర్యలు తీసుకుంటామని చింతలచెరువులో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగింపు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు బి ఆర్ ఎస్ నేతలు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. పలు కాలనీలో, బస్తీల్లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలని ప్రజావాణిలో అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో 125 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, పిఎసిఎస్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, చిన్న, చౌదరి, చంద్ర గౌడ్, చెట్ల వెంకటేష్, దాసారం లక్ష్మణ్, చందు ముదిరాజ్, మూసా ఖాన్, తారా సింగ్, భాస్కర్, జునైద్, అప్సర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు భద్రత ఉపసంహరణ సరికాదు

## తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్



**కొడంగల్, జూన్ 29(సింగిడి):** మాజీ ఐపీఎస్ అధికారి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు కల్పించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం మరియు భద్రత సిబ్బందిని తొలగించే చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఏరన్ పల్లి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 సంవత్సరాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో పోలీస్ శాఖలో సేవలందించిన డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అనేక సున్నితమైన బాధ్యతలను నిర్వర్తించారని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో పనిచేసి నక్సలైట్లను జనజీవన ప్రాంతాలకు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారని ఆయనకు ఇప్పటికి ప్రాణహాని ఉందని పేర్కొన్నారు. రాష్ట్రపతి చేతుల మీద శౌర్య పతాకాన్ని అందుకున్న మాజీ ఐపీఎస్ అధికారికి గత ప్రభుత్వాలు భద్రత కల్పించాయని ప్రస్తుతం ఆ భద్రతను తగ్గించడం వెనక ఉన్న కారణాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నాయకులపై భద్రతను తగ్గించడం ప్రజాస్వామ్యానికి పూర్తికి విరుద్ధమని విమర్శించారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే దానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. వెంటనే ఆయనకు బుల్లెట్ ప్రూఫ్ వాహనం,భద్రత సిబ్బందిని యధాతంతంగా కొనసాగించాలని లేనియెడల బహుజన, ప్రజాసంఘాలు,ప్రజాస్వామ్య శక్తులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు/బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏరన్ పల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# కరాటే అనేది ఒక విలువైన విద్య




**ఎల్బీనగర్, జూన్ 29 (సింగిడి):** కరాటే అనేది యుద్ధ కళ మాత్రమే కాదని, ఆత్మరక్షణ, క్రమశిక్షణను నేర్పే విలువైన ఆరోగ్యకరమైన విద్య అని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ బొర్రా జగన్ రెడ్డి అన్నారు. ఇండియన్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ కరాటే డోజో బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్, సర్టిఫికేషన్ కార్యక్రమం విజయవంతం బాలాపూర్ మండలం, మల్లాపూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ మల్లాపూర్ పాఠశాలలో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్, సర్టిఫికేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రాండ్ మాస్టర్ వి. నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమాన్ని చీఫ్ ఆర్గనైజర్9 మాస్టర్ కె. శరత్ కుమార్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ బొర్రా జగన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కరాటే ప్రదర్శనలు ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు, క్రీడాభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులకు ప్రత్యేక బస్సు సర్వీసులు ప్రారంభం



**రాజేంద్రనగర్, జూన్ 29 (సింగిడి):** శంషాబాద్ మండలం పరిధిలోని పాలమకుల,పిల్లోనిగూడ గ్రామం నుండి పాలమకుల మోడల్ స్కూల్‌కు వెళ్లే విద్యార్థుల రవాణా ఇబ్బందులను తొలగిస్తూ ప్రత్యేక బస్సు సర్వీసులను సోమవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామానికి చెందిన విద్యార్థులు పాఠశాలకు సకాలంలో చేరుకునేలా ఉదయం 8:30 గంటలకు సాయంత్రం 4:30 గంటలకు రెండు ట్రిప్పులుగా నడిచే ఈ బస్సు సౌకర్యాన్ని గ్రామ సర్పంచ్ పానుగంటి స్వర్ణలత నరసింహ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభ్యాసానికి రవాణా పరంగా ఎలాంటి ఆటంకాలు కలగకూడదనే ఉద్దేశంతోనే అధికారితోని మాట్లాడి ప్రత్యేక బస్సు సర్వీసును అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిల్లి శ్రీశైలం ముదిరాజ్, మాజీ సర్పంచ్ కర్రే బుచ్చమ్మ.వార్డు సభ్యులు మహేష్ ముదిరాజ్, కృష్ణ, గణేష్, జుర్కి రమేష్ పటేల్, పి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌హెచ్‌పిఎస్ ఆవిర్భావ వేడుకలకు సీఎంకు ఆహ్వానం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన సంఘం నాయకులు



**కొడంగల్, జూన్ 29(సింగిడి):** జులై 1న కొడంగల్‌లో నిర్వహించే ఎల్ హెచ్ పిఎస్ 30 వ ఆవిర్భావ వేడుకలకు హాజరుకావాలని, ఆసంఘం నాయకులు సోమవారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానించారు. గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్,వర్కింగ్ ప్రసిడెంట్ ప్రకాష్ రాథోడ్, ఎస్టి సెల్ నాయకులు నేనావత్ రవినాయక్, గణేష్ నాయక్, జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సూర్య నాయక్,కొడంగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి సోషల్ వర్కర్ సెర్ల అనిల్



**మల్కాజిగిరి, జూన్ 29(సింగిడి):** ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సోషల్ వర్కర్ సెర్ల అనిల్ అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నేరేడ్ మెట్ డివిజన్ నేరేడ్ మెట్ చౌరస్తా లోని బస్ స్టాండ్ వద్ద సోమవారం అర్బన్, ప్రైమరి హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా స్థానిక సోషల్ వర్కర్ సెర్ల అనిల్ పోలియో చుక్కలు వేస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడుతూ తప్పనిసరిగా పిల్లలకు పోలియో డ్రాప్స్ వేయించి, పోలియో రహిత రాష్ట్రం గా మార్చేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది మంగ, సంగమేష్, పాండు, లావణ్య, రాధ, తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాయి వర్సెస్ పైనాపిల్..

# ఏది బెస్ట్..?



వేసవిలో వేడి, జీర్ణక్రియ మందగించడం వల్ల కడుపు ఉబ్బరం సాధారణ సమస్యగా మారుతుంది. సమ్మర్‌లో చాలా మందిలో వచ్చే ఉదర సంబంధిత సమస్యలలో ప్రధానమైనది బ్లోటింగ్ (కడుపు ఉబ్బరం). దీనిని తగ్గించడంలో బొప్పాయి , పైనాపిల్ రెండూ అద్భుతంగా పనిచేస్తాయి. అయితే, వీటిలో ఏది ఎక్కువ ప్రభావవంతమైనదో తెలియాలంటే పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే..





**బొప్పాయి :**
బొప్పాయిలో పాపైన్ అనే శక్తివంతమైన ఎంజైమ్ ఉంటుంది. ఇది మనం తీసుకునే మాంసాహారం లేదా ఇతర ప్రోటీన్లను త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. బొప్పాయిలో ఫైబర్ (పీచు పదార్థం) మరియు నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఇది పేగుల కదలికను మెరుగుపరిచి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. క్రమం తప్పకుండా బొప్పాయి తినడం వల్ల జీర్ణక్రియ క్రమబద్ధీకరించబడుతుంది.

అనాసపండు (Pineapple): అనాసపండులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ మిశ్రమం ఉంటుంది. ఇది కేవలం జీర్ణక్రియకే కాకుండా, పొట్టలో కలిగే అసౌకర్యాన్ని, వాపును తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అనాసపండు తిన్న వెంటనే జీర్ణ ప్రక్రియ వేగవంతమవుతుంది. కాబట్టి భారీ భోజనం తర్వాత వచ్చే ఉబ్బరానికి ఇది తక్షణ పరిష్కారం.

**ఏది ఎప్పుడు ఎంచుకోవాలి?:**
భోజనం చేసిన తర్వాత కడుపు భారంగా, ఉబ్బరంగా అనిపిస్తే అనాసపండు ముక్కలను తీసుకోవడం ఉత్తమం. ఇది ఆహారాన్ని త్వరగా విచ్ఛిన్నం చేస్తుంది. లేక మీకు నిరంతరం గ్యాస్ లేదా జీర్ణ సమస్యలు ఉంటే, ప్రతిరోజూ ఉదయం బొప్పాయిని ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇది జీర్ణవ్యవస్థను దీర్ఘకాలికంగా ఆరోగ్యంగా ఉంచుతుంది. వేసవిలో ఈ రెండు పండ్లు కూడా మేలు చేస్తాయి. అయితే, వీటిని ఖాళీ కడుపుతో లేదా భోజనం చేసిన కాసేపటి తర్వాత తీసుకోవడం వల్ల గరిష్ట ప్రయోజనాలు పొందవచ్చు. అధికంగా చక్కెర కలిపిన జ్యూస్‌ల కంటే నేరుగా పండు ముక్కలను తినడం వల్ల అందులోని ఎంజైమ్‌లు, పీచు పదార్థం పూర్తిస్థాయిలో మన శరీరానికి అందుతాయి.

రాత్రిపూట ఎందుకు

# ఆకలి వేస్తుంది..?

## నమ్మలేని నిజాలు..

కొంతమంది పగటిపూట బాగా తింటారు.. కానీ వారికి తరచుగా రాత్రిపూట ఆకలి వేస్తుంది. ఉదాహరణకు, వారు తెల్లవారుజామున 2 లేదా 3 గంటలకు మేల్కొంటే, వారికి ఏదైనా తినాలనిపించవచ్చు.. కానీ ఇలా ఎందుకు జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఇది కేవలం ఒక అలవాటా, లేక దీని వెనుక ఏదైనా ఆరోగ్య సమస్య ఉందా? అనే సందేహాలు తరచూ కలుగుతుంటాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. కొన్నిసార్లు రాత్రిపూట ఆకలి వేయడం సాధారణమే, కానీ ప్రతిరోజూ అలా జరగడం మంచిది కాదు. రాత్రిపూట ఆకలి వేయడం వెనుక గల కారణాల గురించి ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి..



ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో సీనియర్ రెసిడెంట్ అయిన డాక్టర్ దీపక్ కుమార్ సుమన్, రాత్రిపూట ఆకలిగా అనిపించడం అంటే శరీరానికి రాత్రిపూట కూడా శక్తి అవసరమని అర్థం అని వివరిస్తున్నారు. అటువంటి పరిస్థితిలో, మెదడు శరీరానికి ఆకలి సంకేతాలను పంపుతుంది. ఏదో ఒక కారణం చేత రాత్రి ఆలస్యంగా మేల్కొని ఉండే వ్యక్తులకు ఇది తరచుగా జరుగుతుంది.

**ఇది అనారోగ్యానికి సంకేతం కావచ్చునా?**

కొన్ని సందర్భాల్లో, రాత్రిపూట తరచుగా ఆకలి వేయడం ఒక లక్షణం కావచ్చు. వైద్యపరంగా దీనిని 'నైట్ ఈటింగ్ సిండ్రోమ్' అని పిలుస్తారు. ఈ సిండ్రోమ్‌లో, ఒక వ్యక్తికి రాత్రిపూట ఆకలి పెరిగి, తినడానికి తరచుగా నిద్రలేస్తారు. అయితే, ఈ సిండ్రోమ్ ప్రతిరోజూ సంభవిస్తేనే వస్తుంది. వారానికి ఒకటి లేదా రెండుసార్లు ఇలా జరగడం సాధారణం.

**రాత్రి ఆలస్యంగా మేల్కొని ఉండటానికి.. ఆకలికి మధ్య సంబంధం ఏమిటి?**

రాత్రిపూట ఆలస్యంగా మేల్కొని ఉండే వారికి తరచుగా తగినంత నిద్ర ఉండదని డాక్టర్ దీపక్ వివరిస్తున్నారు. దీనివల్ల శరీరంలోని గ్రెలిన్ అనే హార్మోన్ సరిగ్గా పనిచేయదు. నిద్రలేమి ఈ హార్మోన్‌ను పెంచుతుంది.. దీనివల్ల రాత్రిపూట తరచుగా ఆకలి బాధలు కలుగుతాయి. ఈ ధోరణి కొనసాగితే, అది సాధారణం కాదు. ఇది ఊబకాయం నుండి కాలేయ వ్యాధుల వరకు దేనికైనా దారితీయవచ్చు.


బహుముఖ ప్రజ్ఞాశాలి

# బెంజమిన్ ఫ్రాంక్లిన్

## ఏప్రిల్ 17... బెంజమిన్ ఫ్రాంక్లిన్ వర్ధంతి

బెంజమిన్ ఫ్రాంక్లిన్ (జనవరి 17, 1706 - ఏప్రిల్ 17, 1790) అమెరికా విప్లవంలో పాల్గొని అమెరికా దేశాన్ని, రాజ్యాంగాన్ని స్థాపించిన విప్లవకారుల్లో ఒకడు. ఆయన బహుకళా ప్రావీణ్యుడు, గొప్ప రచయిత, చిత్రకారుడు, రాజకీయ నాయకుడు, శాస్త్రవేత్త, మేధావి. ఆయన కనిపెట్టిన వాటిలో "ఛత్వారపు కళ్ళద్దాలు", "ఓడోమీటర్ (ప్రయాణించిన దూరాన్ని సూచించేది)" మొదలగునవి చాలనే ఉన్నాయి. అగ్నిమాపక విభాగం, తపాలా సేవ, ఆసుపత్రి, లైబ్రరీ, అకాడమీ స్థాపనలో ఫ్రాంక్లిన్ ప్రధాన పాత్ర పోషించాడు. ఫ్రాంక్లిన్ "మొదటి అమెరికన్" అనే బిరుదుని కూడా పొందాడు.





బెంజమిన్ ఫ్రాంక్లిన్ 1706 జనవరి 17 ఆదివారం మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లో జన్మించాడు. పిడుగులు పడి ఎన్నో విలువైన కట్టడాలు కూలిపోతూ ఉండడాన్ని చూసిన ఆయన, పిడుగుల బారి నుండి కట్టడాలను కాపాడటం కోసం "లైట్నింగ్ కండక్టర్" లను తొలిసారిగా 1752లో రూపొందించాడు. సముద్రం మీద కూడా ఎన్నో రకాల పరిశోధనలు చేసి సముద్రంలో చమురు వేస్తే దాని అలజడి తగ్గుతుందని కనుగొన్నాడు. ఆయన రూపొందించిన స్టౌవ్ లు, బైఫోకల్ కంటి అద్దాలు ఇప్పటికీ వాడబడుతూ ఉన్నాయి. ఆమ్లీకృతంగా ఉన్న భూములలో సున్నం కలిపి తటస్థం చేయవచ్చని సూచించాడు. గాలి, వెలుతురు లేని చొట్ల అంటు వ్యాధులు త్వరగా ప్రబలుతాయని కూడా హెచ్చరించాడు.

బెంజమిన్ ఫ్రాంక్లిన్ తండ్రి బెన్ బోధకుడిగా మారాలని కోరుకున్నాడు. ఎనిమిదేళ్ళ వయసులో అతన్ని వ్యాకరణ పాఠశాలకు పంపాడు. పది సంవత్సరాల వయస్సు వరకు కొత్త పాఠశాలలోనే ఉన్నాడు. తన పాఠశాల రోజుల నుండి, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఒక నావికుడు కావాలనుకున్నాడు. అతని తండ్రి అంగీకరించలేదు.

బెన్‌ను తన అన్నయ్య ప్రింటింగ్ షాపులో నేర్చుకోవడానికి పంపాడు. బెన్ ఫిలడెల్ఫియా, తర్వాత ఇంగ్లాండ్‌లో ఈ అభ్యాసాన్ని కొనసాగించాడు. చివరికి ఫిలడెల్ఫియాలో తన సొంత ముద్రణ వ్యాపారాన్ని స్థాపించాడు.

రాజకీయాలతో సంబంధం పెట్టుకునే ముందు, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఫిలడెల్ఫియాలో ఒక ప్రింటింగ్ షాపును కలిగి, 1747 లో ప్రింటింగ్ నుండి రిటైర్ అయ్యాక, ఫిలడెల్ఫియా యొక్క పోస్ట్ మాస్టర్, బ్రిటిష్ నార్త్ అమెరికా కో-డిప్యూటీ పోస్ట్ మాస్టర్‌గా కూడా పనిచేశాడు. 1775 లో, అతను యునైటెడ్ స్టేట్స్ మొదటి పోస్ట్ మాస్టర్ జనరల్ అయ్యాడు.

బెంజమిన్ ఫ్రాంక్లిన్ సుదీర్ఘ ఆవిష్కరణల జాబితాలో బైఫోకల్స్, మెరుపు రాడ్, గ్లాస్ అర్మోనికా, ఒక లైబ్రరీ కుర్చీ, ఈత రెక్కలు, దీర్ఘకాల పరికరం, ఫ్రాంక్లిన్ స్టవ్, కాథెటర్ తదితరులు ఉన్నాయి. 1741 లో, బెన్ ఫ్రాంక్లిన్ స్టవ్ అనే ఇనుప కొలిమిని కనుగొన్నాడు. బెన్ వయసు పెరిగేకొద్దీ అతని దృష్టి క్షీణించింది. అతను చదవడానికి ఇష్టపడ్డాడు. రెండు జతల గ్లాసుల మధ్య మారడం అలసి పోయాడు. ఒకటి విషయాలు దగ్గరగా చూడటానికి అతనికి సహాయపడింది, మరొకటి దూరంగా చూడటానికి. అందువల్ల అతను రెండు జతల నుండి కటకములను సగానికి కట్ చేసి, ఆపై ప్రతి లెన్స్‌లో సగం ఒకే చట్రంలో ఉంచి, బైఫోకాల్స్‌ను కనుగొన్నాడు.

తన జీవిత కాలంలో, బెంజమిన్ ఫ్రాంక్లిన్ అనేక రచనలు చేశాడు. బాగా తెలిసిన వాటిలో పూర్ రిచర్డ్ యొక్క అల్మానాక్ , రిచర్డ్ సాండర్స్ అనే మారుపేరుతో రాసిన వార్షిక ప్రచురణ తదితరాలు.

బెంజమిన్ ఫ్రాంక్లిన్ పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం, అమెరికన్ ఫిలాసఫికల్ సొసైటీ, పెన్సిల్వేనియా హాస్పిటల్ మరియు ఫ్రాంక్లిన్ మరియు మార్షల్ కాలేజీని స్థాపించారు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ తన జీవిత కాలంలో అనేక అంతర్జాతీయ ప్రయాణాలు చేశాడు. 1776-84: ఫ్రాన్స్‌కు అమెరికన్ కమిషనర్‌గా పనిచేస్తూ, ఫ్రాన్స్‌తో కూటమి ఒప్పందంపై చర్చలు జరిపారు.

**ఫ్రాంక్లిన్ సుభాషితాలలో....**
మరణానంతరం కూడా గుర్తుండాలంటే చదవదగిన పుస్తకాలు వ్రాయి లేదా వ్రాయదగిన పనులు చెయ్యి. తృప్తి పేదవాడ్ని ధనవంతుడిగా చేస్తుంది. అసంతృప్తి గొప్పవాణ్ణి పేదవాడిగా మారుస్తుంది.
కోపంతో మొదలుపెట్టిన పని తప్పనిసరిగా అవమానాల పాలౌతుంది. ఖాళీ సమయం కావాలనుకుంటే సమయాన్ని సరిగ్గా వినియోగించుకోవాలి. కారణం లేకుండా ఎవరికి కోపం రాదు. అయితే ఎప్పుడోగాని సరైన కారణం ఉండదు. సహనం కలవాడు ఏదైనా సాధించగలడు. మంచి యుద్ధం, చెడ్డ శాంతి అనేది ఎప్పుడూ ఉండదు...
ఆయనకు జీవిత కాలంలో ఎన్నో గౌరవ పురస్కారాలు లభించాయి. రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ లో అతను సభ్యుడిగా ఎన్నుకోబడ్డాడు. అమెరికా స్వాతంత్ర్యం కోసం కృషి చేసి, 1766 జూలై 4న స్వాతంత్ర్య ప్రకటన చేస్తూ సంతకాలు చేసిన వారిలో ఫ్రాంక్లిన్ కూడా ఉన్నాడు. 1777 లో రాజ్యాంగాన్ని రూపొందించేటప్పుడు ఇతను కూడా ఎంతగానో సహకరించాడు. శాస్త్రవేత్తగా, రాజకీయ వేత్తగా పరిణితి చెందిన ఆయన 1770 ఏప్రిల్ 17న మరణించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...**
**9440595494**

# స్టాక్ మార్కెట్
Stock Market

## లాభాల్లో ప్రారంభమై నష్టాల్లో ముగిసిన సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. యుద్ధం త్వరలో ముగియొచ్చన్న ట్రంప్ వ్యాఖ్యలతో ఉదయం భారీ లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా బ్యాంక్, ఆటో షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. అమెరికా-ఇరాన్ చర్చల పురోగతిపై ఉన్న అనిశ్చితి కూడా ప్రభావం చూపింది. సెనట?క్స్ ఇంట్రాడే గరిష్ఠాల నుంచి వెయ్యి పాయింట్ల మేర పతనమైంది.

సెన్సెక్స్ ఉదయం 78,677.56 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,111.24) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,730.32 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత యూటర్న్ తీసుకున్న సూచీ.. 77,674.93 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 122.56 పాయింట్ల నష్టంతో 77,988.68 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 34.55 పాయింట్ల నష్టంతో 24,196.75 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 93.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, ఇన్ఫోసిస్ స్టాక్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 96.30 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4808 డాలర్ల వద్ద ట్రేడవుతోంది

## ధరలు పెంచిన HUL.. లిరిల్, డవ్, పియర్స్ సబ్బులు ప్రియం

ప్రముఖ ఎఫ్ఎంసీజీ కంపెనీ హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సబ్బుల ధరలను పెంచేసింది. ముడి సరకు ధరలు, ప్యాకేజింగ్ ఖర్చులు పెరగడంతో ధరల పెంపు చేపట్టినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా లిరిల్, పియర్స్, డవ్ వంటి సబ్బుల ధరలు 100 గ్రాములకు రూ.2-3 చొప్పున పెరిగాయి. అంటే సుమారు 3-5 శాతం పెరుగుదల కనిపించింది. తాజా ధరల సవరణతో లిరిల్ 100 గ్రాముల బార్ రూ.41కు చేరింది. పియర్స్ రూ.42, డవ్ సీరమ్ సోప్ రూ.60, డవ్ పింక్ సోప్ రూ.70కి పెంచింది. సబ్బులతో పాటు సర్ఫ్, రెడ్ లేబుల్ వంటి ఇతర ఉత్పత్తులూ ఈ జాబితాలో ఉన్నాయి. గతేడాది జీఎస్టీ రేట్ల సవరణతో ఉత్పత్తుల ధరలు తగ్గించిన హెచ్‌యూఎల్.. ఇరాన్ యుద్ధ ప్రభావంతో ధరలను పెంచేసింది. ముఖ్యంగా సబ్బుల తయారీలో కీలక ముడి పదార్థమైన పామ్ ఫ్యాటీ యాసిడ్ డిస్టిలేట్ ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో హెచ్‌యూఎల్ ఈ నిర్ణయం తీసుకుంది. దీనికితోడు సప్లయ్ చైన్ అంతరాయాలు, రవాణా ఖర్చులు, ఇంధన ఖర్చులు కూడా పెరిగాయని హెచ్‌యూఎల్ పేర్కొంది.

అనిల్ అంబానీ పిటిషన్

# కొట్టివేసిన సుప్రీంకోర్టు


**ఢిల్లీ:** వ్యాపారవేత్త అనిల్ అంబానీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అనిల్ అంబానీ, రిలయన్స్ కమ్యూనికేషన్‌కు చెందిన మోసపూరిత ఖాతాల విషయంలో చర్యలకు బాంబే హైకోర్టు అనుమతించడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తన నిర్ణయాన్ని ప్రకటించింది. అయితే, బ్యాంకులిచ్చిన షోకాజ్ నోటీసులపై హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ వద్ద తన వాదనలు వినిపించుకోవడానికి అనిల్ అంబానీకి అనుమతినిచ్చింది. ఈ ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని హైకోర్టుకు సూచించింది.



బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్ తన, రిలయన్స్ కమ్యూనికేషన్స్ ఖాతాలు మోసపూరితమైనవని ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ అనిల్ అంబానీ తొలుత బాంబే హైకోర్టు సింగిల్ బెంచ్ ముందు సవాల్ చేశారు. దీంతో వాటిపై స్టే విధించడంతో పాటు భవిష్యత్‌లోనూ చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇచ్చింది. మోసపూరిత ఖాతాలుగా గుర్తించే విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను పాటించలేదని ధర్మాసనం పేర్కొంది. ఈక్రమంలో మూడు బ్యాంకులు, ఆడిట్ సంస్థ బీడీఓ ఇండియా ఎల్ఎల్‌పీ ఈ తీర్పుపై అప్పీల్‌కు వెళ్లాయి. దీంతో డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేస్తూ తదుపరి చర్యలకు అనుమతిచ్చింది. ఈ క్రమంలోనే అనిల్ అంబానీ సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడా ఎదురుదెబ్బ తగిలింది.

## ట్రేడ్ డీల్‌కు ముందు.. అమెరికా వాణిజ్య ప్రతినిధితో భారత రాయబారి భేటీ

**వాషింగ్టన్: భారత్-అమెరికా మధ్య మరోసారి వాణిజ్య చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్‌తో.. అగ్రరాజ్యానికి భారత రాయబారి అయిన వినయ్ మోహన్ క్వాత్రా తాజాగా భేటీ అయ్యారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన అంశాలపై వీరివురూ చర్చలు జరిపారు.**



ఈ విషయాన్ని క్వాత్రా ఎక్స్ వేదికగా వెల్లడించారు. "ద్వైపాక్షిక సహకారంపై ఇరుదేశాలకు ఉన్న అవకాశాలపై మేం చర్చించాం. దీంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న కీలక పరిణామాల పైనా మాట్లాడుకున్నాం" అని భారత రాయబారి వెల్లడించారు. ఈ భేటీలో అమెరికా మాజీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ రాబర్ట్ ఓబ్రెయిన్ కూడా పాల్గొన్నారు. ట్రేడ్ డీల్ (ఒతీఘంవ ఐమఘశ్రీ) కోసం భారత బృందం వచ్చేవారం వాషింగ్టన్‌కు వెళ్లనున్న వేళ వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక, గత నెలలో భారత్‌పై సెక్షన్ 301 కింద అమెరికా ప్రారంభించిన దర్యాప్తును విరమించుకునే అంశం పైనా వీరు చర్చించినట్లు సమాచారం.

భారత్-అమెరికా ఫిబ్రవరిలో విడుదల చేసిన సంయుక్త ప్రకటన ప్రకారం, భారత్‌పై టారిఫ్‌ను 18 శాతానికి తగ్గించడానికి అంగీకారం కుదిరింది. అయితే ట్రంప్ విధించిన ఈ ప్రతీకార టారిఫ్‌లు చెల్లవంటూ ఆ దేశ సుప్రీంకోర్టు తీర్పునివ్వడంతో టారిఫ్ పరంగా మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మార్పులపై చర్చలు జరిపి, తదుపరి కార్యాచరణను చేపట్టేందుకు భారత్, అమెరికా ముఖ్య సంధానకర్తలు ఏప్రిల్ 20 నుంచి మూడు రోజుల పాటు వాషింగ్టన్‌లో చర్చలు జరపనున్నారు.

ఇదిలాఉండగా.. భారత్‌పై ప్రకటించిన సెక్షన్ 301 దర్యాప్తును విరమించుకోవాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్‌కు కేంద్రం ఇప్పటికే విజ్ఞప్తి చేసింది. అమెరికా తయారీ రంగంపై తీవ్ర ప్రభావం చూపే 'సహేతుకం కాని విదేశీ ధోరణుల'ను అవలంబిస్తున్నాయా? అనే కోణంలో భారత్ సహా 15 దేశాలపై అగ్రరాజ్యం ఈ దర్యాప్తు చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో ఆయా దేశాలు అసమంజస వాణిజ్య విధానాలను అనుసరిస్తున్నాయని తేలితే వాటిపై టారిఫ్‌లు, జరిమానాలు విధించనున్నట్లు అమెరికా గతంలో వెల్లడించింది.

ప్రభాతనవ
సింగిడి
తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం
30-6-2026

# అమ్మవారి కృపతో ప్రజలకు సిరిసంపదలు కలగాలి

## విజయదుర్గాదేవి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్, జూన్ 29 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ఎల్పీ విప్ శ్రీ కె.పీ. వివేకానంద సోమవారం గాజులరామారం సర్కిల్ మహదేవపురం వార్డు నెం.277లో ప్రగతినగర్ సమీపంలోని మిథిలా నగర్‌లో ఉన్న విజయదుర్గాదేవి ఆలయంలో నిర్వహించిన 9వ వార్షికోత్సవ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో జీవిస్తూ సిరిసంపదలు కలగాలని, సుఖసంతోషాలతో జీవించాలని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను ఆలయ మర్యాదలతో శాలువాతో ఘనంగా సత్కరించి ఆలయ అర్చకులు వేద పండితుల ఆశీర్వాదం, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సనాతన సంస్కృతి పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొప్పన రజినీ, ఉపాధ్యక్షురాలు ఉమామహేశ్వరి, కార్యదర్శి భవాని, ఆలయ కమిటీ సభ్యులు - సుహాసిని, అమరేశ్వరి, వాణి, నందన, పద్మ, దేవి, కాలనీ ప్రముఖులు రవీంద్రనాథ్ ఠాగూర్, శ్రీనివాస్, నాగ ప్రవీణ్, నాగేశ్వర రావు, కిరణ్ చక్రవర్తి, బి.ఆర్.ఎస్.నాయకులు శ్రీకర్ గుప్తా, బొబ్బా శ్రీనివాస్, వై.ఎస్.ఆర్. మరియు భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ఒక్క ఓటు ప్రజాస్వామ్యానికి తొలిమెట్టు

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయకం భాస్కర్



**జవహర్‌నగర్, జూన్ 29 (సింగిడి):** ఒక్క ఓటు ప్రజాస్వామ్యానికి తొలిమెట్టు అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయకం భాస్కర్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ శ్రేణులతో సోమవారం ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఓటు లేకుండా ప్రజాస్వామ్యం లేదని ప్రజాస్వామ్యంలో ఓటరే విలువైన వ్యక్తి అన్నారు. జవహర్ నగర్‌లో 100% నమోదే లక్ష్యంగా పనిచేస్తున్నామని రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా నిలుస్తామన్నారు. అనంతరం తులసి స్కూల్లోని బూత్ నెంబర్ 582లో ఓటర్ జాబితాలోని ఓట్ల వివరాల ఫారమ్స్ ను ప్రతి ఓటు హక్కు ఉన్న ఓటర్లకు చేరాలనే దృఢ సంకల్పంతో బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లు కలిసి సంయుక్తంగా ప్రతి ఇంటికి ఓటర్ ఫారాలు అందజేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో, యువజన కాంగ్రెస్ నాయకులు మాట్ల శ్రీనివాస్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఎల్.ఎన్.రెడ్డి



**ఆమనగల్లు, జూన్ 29(సింగిడి):** కడ్తాల్ గ్రామంలో విషాద ఘటనల్లో బాధిత కుటుంబాలను మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి సోమవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వగ్గు జ్యోతి కుటుంబాన్ని కలిసి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు, అలాగే కుమార్తె గౌతమి చదువుకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. మరో ఘటనలో గాయపడిన ముస్లి మహేష్‌ను కలిసి రూ.5 వేలు అందించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తాము ఉంటామని ఎల్.ఎన్.రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గురిగళ్ల రామచంద్రయ్య, సిద్దిగారి వెంకటేష్, వగ్గు వీరేశ్, సిద్దిగారి రాజశేఖర్, కరుణాకర్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం వారోత్సవాలు ప్రారంభం

## జెండా ఆవిష్కరించిన చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా



**ఆమనగల్లు, జూన్ 29(సింగిడి):** సహకార సంఘం వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఆమనగల్లు పట్టణంలోని సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ కార్యాలయం ముందు సింగల్ విండో పథకాన్ని పాలకవర్గంతో కలిసి గంప వెంకటేష్ గుప్తా ఆవిష్కరించి గంప వెంకటేష్ మాట్లాడారు. సహకార సంఘం ద్వారా శ్రేయస్సు అనే ఆశయాన్ని సహకారం చేసేందుకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సహకార సంఘాన్ని శ్రమిష్టి కృషితో సంఘటితశక్తితో చైతన్యవంతంగా ఆదర్శంగా కొనసాగే విధంగా రైతుల సభ్యుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. భారతదేశానికి సహకార సంఘాలు బలమైన పునాదిగా నిలపడంలో తమ వంతు పాత్ర పోషిస్తామని ఆయన అన్నారు. అనంతరం సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, డైరెక్టర్లు చేగురి వెంకటేష్, బేలి వెంకటేష్, శ్రీ పాల్, దోల్యా, జంగమ్మ, జోగు వీరయ్య, రమేష్ సింగల్ విండో సీఈవో పద్మాకర్ రెడ్డి, దేవేందర్, సిబ్బంది అల్లాజీ, డిసిఓ సీనియర్ ఇన్స్పెక్టర్ అమీర్ ఖాన్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ల నిర్మాణానికి..
# ప్రభుత్వ స్థలాలు కేటాయించండి

- వినతిపత్రం అందజేసిన ఆకుల సతీష్ బృందం



**కుత్బుల్లాపూర్, జూన్ 29 (సింగిడి):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్‌లో రెండు వాటర్ సర్వీస్ రిజర్వాయర్ల (డబ్ల్యూ ఎస్ ఆర్ ఎస్) నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ ఆకుల సతీష్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్‌లో వేగంగా పెరుగుతున్న జనాభా కారణంగా భవిష్యత్‌లో తాగునీటి అవసరాలు మరింత పెరిగే అవకాశముందని తెలిపారు. ప్రస్తుతం 5 లక్షలకు పైగా జనాభా ఉన్న ఈ ప్రాంతంలో త్వరలోనే 7 లక్షలకు పైగా జనాభా చేరుకునే అవకాశం ఉన్నందున, ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిజాంపేట్ సర్వే నెం. 334లో 2 ఎకరాలు, గాజులరామారం సర్వే నెం. 307లో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్‌ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి)కు కేటాయించి రెండు వాటర్ సర్వీస్ రిజర్వాయర్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఎత్తైన ప్రదేశాల్లో రిజర్వాయర్లు నిర్మించడం ద్వారా గురుత్వాకర్షణ (గ్రావిటీ) విధానంలో నీటి సరఫరా చేయవచ్చని, దీనివల్ల విద్యుత్ వినియోగం, నిర్వహణ వ్యయాలు తగ్గడంతో పాటు ప్రజలకు మెరుగైన ఒత్తిడితో నిరంతరాయంగా మంచినీటి సరఫరా అందించవచ్చని వినతిపత్రంలో వివరించారు. మంచినీటి సమస్యలు వచ్చిన తర్వాత పరిష్కరించడం కంటే, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే తగిన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆకుల సతీష్ అన్నారు. ప్రజలకు దీర్ఘకాలిక తాగునీటి భద్రత కల్పించే ప్రతి కార్యక్రమానికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ వినతిపై జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించి, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ భూమి కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంకం సతీష్, చిన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను పరిశీలించిన శ్రీనివాస్ గౌడ్

**కుత్బుల్లాపూర్, జూన్ 29 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామవరం డివిజన్ అంబేద్కర్ నగర్ లో జరుగుతున్న సర్ ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని కోరారు. బిఎల్ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో తమ పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు, బూతు లెవెల్ అధికారులు సర్ కార్యక్రమాన్ని



పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బిఎల్ఓలు కృషి చేయాలని, నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు జూలై 24వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, సంతోష్ గుప్తా, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్, సతీష్, మధుకర్, నరేష్, మారుతి, అశోక్, రవి గుప్త, రామిరెడ్డి, దేవదాస్, ఉప్పల సంతోష్,రాజు, ఆనంద్, ఉప్పల రాములు, లక్ష్మి, రజిత, రాధిక, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

# హెల్త్ అవేర్‌నెస్ వాక్ ప్రజల్లో ఆరోగ్య చైతన్యం

## వ్యాధుల నివారణ, ఆరోగ్యకర జీవనశైలి, ముందస్తు వైద్య పరీక్షలపై అవగాహనా

## వైద్యులు డి.ఆర్. పట్నాయక్






**ఆమనగల్లు, జూన్ 29(సింగిడి):** ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించే హెల్త్ అవేర్‌నెస్ వాక్‌లు ఎంతో ఉపయోగకరమని వైద్యులు డి.ఆర్. పట్నాయక్ అన్నారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలో ఆర్ఎక్స్‌పర్ట్ (=ఇజూవతీ) సూపర్ స్పెషాలిటీ డిజిటల్ క్లినిక్స్ ఆధ్వర్యంలో హెల్త్ అవేర్‌నెస్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధుల నివారణ, ఆరోగ్యకర జీవనశైలి, ముందస్తు వైద్య పరీక్షల అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆమనగల్లు బస్టాండ్ ఎదురుగా శ్రీనివాస్ రెడ్డి సందులోని మహాలక్ష్మి ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ఆర్ఎక్స్‌పర్ట్ డిజిటల్ ఈ-క్లినిక్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన నిపుణులైన వైద్యుల సేవలను స్థానిక ప్రజలు పొందే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్ఎక్స్‌పర్ట్ టెలిమెడిసిన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాలో నమోదైన, జాతీయ స్థాయిలో అవార్డు పొందిన డిజిటల్ ఆరోగ్య సేవా వేదిక అని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీజీ, డి.ఆర్. పట్నాయక్, సి.హెచ్.వి. రమణ తదితరులు పాల్గొని ఆరోగ్య సంరక్షణ ప్రాముఖ్యతను వివరించారు.

# యూనియన్ ఎన్నికలకు టీజీఎస్ ఆర్టీసీ కసరత్తు షురూ

## రెండు, మూడు రోజుల్లో వెలువడనున్న తొలి నోటీసు

## ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 29 (సింగిడి):** టీజీఎస్ ఆర్టీసీలో యూనియన్ ఎన్నికల నిర్వహణపై ఉద్యోగుల్లో నెలకొన్న ఉత్కంఠకు, అనుమానాలకు తెరదించుతూ యాజమాన్యం ఎన్నికల ప్రక్రియకు సర్వం సిద్ధం చేస్తోంది. యూనియన్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఆర్టీసీ యాజమాన్యం అడుగులు వేగవంతం చేసింది. ఎన్నికల నిర్వహణ అధికారిగా ప్రభుత్వం నియమించిన జాయింట్ లేబర్ కమీషనర్ ఇప్పటికే ఆర్టీసీ యాజమాన్యంతో భేటీ అయ్యారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీ నేపథ్యంలో యూనియన్ వేరిఫికేషన్ ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కానుంది. ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన పోలింగ్ బూత్‌ల వివరాలు, బూత్ ఇన్‌ఛార్జ్‌ల జాబితాను ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికే ఎన్నికల నిర్వహణ అధికారికి (జాయింట్ లేబర్ కమీషనర్‌కు) అందజేసింది. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా మరో రెండు, మూడు రోజుల్లో "మొదటి నోటీస్' ఇచ్చేందుకు ఎన్నికల నిర్వహణ అధికారి (జాయింట్ లేబర్ కమీషనర్) ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ అంతా ఎక్కడా ఎలాంటి ఆటంకాలు లేకుండా, పారదర్శకంగా ముగిసేలా ఆర్టీసీ యాజమాన్యం నిరంతరం ఎన్నికల అధికారితో చర్చిస్తూ, సమన్వయం చేసుకుంటోంది.

# గణితశాస్త్రంలో నరేందర్ సత్వాయికి పీహెచ్.డీ.

**పటాన్చెరు, జూన్ 29 (సింగిడి):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి నరేందర్ సత్వాయి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'పారగమ్య సంకుచిత నాళికలలో నాన్-న్యూటోనియన్ ద్రవ ప్రవాహాల గణిత పరిశీలన'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె. మారుతీ ప్రసాద్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, సంకుచిత ధమనులలో రక్త ప్రవాహ గతి శాస్త్రాన్ని అర్థం చేసుకోవడానికి, హృదయ సంబంధ వ్యాధులపై వాటి ప్రభావాలను తెలుసుకోవడానికి గణిత నమూనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతుందని తెలియజేశారు. ఈ పరిశోధన వివిధ నాన్-న్యూటోనియన్ ద్రవ నమూనాలను పరిశీలిస్తుందని, రక్త ప్రవాహ లక్షణాలపై ధమని పారగమ్యత, అయస్కాంత క్షేత్రాలు, ఉష్ణ వికిరణం, నాళ స్థితిస్థాపకత వంటి కారకాల ప్రభావాన్ని విశ్లేషిస్తుందని వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాల ఆధారంగా హృదయ సంబంధ వ్యాధులపై మెరుగైన అవగాహన కలుగుతుందని, రోగ నిర్ధారణ విశ్లేషణ, చికిత్స ప్రణాళిక, బయోమెడికల్ పరికరాల అభివృద్ధికి విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని వివరించారు. డాక్టర్ నరేందర్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరా బాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## స్వయం ఉపాధితో యువత
# ఆర్థికంగా ఎదగాలి

## తల్లోజు ఆచారి


**ఆమనగల్లు, జూన్ 29(సింగిడి):** యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి రంగంలో అడుగుపెట్టి ఆర్థికంగా ఎదగాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు.



ఆమనగల్లు పట్టణానికి చెందిన అంజీ, భరత్‌లు నూతనంగా ఏర్పాటు చేసిన జమీందార్ కేఫ్ను మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్ సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మొక్తల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, కో-ఆప్షన్ సభ్యుడు అల్లాజీ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, నాయకులు రేవల్లి రాజు, వెంకటేష్, జంగయ్య, చంద్రయ్య, గోపాల్, జంగయ్య, శంకరయ్య, శివ, సురేష్, కృష్ణ, హరీష్ పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల పరిష్కారానికి
# సమన్వయంతో పనిచేయాలి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 29 (సింగిడి):** పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాకరాజు శ్రీనివాసరావు అన్నారు. వనపర్తి జిల్లా నూతన జిల్లా న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన బాకరాజు శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు డి.సునీతా రెడ్డి సోమవారం



కోర్టు కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు పరస్పర సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై చర్చించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులకు సంబంధించిన పోక్సో కేసుల విచారణను వేగవంతం చేసి బాధితులకు సకాలంలో న్యాయం అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. న్యాయమూర్తులు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో డీసీఎంఎస్, ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో విత్తనమేళా



**దుబ్బాక, జూన్ 29 (సింగిడి):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామ రైతు వేదికలో సోమవారం డీసీఎంఎస్, ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో విత్తన మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) రేణుక, దుబ్బాక ఎఫ్‌పీఓ చైర్మన్ తీపిరెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం సూచించిన వరి రకాలైన బీపీటీ--5204, ఆర్ఎన్ఆర్--15048, కేఎన్ఎం--1638, జై శ్రీరామ్, హెచ్ఎంటీ సోనా, వరంగల్--44, కేఎన్ఎం--7715తో పాటు ఎంటీయూ--1010, జేజీఎల్--24423, కేఎన్ఎం--118 రకాలను సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన సన్న వడ్లను మార్కెట్‌లో విక్రయించిన రైతులకు క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ అందజేస్తుందని తెలిపారు. ప్రభుత్వం సూచించిన పంటలను సాగు చేయడం ద్వారా మెరుగైన దిగుబడులు, నాణ్యమైన ఉత్పత్తి సాధించవచ్చని పేర్కొన్నారు. అలాగే రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన విత్తనాల వినియోగంతో పాటు శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించాలని అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వన్నెల విజయ్‌కుమార్, వార్డు సభ్యులు రామవరం రమేష్‌రెడ్డి, మండల కనకయ్య, డీసీఎంఎస్ ప్రొప్రైటర్ గొట్టం అశోక్, ఎఫ్‌పీఓ సీఈఓ భాస్కర్‌రెడ్డి, రైతులు రాజిరెడ్డి, జోరబంతల ప్రభాకర్, ఊషి యాదగిరి, సిరేటి పర్శయ్య, కండ్లకోయ అంబయ్య, లింగం, మార్కంటి బాలనర్సు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో భాస్కర శర్మ పదవీ విరమణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే

**దుబ్బాక, జూన్ 29 (సింగిడి):** దుబ్బాక పట్టణంలోని కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన దుబ్బాక ఎంపీడీవో శ్రీ భాస్కర శర్మ పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమానికి దుబ్బాక శాసనసభ్యులు శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ లక్కి వెంకటయ్య భాస్కర శర్మ శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి పదవీ విరమణ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలో భాస్కర శర్మ నిబద్ధత, నిజాయితీ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసే అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది సేవకు ముగింపు కాదని, జీవితంలో కొత్త



అధ్యాయానికి శ్రీకారం అని పేర్కొంటూ, భవిష్యత్తులోనూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందం, సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ భాస్కర శర్మ ఎమ్మెల్యే శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పరస దేవరాజు కన్వీనర్ గుర్రాల శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజలు, కుటుంబ సభ్యులు పాల్గొని భాస్కర శర్మ సేవలను ప్రశంసిస్తూ వారికి ఘనంగా వీడ్కోలు పలికారు.

# ఉపాధ్యాయుల సమస్యలకోసం పోరాడే అతిపెద్ద సంఘం పిఆర్‌టియు

**అల్వాల్, జూన్ 29 (సింగిడి):** ఉపాధ్యాయుని. ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాడే అతిపెద్ద సంఘం పి.ఆర్. టి.యు అని మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం అల్వాల్ మండల శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల (బాలికలు) పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పి.ఆర్.టి.యు అతి పెద్దసంఘమని ఉపాధ్యాయుల సమస్యల సంక్షేమసాధనలో ముందుంటుందని తెలిపారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్‌ను రద్దు చేయాలని, నూతన పి ఆర్ సి అమలు చేయాలని, హెల్త్ కార్డులు వెంటనే అమల్లోకి



వచ్చే విధంగా చూడాలని, 2003 డి ఎస్ సి వారికి పాత పెన్షన్ వర్తింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శకుంతల, మండల అధ్యక్షులు శ్రీ ఎ.నరసింహ, ప్రధాన కార్యదర్శి శ్రీ యం. కైలాస పతి, సంఘ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి వెంకటయ్య , రమాదేవి . హారతి ,వాణి, సుధాకర్ వెంకటయ్య పాల్గొన్నారు.

# దుబ్బాకలో భారీ చోరీ..

## కేజీ బంగారం ఎత్తుకెళ్లిన దొంగలు

**దుబ్బాక, జూన్ 29 (సింగిడి):** సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో భారీ చోరీ ఘటన కలకలం రేపింది. పట్టణంలోని 15వ వార్డులో ఉన్న ఓ ఇంట్లోకి అర్ధరాత్రి చొరబడిన దొంగలు లాకర్‌ను పగులగొట్టి భారీ మొత్తంలో బంగారం, నగదును అపహరించారు.స్థానికుల వివరాల ప్రకారం, మెడికల్ ఏజెన్సీ నిర్వాహకుడు చింత రాజ్‌కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి తొమ్మిది రోజుల క్రితం కాశీ యాత్రకు వెళ్లారు. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకున్న దొంగలు ఆదివారం అర్ధరాత్రి ఇంటి కిటికీ ఊచలను విరగ్గొట్టి లోనికి ప్రవేశించారు. అనంతరం పడకగదిలోని లాకర్‌ను పగులగొట్టి అందులో ఉన్న సుమారు కేజీ బంగారం, నగదును ఎత్తుకెళ్లినట్లు సమాచారం. సోమవారం ఉదయం ఇంటి ఆవరణను శుభ్రం చేసేందుకు వచ్చిన పనిమనిషి మంజుల ఇంటి తాళాలు పగలగొట్టబడి ఉండటాన్ని గమనించి యజమానికి సమాచారం అందించింది. వెంటనే బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న దుబ్బాక ఎస్సై కీర్తిరాజు తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. భారీ చోరీ ఘటన నేపథ్యంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి కూడా సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తును పర్యవేక్షించారు. పోలీసులు సీసీటీవీ ఫుటేజీలు, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవాలి

## మధుసూదన్ యాదవ్



**కొడంగల్, జూన్ 29 (సింగిడి):** కొడంగల్ మున్సిపల్ పరిధితో పాటు దౌల్తాబాద్, మాటూరు, నీటూరు, పెద్ద నందిగామ, ప్యాలమద్ది గ్రామాల పరిధిలో మొత్తం 17.8 కిలో మీటర్ల మేర అధికారులు భూ సేకరణ చేపట్టనున్నారు. భూములు కోల్పోతున్న రైతుల నుంచి అభిప్రాయాలను తెలుసుకునేందుకు సోమవారం కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో తాండూర్ ఆర్డీవో అనిత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు, కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ మధు సూదన్ యాదవ్ మాట్లాడుతూ... కొడంగల్-నారాయణ పేట్ ఎత్తిపోతల పథకం పనుల్లో భూములు కోల్పోతున్న రైతులు నష్ట పోకుండా సీఎం రేవంత్ రెడ్డి ఆదుకోవాలని కోరారు. ఎత్తి పోతల పథకంలో కాలువ నిర్మాణ పనులను బై పాస్ రోడ్డు నుంచి చేపట్టాలన్నారు. వ్యవసాయ భూముల్లో నుంచి కాలువ నిర్మాణంతో 48 మంది రైతులకు చెందిన భూములు పూర్తిగా కోల్పోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఎత్తి పోతల పథకం పనుల్లో కొడంగల్ పెద్ద చెరువు ఆయకట్టు నుంచి చేపట్టే కాలువ నిర్మాణం బై పాస్ రోడ్డు నుంచి చేపట్టాలని, లేని పక్షంలో రైతులకు ఎకరాకు రూ.50 లక్షలు నష్ట పరిహారం అందించాలన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆర్డీవో హామీ ఇచ్చినట్లు మధు సూదన్ యాదవ్ తెలిపారు. సమావేశంలో ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

## భక్తులకు ఉచితంగా పూజా సామగ్రి పంపిణీ చేసిన 'వి ఆర్ 4 సహయోగ్' ట్రస్ట్



**రాజేంద్రనగర్, జూన్ 29 (సింగిడి):** మణికొండ పరిధి అలకాపూర్‌లోని తుల్జారామ్ భాగ్ ఆలయంలో సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు అత్యంత వైభవంగా జరిగాయి. పౌర్ణిమ సోమవారాన్ని పురస్కరించుకుని 'వి ఆర్ 4 సహయోగ్ చారిటేబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్రతాలలో పాల్గొన్న భక్తులకు ట్రస్ట్ తరపున ఉచితంగా పూజా సామగ్రిని పంపిణీ చేసినట్లు మేనేజింగ్ ట్రస్టీ అందే లక్ష్మణ్ రావు తెలిపారు.

**శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు**

ఆలయ పూజారి మండువ మధుసూదన్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. వినూత్న రీతిలో నిర్వహించిన గణపతి పూజ, అమ్మవారి కుంకుమార్చన, విశేష ధాన్యాలతో కూడిన నవగ్రహ, అష్టదిక్పాల పూజలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం సత్యనారాయణ వ్రత కల్ప మహోత్స వాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. వ్రత పూజల అనంతరం, విఘ్నేశ్ మహారాజ్ మార్గదర్శనంలో వ్రతంలో పాల్గొన్న భక్తులతో పాటు ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ ఘనంగా అన్నప్రసాద సంతర్పణ చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుమనలిని, హరీ హరనాథ రెడ్డి, నూకల మంజూ, బొడ్డు శ్రీధర్ స్థానిక భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# అధికారులకు సహకరించండి.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి

## ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్



**జవహర్ నగర్, జూన్ 29 (సింగిడి):** ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటిదని ఎస్ఐఆర్లో భాగంగా ప్రభుత్వ ఓటింగ్ అధికారులకు సహకరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్లి శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ శ్రేణులతో సోమవారం ఎస్ఐఆర్ ప్రక్రియపై ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బల్లి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటరే విలువైన శక్తి అన్నారు. అంబేద్కర్ నగర్లో 100% ఎస్ ఐ ఆర్ నమోదే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్వేల్ శంకర్, చాగంటి వెంకటేష్, ఇంద్ల శ్రీనివాస్, సైదులు బాలరాజు, మూల సోమయ్య, వెంకటేష్, నరేష్ బాలమణి, నీరజా తదితరులు పాల్గొన్నారు.

# నాగారం డివిజన్‌లో ఓటర్ లిస్టు సవరణ కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్

**కీసర, జూన్ 29 (సింగిడి):** ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్ ఎస్సీ క్వార్టర్స్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ నెం. 216లో బీఎల్ఓ సీహెచ్ అనురాధ ఆధ్వర్యంలో, బూత్ నెం. 242లో బీఎల్ఓ మహేష్ తివారి ఆధ్వర్యంలో ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీని పరిశీలించి, అధికారులతో ఆయన మాట్లాడారు. అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారమ్‌ను పూర్తి



చేసి సంబంధిత బీఎల్ఓకు సమర్పించాలని సూచించారు. ఫారమ్‌ను సక్రమంగా సమర్పించిన వారి పేర్లు మాత్రమే తుది ఓటరు జాబితాలో కొనసాగుతాయని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియను బాధ్యతగా పూర్తి చేయాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్లందరికీ ఎన్యూమరేషన్ ఫారమ్‌లు అందేలా చూడాలని, ఏ ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగించబడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ , మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, హరిబాబు, సుమిత్ర, సురేష్, మాజీ ఎంపీటీసీలు పంగ ముత్యాలు, ప్రవీణ్, ముద్రగానం మహేంద్ర యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ గౌడ్, దాసోహం నర్సింహారావు, రాల కృష్ణయ్య యాదవ్, రాల సన్నీ యాదవ్, పంగ శ్రీహర, పంగ సంతోష్, ప్రసాద్ పంతులు , దాసర్ రామ్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, బొల్లబోయిన సత్యనారాయణ యాదవ్, పరమేష్, భూముల యాదవ్, ఓం ప్రకాష్ గౌడ్, యువ నాయకులు జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సమాజానికి సుమన్‌గౌడ్ సేవలు ఆదర్శం

## నల్లబెల్లిలో సినీ నటుడు సమన్‌కు మోకుదెబ్బ ఆధ్వర్యంలో సన్మానం

**నల్లబెల్లి, జూన్ 29 (సింగిడి):** సినీ రంగంలో ప్రతిభ కనబరుస్తూనే సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్న ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ డైరెక్టర్, సినీ నటుడు తల్వార్ సుమన్ గౌడ్‌కు నల్లబెల్లిలో గౌడ జనహక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) నాయకులు, గౌడ సంఘం సభ్యులు సోమవారం ఘన సన్మానం నిర్వహించారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన సుమన్ గౌడ్‌కు ఆలయ ప్రాంగణంలో ఘన స్వాగతం పలికిన నాయకులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ జ్ఞాపికను అందించారు.ఈ సందర్భంగా మోకుదెబ్బ నాయకులు మాట్లాడుతూ, సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సుమన్ గౌడ్ గౌడ సమాజానికి గర్వకారణమని కొనియాడారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం అభినందనీయంమన్నారం. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.సుమన్ గౌడ్ మాట్లాడుతూ,



నల్లబెల్లి ప్రజలు, గౌడ సంఘం నాయకులు చూపిన ప్రేమాభిమానాలు తనను ఎంతో ఆనందానికి గురిచేశాయని అన్నారు. శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆశీస్సులతో మరిన్ని మంచి చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకుల ఆదరణ పొందేందుకు కృషి చేస్తానని తెలిపారు. గౌడ సమాజ అభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ జనహక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గొపగాని వెంకటేష్ గౌడ్, నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సాధానందం గౌడ్, నల్లబెల్లి మండల అధ్యక్షుడు మేడిపల్లి రాజు గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షుడు తడుక కొమురయ్య గౌడ్, గోడిశాల మల్లయ్య గౌడ్, శనిగరం సర్పంచ్ ఊటుకూరి అశోక్ గౌడ్, నల్లబెల్లి గ్రామ గౌడ సంఘం సభ్యులు, మోకుదెబ్బ నాయకులు, పలువురు కుల పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

# జులై 1 నుంచి ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ సిస్టమ్

## కార్యాలయాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు ఈ-ఆఫీస్ ద్వారానే జరగాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, జూన్ 29 (సింగిడి):** వనపర్తి జిల్లాలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల మధ్య జరిగే అన్ని రకాలైన ఉత్తర ప్రత్యుత్తరాలు ఈ-ఆఫీస్ ద్వారా మాత్రమే జరగాలని, అందుకు తగ్గట్టు అన్ని కార్యాలయాల అధికారులు, సిబ్బంది తగిన శిక్షణ తీసుకొని సమాయత్తం కావాలని కలెక్టర్ ఆదేశించారు.సోమవారం ప్రజావాణి హాల్లో ఈ-ఆఫీస్ పై అధికారులకు అవగాహన కల్పించారు. ఫైళ్ళ సత్వర పరిష్కారం, పారదర్శకత, జవాబుదారీతనం కొరకు ఈ-ఆఫీస్ చాలా ఉపయోగకరమైనదని, అంతేకాకుండా పర్యావరణ హితంతో కూడుకున్నదని వివరించారు.ఏ ఫైలు ఏ అధికారి, సిబ్బంది దగ్గర పెండింగ్ లో ఉన్నది ఎన్ని రోజుల నుండి పెండింగ్ లో ఉన్నది అనే విషయాలు ఈ ఆఫీస్ ద్వారా సులువుగా తెలిసిపోతుందని చెప్పారు. జిల్లాలో జవాబుదారీతనం, పారదర్శకతతో ఫైళ్ళ క్లియరెన్స్ కోసం జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఈ-ఆఫీస్ ఏవిధంగా చేయాలో నేర్చుకొని జులై 1 నుంచి ఈ ఆఫీస్ కు మారాలని తన వద్దకు ఫిజికల్ గా వచ్చే ఏ ఫైలు ఆమోదించబడదని స్పష్టం చేశారు.అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**చింతపల్లి, జూన్ 29(సింగిడి):** మండలంలోని మోదుగుల మల్లేపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం, సంఘ భవన నిర్మాణానికి సోమవారం ఆ గ్రామ సర్పంచ్ ముద్దం మల్లేష్ పాలకవర్గ సభ్యులతో కలిసి భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముద్దం మల్లేష్ మాట్లాడుతూ, నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రజలకు మరింత వేగంగా అందుతాయని తెలిపారు. గ్రామ పరిపాలన మరింత సమర్థవంతంగా సాగడంతో పాటు ప్రజలకు అవసరమైన సేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అధికారులు, గ్రామ పాలకవర్గం ప్రజలకు



ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడిగ సైదులు, ఐతపాక జంగయ్య, మద్దెల మహేష్, మాజీ సర్పంచ్ ముద్దం కృష్ణయ్య, గండేటి వెంకటయ్య, గడియ యాదయ్య ,చండూరు అబ్బయ్య, నల్లగంతుల మల్లేష్, బోయపల్లి పర్వతాలు, గ్రామ కార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

**దమ్మపేట, జూన్ 29(సింగిడి):** కడుపు నొప్పి తాళలేక వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం మొద్దులగూడెం గ్రామానికి చెందిన కోట కేశవరావు (50)తండ్రి రామయ్య గ్రామపంచాయతీ వర్కర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు ఈ క్రమంలో గత రెండు సంవత్సరాల నుండి తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ ఇటీవల ఓ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న ఫలితం లేకపోవడంతో మనస్థాపం చెంది ఆదివారం రాత్రి సమయంలో పురుగుల మందు సేవించాడు, గమనించి కుటుంబ సభ్యులు సత్తుపల్లి హాస్పిటల్ కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు. అతని కుమారుడు కోటా మురళి ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ కుమార్ తెలిపారు.

# పెబ్బేరు మున్సిపాలిటీకి నూతన కమిషనర్ బాధ్యతల స్వీకరణ



**పెబ్బేరు, జూన్ 29 (సింగిడి):** పెబ్బేరు మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా గణేష్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కమిషనర్ గణేష్ మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సహకారంతో పెబ్బేరును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని కమిషనర్ గణేష్ పేర్కొన్నారు.

# భూ తగాదాలను కోర్టుల ద్వారానే పరిష్కరించుకోవాలి

## • జిల్లా ఎస్పీ సునీత రెడ్డి విజ్ఞప్తి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 29 (సింగిడి):** భూ తగాదాలను కోర్టుల ద్వారానే పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ డి.సునీత రెడ్డి విజ్ఞప్తి చేశారు. వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 22 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ డి.సునిత రెడ్డికి ఫిర్యాదులు అందించారు.ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై ఎస్పీ వెంటనే స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని



బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు చట్టబద్ధమైన పరిష్కారం చూపించడం పోలీసు శాఖ బాధ్యత అని, ముఖ్యంగా భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా సివిల్ స్వభావం కలిగి ఉంటాయని చెప్పారు. అలాంటి వివాదాలను సంబంధిత న్యాయస్థానాల ద్వారానే పరిష్కరించుకోవడం శాశ్వతమైన, చట్టబద్ధమైన మార్గమని అన్నారు. ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకూడదని, ఏవైనా వివాదాలు లేదా శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాలని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం, భద్రత, విశ్వాసం కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ అన్నారు. నేటి ప్రజావాణిలో మొత్తం 22 ఫిర్యాదులు వచ్చాయని, అందులో 16 భూతగాదాల ఫిర్యాదులు,1 భార్యభర్తల పిర్యాదు, 5 పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయని ఎస్పీ వివరించారు.

# సేవా నిబంధనలు, మెరుగైన పీఆర్సీ సాధనే లక్ష్యం

## పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కిరెడ్డి మహేందర్



**నల్లబెల్లి,జూన్ 29 (సింగిడి):** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే పీఆర్టీయూ టీఎస్ ప్రధాన లక్ష్యమని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి సహకారంతో సేవా నిబంధనల (సర్వీస్ రూల్స్) సాధనతో పాటు మెరుగైన పీఆర్సీ అమలుకు సంఘం కట్టుబడి పనిచేస్తోందని పీఆర్టీయూ టీఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కిరెడ్డి మహేందర్ అన్నారు. 2026 సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం పీఆర్టీయూ టీఎస్ నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నల్లబెల్లి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేందర్ మాట్లాడుతూ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ పోరాటం చేస్తోందన్నారు.ఉపాధ్యాయులకు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సేవా నిబంధనలను త్వరలోనే అమలు చేయించే దిశగా చర్యలు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. జూలై 15 నాటికి ప్రతి ఉపాధ్యాయుడికి ఉపయోగపడే విధంగా ఆమోదయోగ్యమైన హెల్త్ కార్డుల అమలు కోసం కృషి జరుగుతోందన్నారు. రానున్న మూడు నెలల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మెరుగైన పీఆర్సీ సాధించేందుకు పీఆర్టీయూ టీఎస్ అన్ని స్థాయిల్లో ఉద్యమాలు, చర్చలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు.కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులకు కనీస టైమ్ స్కేల్ అమలు చేయించడం సంఘం ప్రధాన డిమాండ్లలో ఒకటని పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేసి, రానున్న మూడు నెలల్లో సమస్యలనుపరిష్కరిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదుతో సంఘం మరింత బలోపేతం అవుతుందని,ఉపాధ్యాయుల హక్కుల సాధనలో ప్రతి ఉపాధ్యాయుడు భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ నల్లబెల్లి మండల శాఖ అధ్యక్షుడు ఉడుత రాజేందర్, ప్రధాన కార్యదర్శి బానోతు కృష్ణ, రాష్ట్ర బాధ్యులు డి. శ్రీధర్ బాబు, రవీందర్, లాక్య నాయక్, ఉపాధ్యాయులు రవికుమార్, హరిచంద్ర, సీఆర్పీ రవితో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు



## కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సిఎం రేవంత్
## ప్రియాంకను కలిసి బిల్లును ఓడించినందుకు అభినందనలు

**న్యూఢిల్లీ,:** కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రం ఏర్పాటుకు విన్నవించారు. ఆటో, రక్షణ రంగాల ఉత్పత్తులు, రోబోటిక్స్ తయారీకి ప్రత్యేక పార్కుల కోసం ప్రతిపాదించారు ముఖ్యమంత్రి. 2034 నాటికి హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కేంద్రం సహకారం కోరారు. ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా జాతీయ స్థాయి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కుమార స్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు. 'దక్షిణాది రాష్ట్రాలను ఏకీకృతం చేయడంలో నా కృషిని ప్రియాంక గాంధీ అభినందించారు' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

Editorial

# ఎడిటోరియల్

## విపక్షాల ఐక్యతను బలోపేతం చేసిన మోడీ !

ప్రజాస్వామ్యంలో నిరంకుశం చేస్తామంటే కుదరదు. ప్రతి విషయంలోనూ అలాగే వ్యవహరిస్తున్న మోడీ, ఇప్పుడు 131వ రాజ్యాంగ సవరణ విష యంలోనూ అలాగే చేసారు. మహిళా బిల్లు సందర్భంగా సరిగ్గా అదే జరి గింది. బిజెపి నిరంకుశ విధానంపై ఓరకంగా తిరుగుబాటుగానే భావిం చాలి. అలాగే విపక్షాలను ఐక్యం చేసిన ఘనత కూడా మోడీదనే చెప్పాలి. వారి ఓటు చెక్కుచెదరకుండా వేయగలిగారు. అలాగే వారంతా ఒక్కటిగా నిలబడేలా చేశారు. ఇది భవిష్యత్ రాజకీయాలకు కీలక మలుపుగా భావిం చాలి. అందుకే 131వ రాజ్యాంగ సవరణ వీగిపోయింది. ఇకపోతే మహిళా బిల్లు వేరు..డీ లిమిటేషన్ వేరు. 2023లోనే దీనిని ఆమోదించి, 2029 నుంచి అమల్లోకి తీసుకుని వస్తామని గతంలోనే చెప్పారు. అనూహ్యంగా ఇప్పుడు రెండూ కలగలిపి తీసుకుని రావడం ద్వారా బిజెపికి శృంగభంగం తప్పలేదు. నిజానికి ఈ బిల్లులను తీసుకుని వచ్చే ముందు అఖిలపక్షంలో చర్చించలేదు. విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోలేదు. సొంతపార్టీలో చర్చించలేదు. ఎన్‌డిఎ పక్షాలతోనూ చర్చించలేదు. బహుశా మోడీ, అమిత్ షాలు మాత్రమే చర్చించుకుని ఈ సవరణ బిల్లుకు యత్నించి ఉంటారు. బహుశా వారు ఇలాంటి పరిణామం ఎదురవుతుందని కూడా ఊహించ ఉంటారు. దీనిని ఆసరాగా చేసుకుని విపక్షాలను ఎండగట్టాలన్న ఉద్దేశం కూడా ఇందులో దాగి ఉంటుంది. అయితే విపక్షాల ఐక్యత ఇప్పుడు మోడీకి సవాల్ కానుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ కోల్పో యింది. కేవలం ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో ప్రభుత్వం కొనసా గుతోంది. కనీసం ఎన్‌డిఎ పక్షాలతో అయినా మోడీ సమ గ్రంగా చర్చించి ఉంటారని అనుకోవడానికి లేదు. ఒకప్పుడు బిజెపిలో మేధావి వర్గం ఉండేది. ఏదైనా సమస్యను ముందు పార్టీలో మేధావి వర్గంతో చర్చించేవారు. ఎత్తులు వేసేవారు. కానీ మోడీ వచ్చాక పెద్దలను దూరం పెట్టారు. ఇప్పుడు పెద్దా, చిన్నా అంతా ఆయనే. అందుకే మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ తీసుకుని రావాలన్న ఎత్తుగడలను ప్రతిపక్షాలు ఉమ్మడి గా చిత్తుచేశాయి. మహిళా బిల్లును ఉన్నపళంగా అమలు చేయడానికి విపక్షాలు సిద్ధంగా ఉన్నాయి. కానీ మోడీ ఎందుకనో అలా చేయకుండా మెలికి పెట్టారు. డీలిమిటేషన్ వల్ల కూడా సభ్యుల సంఖ్య పెరిగితే కూడా నష్టమే. 542 స్థానాలు ఉన్న లోక్‌సభ 600 వరకు పెరిగితే ఫర్వాలేదు. కానీ 816 లేదా 850కి పెంచాలన్న తీరు మాత్రం ఆమోదించదగ్గది కాదు. రాజకీయంగా పదవులు పెరిగితే దేశానికి నష్టమే తప్ప లాభం లేదు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిజెపి వ్యవహరించిన తీరు, దానిని తరిస్కరించిన వైనం బిజెపికి గుణపాఠం కావాలి. ఇప్పటికైనా మేల్కొని ప్రజాస్వామ్య బద్ధంగా పాలన చేయకుంటే విపక్షాలు మరింత ఐక్యం అవుతాయని నిరూపించాయి. ఇప్పటికే సర్ ప్రక్రియ సెగరేపుతోంది. ఇప్పుడు 131 సవరణ తోడయ్యింది. ప్రజలు ఎప్పుడూ బిజెపి వెంటే ఉం టారని అనుకోవడానికి లేదు. తాజా 131 సవరణ ప్రతిపాదన దక్షిణాదిలో కూడా తీవ్ర చర్చకు దారితీసింది. తమకున్న అధికారం పోతోఉందని, తమ ప్రాతినిధ్యానికి విలువ ఉండదన్న భావనలో ఇక్కడి నేతలు వచ్చారు. అందుకే దక్షిణాది నేతలు కేంద్ర ప్రభుత్వం హడావిడిగా తెచ్చిన నియోజక వర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. మోదీ సర్కా రుకు ఓటమి రుచి చూపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముందు పెట్టి.. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవాలన్న కేంద్ర ఎత్తుగడను లోక్‌సభలో శుక్రవారం మూకుమ్మడిగా తిప్పికొట్టడం వెనక ఈ ఐక్యత స్పష్టంగా కనిపించింది. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు సభలో వీగిపోయేలా చేయటంలో దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు కూడా కీలకపాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలు మినహా తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలోని ఎన్డీయే యేతర పార్టీల ఎంపీలంతా ఈ బిల్లును మరో ఆలోచనకు తావులేకుండా తిరస్కరించారు. తమిళనాడుకు చెందిన 38మంది, కేరళలోని 20 మంది, తెలంగాణలోని 9మంది, కర్ణాటకలోని 9మంది ఎన్డీయే యేతర ఎంపీలు డీలిమిటేషన్ బిల్లును అడ్డుకోవటంలో కీలకపాత్ర పోషించారు. డీలిమిటేషన్ బిల్లును బహిరంగా తగులబెట్టి తమ నిరసన ఏ స్థాయిలో ఉంటుందో చూడాలని కేంద్రాన్ని తమిళనాడు సిఎం స్టాలిన్ సవాల్ చేశారు. పార్లమెంటులోనూ తమిళనాడు ఎంపీలు నల్ల దుస్తులు ధరించి బిల్లుకు వ్యతిరేకంగా బలంగా పోరాటం చేశారు. కొత్తగా జనాభా లెక్కలను సేకరించకుండానే మోదీ సర్కారు ఏకపక్షంగా, హడా విడిగా డీలిమిటేషన్‌కు పూనుకోవటంపై అందరిలోనూ అనుమానాలు బల పడ్డాయి. కేంద్రం దక్షిణాదికి ద్రోహం చేస్తోందని ఎలుగెత్తారు. తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకుండానే భవిష్యత్తులో ఉత్తరాది బలంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరిగేలా దక్షిణాది ప్రాతినిధ్యంతో పనిలేకుండా చేయటమే మోదీ సర్కారు అసలు లక్ష్యమని విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని బలహీనపర్చి, దేశ ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని కమ్యూనిస్టు పార్టీలు కూడా పోరాటం చేశాయి. అందుకే కసిగా ఉన్న స్టాలిన్ 'ఢిల్లీని తమిళనాడు ఓడించింది' అని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు బిజెపి పునరాలోచన చేయాలి. పెద్దలను, మేధావులను గౌరవించడం అలవాటు చేసుకవాలి. కీలకమైన ఇలాంటి సవరణల సందర్భంలో విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. డీలిమిటేషన్ కూడా లిమిట్ దాటకుండా సీట్లను కుదించాలి. అందరి ఆమోదంతో మళ్లీ బిల్లును ప్రవేశ పెట్టడం ద్వారా ముందుగా మహిళా బిల్లుకు ఆమోదం దక్కేలా చూడాలి. అప్పుడే పోయిన పరువు కొంతయినా దక్కుతుంది. అంతే తప్ప మహిళా బిల్లును వ్యతిరేకించారన్న ప్రచారం ఫలితం ఇవ్వదని గుర్తించాలి.

### దేశంలో స్త్రీలు.. స్త్రీల సాధికారికత...
# చట్టసభలో మహిళా బిల్లు

వైదికయుగం తొలిదశలో క్రీస్తుపూర్వం 2000 నుండి క్రీస్తుపూర్వం 1000 భారతీయ స్త్రీలు ఉన్నతమైన అంతస్తులు కలిగి ఉండేవారని చారిత్రక అధ్యయనాలు పౌరాణిక సాహిత్యం తెలియజేస్తున్నాయి. వైదిక స్త్రీల పరిస్థితులు ముఖ్యంగా వైదిక అధ్యయనం చేయడం మతపరమైన అంతస్తు ఉన్నతంగా ఉండేది. ఋగ్వేద కాలంలో స్త్రీలు పురుషులు సమాన అంతస్తులు కలిగి ఉండేవారు. ఈ కాలంలో వివాహం తప్పనిసరి కాదు కేవలం సామాజిక మతపరమైన విధి. అయితే పురాణ ఇతిహాస వివాదాలతో స్త్రీల అంతస్తులు దిగజారిపో యింది. ఈ యుగంలో స్త్రీపురుషులను సమానంగా చూడలేదు. వైదిక విజ్ఞానం స్త్రీలకు అందుబాటులో లేకుండా పోయింది. మత సంస్కారాలలో స్త్రీలు మూ గగా ఉండే భాగస్వాములైనారు. ప్రాచీన న్యాయకో విదులైన మనవు పురుషుల ఔన్నత్యాన్ని ప్రతిష్టించాడు. స్త్రీలు వేదా అధ్యయనం చేయడానికి అనర్హులుగా ప్రకటించారు. ఈయుగంలో బహు భార్య తత్వం బాల్య వివాహాలు ప్రబలినాయి. అయితే సీతా సతి అనసూ య సావిత్రి దమయంతి లాంటి ఆదర్శప్రాయమైన స్త్రీలకు గౌరవం లభించింది. బౌద్ధ జైనమతాలు తొలత స్త్రీల పట్ల ఉదాసీనత చూపించాయి. బుద్ధ భగవా నులు తనమతంలోకి స్త్రీలనుచేర్చుకోవడం పట్ల సుము ఖంగా మొదట్లో ఉండలేదు. తర్వాత కాలంలో స్త్రీలు కూడా బౌద్ధ జైన మతాల్లో ప్రధానంగా పాల్గొన్నారు.

**స్త్రీలపాత్ర:** కాలం గడిచే కొద్దీ భారత దేశంలో స్త్రీల అంతస్తు క్షితిగతులు క్షీణించి పోయాయి. 15వ శతాబ్ది నాటికి పరిస్థితులలో కొంత మార్పు వచ్చింది. భారతీయ సమాజం మొత్తంలో పునరజీవనం కోసం ప్రయత్నాలు కొనసాగాయి. దీనితో స్త్రీల అంతస్తులు కూడాకొంత మార్పు ఏర్పడింది. భక్తి ఉద్యమం పాత్రనుఈసందర్భంగా ప్రస్తావించాలి భక్తి ఉద్య మకారులు స్త్రీ పురుషుల సమానత్వాన్ని స్త్రీలకు పురుషులతో సమాన అవకాశాన్ని కల్పించడానికి తమ తమ రచనలు కార్యక్రమంలో ప్రచారం చేశారు. పరిపాలన రంగంలో కూడా స్త్రీలు విజయవంతంగా పాల్గొన్నారు. కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించిన రుద్రమదేవి గురించి మార్కోపోలో పేర్కొన్నాడు. ఆమె కాకుండా రజియా బేగం, నూర్జహాన్, మహిరణిసాగా, చాంద్ బీబీ, తారాబాయి, ఆలియా భాయ్కర్ లాంటి స్త్రీలు రాజ్యాలేరారు. ఆ కాలంనాటి ప్రసిద్ధిగాంచిన వనితలలో జహనారా, రోషనారా, జీవున్నిసా, జిజియా బాయ్ లాంటి



వారిని భారతీయ స్త్రీలకు తూరూపు తునకలుగా పేర్కొనవచ్చు.

**ఉమెన్ ఎంపవర్మెంట్:** ఎంపవర్‌మెంట్ అంటే హక్కులను పొందడం. మూర్తి మత్వం అభివృద్ధి స్వయంగా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియ చట్టం ముందు సమా నత్వం. లేకపోతే ఏ సమాజంలో అయినా సాధికా రికత ఒక మిధ్య గానే నిలిచిపోతుంది. దేశాభివృద్ధికి స్త్రీల సమానత్వం ఒక మౌలిక అవసరం. స్త్రీల అం తస్తు దేశ ప్రజాస్వామీ కథను మానవ హక్కులను పాటించడానికి ఒకసూచిక. దేశ జనాభాలో సగభాగం స్త్రీలే కానీ అక్షరాస్య రేటు శ్రామిక శక్తి సహ బాగితా రేటు ఆదాయం లాంటి అంశాల్లో పురుషులతో పోలి స్తే ఎంతో వెనుకబడి ఉన్నారు. స్త్రీల సాధికారికత ప్రక్రియలో వ్యక్తిగత ధైర్యం ఆత్మవిశ్వాసం ఆత్మ మర్యా ద తమను రక్షించుకోగలిగే ధైర్యం ఆర్థిక స్వాతంత్రం సామాజిక రాజకీయ సహాబాగిత వంటి అంశాలు ఇమిడి ఉంటాయి . భారత ప్రభుత్వం స్త్రీల సాధికారి కత సామాజిక ఆర్థిక పురోగ అభివృద్ధి కోసం వివిధ పథకాలను అమలుపరుస్తుంది. ఈ పథకాలను గురించి విశ్లేషించడానికి ముందు భారతదేశంలో స్త్రీల అంతస్తులు తెలుసుకోవడం ముఖ్యం.

**చట్ట సభలో మహిళల అడుగులు:** భారతదేశ జనా భాలో సగంఆకాశంలో సగంఅని మహిళల పట్ల నినా దాలు మారు మోగుతున్నాయి కానీపురుషులతో పాటు సమాన అభివృద్ధిలో మహిళలు వెనుకబడి ఉన్నారు. మహిళా సంక్షేమం పట్ల రాజకీయ పార్టీల మాటలు కోటలు దాటుతున్నాయి. రాజకీయ అధికారానికి మహి ళలను చిన్నచూపు చూస్తున్నారు. భారత దేశంలోని ప్రతి పార్టీ లకు మహిళల పట్లద్వంద వైఖరి మహి ళలకు శాపంగా మారాయి. రాజకీయ అధికారంలో స్త్రీలకు సమాన వాటా ఇవ్వడం కోసం మహిళా రిజర్వే షన్ చట్టంతో పరిపాలనకు న్యాయ బద్ధత చేకూరు తుంది. విధాన రచనలో ప్రజాహిత కార్యక్రమాల అమలులో నాణ్యత పెరుగుతుంది. గడిచిన 78 సంవ త్సరాల స్వతంత్ర భారత్‌లో కొన్ని రాజకీయ కుటుం బాలకు సంపన్న వర్గాలకే నాయకత్వ అవకాశాలు పరిమితమయ్యేవి. అలా కాకుండా విభిన్న నేపథ్యానికి చెందిన సమర్థులకు బాధ్యతాయుతమైన స్థానంలో కి ఎదిగి వచ్చేందుకు వీలు కల్పించాలి. అందుకు రిజ ర్వేషన్ల ద్వారా మహిళ సాధికారిక సాధనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించే పార్టీలు ప్రజాస్వా మ్యస్ఫూర్తితో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రజాస్వానిక స్ఫూర్తితో వ్యవహరించి మహిళా సాధికార తపట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. చట్టసభల్లో రిజర్వేషన్‌తో మహిళ కోటలో సీటుతోపాటు సీటు వెనుక ఉన్న అధికారం రావాలి. భర్త తండ్రి చెప్పినట్లు ఆడే మహిళలు కాకుం డా తన గొంతు వినిపించే బాధ్యత పెరగాలి. వార సత్వ రాజకీయాల వెలుగులో కాకుండా సామాన్య మహిళలకు సభలో చోటు దక్కాలి. రాజకీయ చైతన్యం ప్రతి గడపకు చేరాలి. ముసుగులో ఉన్న నాయకత్వం బయటకు రావాలి. మహిళ రిజర్వేషన్లు అంటే కేవలం అవకాశాం కాదు. అది ఒక సామాజిక విప్లవంగా మారాలి. సమస్యల సంద్రంలో ఉన్న మహిళలకు చట్టసభలే ధైర్యాన్ని ఇచ్చే వేదికలు కావాలి. శ్రమ జీవుల ఆడబిడ్డలు చట్ట సభల్లో అడుగు పెట్టాలి. జనా భా లెక్కల ప్రాతిపదికన వాటా తేలాలి . మార్పు సమ సమాజ మార్పునకు వేదికగా సాగాలి. పాలనలో బహుజన మహిళ ప్రాతినిధ్యం పెరగాలి. కోటాలో ఉపకోట చేరినప్పుడే మహిళ రిజర్వేషన్ పరిపూర్ణం. అప్పుడే ప్రజాస్వామ్యం సంపూర్ణం.

**మహిళా బిల్లు:** చట్టసభలో మహిళా బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా ముద్రపడింది. ఇకనైనా పాలకులు, రాజకీయ నాయకులు, అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలు పక్కన పెట్టి మహిళ రిజర్వే షన్ బిల్లును బేజషాలకు పోకుండా బిల్లును వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఆమోదిస్తే భారతదేశ నారీ లోకం శాంతిస్తుంది. అప్పుడే చట్టసభల్లో మహిళల అడుగు భారతదేశ మానవ అభివృద్ధికి ముందడుగు అవుతుందనడంలో సందేహం లేదు.

**పందిరి శ్రీనివాసులు. ఎంఏ (జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజే (జర్నలిజం) పీజీ డీసీజే (జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ.**



# బాల గేయ సాహిత్య ఆద్యులు గిడుగు సీతాపతి

బాల సాహిత్యరచయితల్లో ప్రథముడిగా, ప్రముఖుడి గా భావించ బడతారు గిడుగు వెంకట సీతాపతి.
1800 సంవత్సరానికి పూర్వం బాల సాహిత్యమనేది ఎక్కువగా కనిపించేది కాదు. ఉన్నా అది లిఖితం కానిదే. జానపద సాహిత్యంలో అంతర్భాగమై ఉండేది. 1819లో పిల్లల కోసం విక్రమార్కుని కథలు పుస్తకం అచ్చయ్యింది. ఆనాటి నుంచి బాలసాహిత్యం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన సాహిత్యంగా వచ్చింది. 20వ శతాబ్ది ప్రారంభంలో అధునిక తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలు ఆంగ్ల భాషా సాహిత్య ప్రభావ కారణంగా పరిణమించినట్లే బాలసాహిత్య ప్రక్రియ కూడా ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల వచ్చింది. పిల్లలు చదివి అర్థం చేసుకో గల సాహిత్యం ఈ వికాస దశలోనే వెలువడింది. బాల సాహిత్యంతో గిడుగు వెంకట సీతాపతికి విడదీయ రాని సంబంధం ఉంది.



సీతాపతి 1885వ సంవత్సరం జనవరి28 వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తెలుగు వ్యావహారిక భాషోద్యమసారధి అయిన గిడుగు వెంకటరామ మూర్తి దంపతులకు జన్మించారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో చరిత్రలో పట్టభద్రులై కొంతకాలం పర్లాకిమిడిలో చరిత్ర ఉపన్యాసకులుగా పని చేశారు. వ్యావహారిక భాషోద్యమం లోను, సవర భాషోద్ధరణ లోను తండ్రికి కుడిభుజంగా నిలిచి విశేషానుభవం గడించారు. రైతుబిడ్డ, స్వర్గసీమ, పల్నాటి యుద్ధం, భక్తిమాల వంటి కొన్ని చలనచిత్రాల్లోను మరియు కొన్ని నాటకాల్లోను నటించారు. మాగంటి బాపినీడు సంపాదకత్వంలో వెలువడిన ఆంధ్ర సర్వస్వానికి అనేక వ్యాసాలు రాశారు. తెలుగులో భాషాసమితి ఏర్పడినప్పుడు తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ప్రధాన సంపాదకుడిగా నియమితులయ్యారు. చరిత్ర – రాజనీతి శాస్త్ర సంపుట సంపాదక వర్గంలో ప్రముఖ పాత్ర పోషించారు. సూర్యరాయాంధ్ర నిఘంటువు చివరి దశలో ఆయన సంపాదకత్వం వహించారు. ఆయన రచనల్లో ముఖ్యమైనవి భారతీ శతకం, సరస్వతీ విలాసం, కొద్దిమొర్ర కువలయావళీ నాటిక మొదలై నవి. బైబిల్ మూడు సువార్తల్ని సవర భాషలోకి అనువదించారు. కేంద్ర సాహిత్య అకాడమీ వారి అభ్యర్థనపై తెలుగు సాహిత్య చరిత్రను ఇంగ్లీషులోకి అనువదించారు. '' తెలుగులో చంధోరీతులు' అనే గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి పురస్కారం లభించింది. ఆయనను ఆంధ్రవిశ్వకళా పరిషత్ కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. గిడుగు ఇంగ్లీషు రచనల్లోని విశిష్టతను గుర్తించి వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ అకాడమీ డి.లిట్ ప్రదానం చేసింది.
సీతాపతి రాసిన రచనలన్నీ ఒక ఎత్తు కాగా, బాలల కోసం సృష్టించిన సాహిత్యం మరొక ఎత్తు. ఈయన చిలకమ్మ పెళ్లి, ఎలుకా – పిల్లి, రైలుబండి, ఈగా–సాలీడు మొదలైన రచనలు 1907–1909 మధ్యకాలంలో 'వివేకవతి' పత్రికలో ప్రచురిత మయ్యాయి. ఆనాడు బాలగేయాలకు అసలు ఆదరణే వుండేది కాదు. రాతలు కాకుండా పిల్లలు మెచ్చేవి చిరకాలం మనసులో నిలిచే కథలు, కబుర్లు తేలిక భాషలో చెప్పాలనేవారు సీతాపతి. తర్వాత 1940 సంవత్సరంలో సీతాపతి ''భారతి' సాహిత్య మాస పత్రికకు సంపాదకులై నప్పుడు బాలలకోసం ఉపయుక్త రచనలు చేయమని కవులకు, రచయితలకు ప్రబోధించారు.
పల్నాటి యుద్ధం(1947), భక్తి మాల(1941), రైతు బిడ్డ(1939), పంతులమ్మ(1943), మాలపిల్ల (1938) తదితర తెలుగు సినిమాలలో నటించారు. ఆయన ఏప్రిల్ 19, 1969లో హైదరాబాదులో తుది శ్వాస విడిచారు.

**–రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్.... 9440595494**

# కులాలు మాయం.. కుట్రలు సాకారం!

### మండలాల వారీగా జనాభా లెక్కల్లో పాలకుల హస్తం!
### సర్వేలు ఎవరి కోసం? ఆధిపత్య వర్గాల కోసం అంకెల గారడీ.. అట్టడుగు వర్గాలకు బడ్జెట్ కోత!

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం నిర్వహించే గణాంకాలు లేదా సర్వేలు అనేవి ఆయా సామాజిక వర్గాల సమగ్ర అభివృద్ధికి దిక్సూచిలా ఉండాలి. ఎవరికి ఎంత వాటా దక్కాలి, ఏ ప్రాంతానికి ఎన్ని నిధులు కేటాయించాలి, ఏ వర్గానికి రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి అనే కీలక నిర్ణయాలకు ఈ లెక్కలే ప్రాధాన్యత వహిస్తాయి. కానీ, దురదృష్టవశాత్తు నేడు రాష్ట్రంలో జరుగుతున్న జనాభా గణనలు, కుల సర్వేలు సామాజిక న్యాయం కోసం కాకుండా, అధికారంలో ఉన్న వర్గాల ఆధిపత్యాన్ని శాశ్వతం చేయడం కోసం ఆడుతున్న కుటిల నాటకాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా ప్రభు త్వంల మంత్రులుగా చలామణి అవుతున్న వారు తమ సామాజిక వర్గాల జనాభాను రికార్డుల్లో కావాలని ఎక్కువగా చూపిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇది కేవలం సాంకేతిక లోపమా లేక ఒక పథకం ప్రకారం జరుగుతున్న సామాజిక కుట్రనా? అనే ప్రశ్నలు నేడు ప్రతి అణ గారిన సామాజిక వర్గం నుంచి వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో వేల సంఖ్య లో ఉన్న ప్రజలను కాగితం మీద మాయం చేస్తూ, లేని జనాభాను ఉన్న ట్లుగా సృష్టించడం ద్వారా సామాజిక సమతుల్యతను దెబ్బతీస్తున్నారు. పారదర్శకత లేని ఈ సర్వేలు అట్టడుగు వర్గాల గొంతు నొక్కడానికే ఉపయోగపడుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం మరియు సర్వే సిబ్బంది మంత్రుల కనుసన్నల్లో పనిచేస్తూ వాస్తవాలను సమాధి చేస్తున్నారు. జనాభా ఉన్న కులాలు మాయమైపోవడం, జనాభా లేని వర్గాలు రికార్డుల్లో పెరిగిపోవడం వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటో పాలకులు చెప్పాల్సిన అవసరం ఉంది. రాజకీయ స్వార్థం కోసం అస్తిత్వ పోరాటాలను అణచివేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. ఏ మండలంలో ఏ కులం వారు ఎంత ఉన్నారో అధికారికంగా వివరాలు అడిగితే ప్రభుత్వం ఎందుకు దాటవేస్తోంది? అంటే, గణాంకాలు బయటపెడితే తమ బండారం బయటప డుతుందనే భయం పాలకులను వెంటాడుతోంది. జనాభా ప్రాతిపదికన దక్కాల్సిన అధికారాన్ని, నిధులను దొడ్డిదారిన దోచుకుంటున్న ఈ ధోరణి సామాజిక ద్రోహానికి పరాకాష్ట. ప్రభుత్వ సర్వేలు పక్షపాత రహితంగా జరగ నప్పుడు, అవి ప్రజల విశ్వాసాన్ని కోల్పోతాయి. ఈ అంకెల విషవలయం వల్ల భవిష్యత్ తరాలకు తీరని అన్యాయం జరుగుతోంది. మంత్రులు తమ హోదాను వాడుకుని వ్యవస్థలను మేనేజ్ చేయడం సిగ్గుచేటు. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు, ప్రభుత్వ నివేదికలకు పొంతన లేకపోవడం పాలకుల కుట్రలను స్పష్టం చేస్తోంది. ప్రజాధనంతో నిర్వహించే సర్వేలు కేవలం పాలకుల రాజకీయ లబ్ధి కోసం వాడటం ఎంతవరకు సమంజసం? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

**మంత్రి పదవుల అండతో అంకెల గారడీ**
ప్రస్తుత పాలకుల తీరు చూస్తుంటే "అధికారం మాది.. లెక్కలు మావే" అన్న చందంగా ఉంది. మంత్రులు తమ ఇలాకాలో సర్వే సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి మరీ అంకెలను తారుమారు చేస్తున్నారు. ఒక మండలంలో లేదా జిల్లాలో తమ సామాజిక వర్గం జనాభా వాస్తవానికి తక్కువగా ఉన్నప్పటికీ, వారు రాజకీయంగా బలంగా ఉన్నారనే భ్రమను కల్పించడానికి జనాభాను పెంచి చూపుతున్నారు. ఇలా జనాభా పెరగడం వెనుక స్పష్టమైన రాజకీయ వ్యూహం ఉంది. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు తమ వర్గానికి ఎక్కువ సీట్లు దక్కించుకోవడం, బడ్జెట్ కేటాయింపుల్లో తమ కులపోళ్లకే ఎక్కువ వాటా మళ్లించుకోవడం ఈ కుట్రలోని ప్రధాన ఉద్దేశ్యం. అధికారం శాశ్వతం చేసుకోవడం కోసం లేని జనాభాను కాగితం మీద సృష్టించడం ప్రజాతీర్పును అవమానించడమే.

**నాయక పోడు తెగ ఉనికిపై గొడ్డలిపెట్టు**
ఈ అంకెల గారడీకి నిలువెత్తు సాక్ష్యం 'నాయక పోడు' తెగ పరిస్థితి. రాష్ట్రంలోని దాదాపు 8 జిల్లాల్లో, ప్రతి మండలంలోనూ ఈ తెగ జనాభా విస్తరించి ఉన్నప్పటికీ, ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం వారి ఉనికి నామమా త్రంగానే కనిపిస్తోంది. గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు, అధికారులు నిద్రపోతున్నారా లేక రెవెన్యూ యంత్రాంగం ఉద్దేశపూర్వకంగానే వీరిని విస్మరిస్తోందా? క్షేత్రస్థాయిలో వేల సంఖ్యలో ఉన్న నాయక పోడులను సాధారణ వర్గాల్లో కలపడం ద్వారా లేదా అసలు లెక్కల్లోకి తీసుకోకపోవడం ద్వారా వారి అస్తిత్వాన్ని ప్రభుత్వం ఖూనీ చేస్తోంది. ముదిరాజ్, మున్నూరు కాపు, గౌడ వంటి అత్యధిక జనాభా కలిగిన కులాల పరిస్థితి కూడా ఇదే. గ్రామాల్లో గడప గడపకూ తిరిగితే వారి జనాభా ఎంత ఉందో అర్థమవు తుంది, కానీ ప్రభుత్వ రిపోర్టులువచ్చేసరికి ఈకులాలసంఖ్య ఆవిరైపోతోంది.

**1981 నాటి లెక్కలు - పాలకుల వైఫల్యాలు**
1981 సర్వేను ప్రామాణికంగా తీసుకుంటే, అప్పట్లో ఉన్న ఎస్టీ తెగలు ఇప్పుడు అనూహ్యంగా తగ్గిపోవడం పాలకుల అసమర్థతకు నిదర్శనం. సామాజికంగా ఎదగాల్సిన తెగలు రికార్డుల నుంచి మాయం కావడం వెనుక పాలకుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు, ఏ ప్రాతిపదికన కొన్ని అధికార వర్గాల జనాభా విపరీతంగా పెరిగిపోయింది? ఆ జనాభా ఎక్కడి నుంచి పుట్టుకొచ్చింది? కేవలం కాగితం మీద అంకెలు మార్చడం ద్వారా ఒక సామాజిక వర్గాన్ని బలవంతులుగా చూపించే ప్రయత్నం సాగుతోంది. ఇది కేవలం అంకెల తప్పు కాదు, సామాజిక సమతుల్యతను దెబ్బతీసే అక్షర దాడి. మంత్రులు తమ హోదాను వాడుకుని వ్యవస్థలను మేనేజ్ చేయడం అత్యంత గర్హనీయం.

**వ్యూహాత్మక నిర్లక్ష్యం - సామాజిక అన్యాయం**
ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కొన్ని కులాలను బలహీనపరిచేలా ఈ గణాం కాలను రూపొందిస్తోంది. జనాభా నిష్పత్తి ప్రకారం దక్కాల్సిన రిజర్వేషన్లు, విద్య మరియు ఉద్యోగ అవకాశాలు ఈ తప్పుడు లెక్కల వల్ల అణగారిన వర్గాలకు అందకుండా పోతున్నాయి. బడ్జెట్ కేటాయింపుల్లో కేవలం జనాభా ఎక్కువగా చూయించుకున్న వర్గాలకే పెద్దపీట వేస్తూ, అట్టడుగు వర్గాలకు నామమాత్రపు నిధులతో సరిపెడుతున్నారు. ఇది పాలకుల పక్షపాత వైఖరికి పరాకాష్ట.

**ప్రజలే బుద్ధి చెప్పాలి**
అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. అంకెలతో ఆడుకుంటూ జనాభాను మాయం చేస్తున్న పాలకుల తీరును సమాజం గమనిస్తూనే ఉంది. మం త్రుల హోదాలో ఉండి, సొంత సామాజిక వర్గ ప్రయోజనాల కోసం ప్రభుత్వ వ్యవస్థలను, సర్వేలను వాడుకోవడం సిగ్గుచేటు. నాయక పోడు వంటి తెగలను, వెనుకబడిన కులాలను లెక్కల నుంచి తొలగించి, ఆధిపత్య వర్గాలను మెజారిటీగా చూపే ఈ కుట్రను ప్రజలు తిప్పికొట్టాలి. వాస్తవ జనాభా లెక్కలు బయటకు రానంత వరకు, మండలాల వారీగా కుల గణనను పారదర్శకంగా నిర్వహించనంత వరకు ఈ ప్రభుత్వ సర్వేలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు. అణగారిన వర్గాల ఉనికిని కాగితాల మీద మాయం చేస్తున్న ఈ అరాచక పాలనకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలి. సామాజిక న్యాయం అనేది కేవలం నినాదాలకు పరిమితం కాకుండా, గణాంకాల్లోనూ ప్రతిబింబించాలి.

**–వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863**



ప్రభాతవర సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం 30-6-2026

# జగిత్యాల సభకు విస్తృత ఏర్పాట్లు

## కరీంనగర్‌లో గంగుల కమలాకర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం



**కరీంనగర్, (సింగిడి):** : ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో, సభను విజయవంతం చేయడానికి కరీంనగర్‌లో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధ్యక్షతన నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం జరిగింది. సభకు గ్రామాలు, పట్టణాల నుండి ఎంతమంది పాల్గొననున్నారనే అంశంపై సమగ్రంగా చర్చించారు. అలాగే రవాణా, భోజన సదుపాయాల ఏర్పాటుపై నాయకులకు మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ, కేసీఆర్ జగిత్యాలకు రానున్న నేపథ్యంలో పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలి రావడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల శాఖ అధ్యక్షులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు అవసరం

## డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి: అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సూచనలు



**కరీంనగర్, (సింగిడి):** రోడ్డు ప్రమాదాలను తగ్గించేం దుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీవాకడే పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ, రోడ్డుభద్రతా నిబంధనలు పాటించకపో వడం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. డ్రైవర్లు తప్పని సరిగా కంటి,శారీరక పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గడువు ముగిసిన వాహనాలు రోడ్లపై నడవకుండా చర్యలు తీసుకోవాలని రవాణాశాఖ అధికారు లను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా నిరోధించేందుకు తరచుగా తని ఖీలు నిర్వహించాలని పోలీసులకు సూచించారు. వాహనదారులు హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ప్రమా దం జరిగిన వెంటనే 'సువర్ణ సమ యం'లో బాధితులను ఆసు పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ రాజు మాట్లాడుతూ, దేశంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సురక్షిత ప్రయాణం కోసం ప్రజలు ఆర్టీసీ బస్సు లను వినియోగించాలని సూచించారు. రవాణా శాఖ ఉప కమి షనర్ పెద్దింటి పురుషోత్తం మాట్లాడుతూ, అతివేగం, అజాగ్రత్త, నిద్రలేమి, మైనర్లు వాహనాలు నడపడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ హృదయ పునరుద్ధరణ విధానం (సీపీఆర్), ప్రాథమిక చికిత్సపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆర్టీసీ సిబ్బంది పదాల రాహుల్ మాట్లాడుతూ, ప్రమాద బాధితుల చికిత్స కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'రహవీర్' పథకాన్ని అమలు చేస్తున్నాయని తెలిపారు. ఈ పథకం కింద అర్హ ఆసుపత్రుల్లో రూ. లక్షన్నర వరకు వైద్య సహాయం అందించబడుతుందని, బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి రూ. 25 వేల ప్రోత్సాహకం ఇస్తారని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు రోడ్డు భద్రతపై నాటిక ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అనంతరం అందరితోరోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. వైద్యులు సీపీఆర్ విధానాన్ని ప్రదర్శించారు. ప్రమాదరహి తంగా వాహనాలు నడిపిన ఆర్టీసీ,లారీ, ప్రైవేటు డ్రైవర్లను సన్మా నించారు. కార్యక్రమంలో డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్డీవో మహే శ్వర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ గంద్ర శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ వినోద్ స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేతా రెడ్డి, రోడ్డు రవాణా శాఖ,వైద్య,ఆర్అండ్బి అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ రోగులకు తీరనున్న కష్టాలు

**జమ్మికుంట కమలాపూర్ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు**

**ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం**

**హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్..**



**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట,కమలాపూర్ ఆసుపత్రు లకు డయాలసిస్ సెంటర్ లు ప్రభుత్వం మంజూరు చేయడంతో డయాలసిస్ పేషెంట్లకు తప్పిన తిప్పలు. గతంలో డయాలసిస్ కోసం హుజురాబాద్ కరీంనగర్ హన్మకొండకు వెళ్లాల్సి వచ్చేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ ప్రత్యేక చొరవతో డయాలసిస్ పేషంట్ల సమస్యను దృష్టిలో ఉంచుకొని జమ్మికుంట కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రులకు డయాలసిస్ సెంటర్లను మంజూరు చేయించడం అభినందనీ యమని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూపేదలకు వైద్యం అందించడంలో ముందుండే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళు తుందని ఇప్పటికే జమ్మికుంట(15), హుజురాబాద్ (15) ప్రభుత్వ ఆసుపత్రులకు కలిపి 30 లక్షలు కేటాయించగా,తాజాగా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట,కమలాపూర్ దవాఖానలో డయాలసిస్ సెంటర్ లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు వైద్య,ఆరోగ్య శాఖ నుండి అధికారిక ఉత్తర్వులు వెల్లడయ్యాయని ఇక్కడ డయాలసిస్ సెంటర్ లు కావాలని పేదలు డయాలసిస్ చేసుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బంది అవుతుందని రోగులు వొడితల ప్రణవ్ కు విన్నవించగా,దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఈ విషయమై పలుమార్లు దృష్టికి తీసుకుళ్ళగా, దానికి సానుకూ లంగా స్పందించిన మంత్రి దయా లసిస్ సెంటర్లు మంజూరు చేశారు.. దీనిపై హర్షం వ్యక్తం చేశారు ప్రణవ్. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు, జిల్లా మంత్రులు, ఇంచార్జి మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు అందించే వైద్య,విద్య విషయంలో ముందుంటా మని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన సర్పంచ్‌లు

## ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన..

## ఎంపీడీఓ హామీతో సజావుగా సాగిన సభ



**జమ్మికుంట,(సింగిడి):** జమ్మికుంట మండల కేంద్రంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"పై గురువారం కృషి విజ్ఞాన కేంద్రంలో ఎంపీడీఓ పద్మావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని సర్పంచులు బహిష్కరించడం కలకలం రేపింది. సమావేశా నికి 20 మంది సర్పంచులకు గాను 15 మంది హాజరైనప్పటికీ, సభ నిర్వహణపై తీవ్ర అసం తృప్తి వ్యక్తం చేశారు. సభ ప్రారంభం నుంచే సర్పంచులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులైన తమకు కనీస గౌరవం ఇవ్వలేదని మండిపడ్డారు. కూర్చునేం దుకు సరైన వసతి లేకపోవడం, తాగునీటి సదుపాయం కూడా కల్పించకపోవడం వంటి అంశాలపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, సమావేశంలో చర్చించాల్సిన వివిధ ప్రభుత్వ శాఖల నివేదికల జిరాక్స్ ప్రతులు అందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. "సర్పంచులను అవమానించేం దుకే ఈ సమావేశం నిర్వహించినట్టుగా ఉంది" అంటూ విమర్శలు గుప్పించిన సర్పంచులు, నిరసనగా సమావేశం మధ్యలోనే బయటకు వెళ్లిపోయారు. ఈ పరిణామం సమావేశ వాతా వరణాన్ని ఒక్కసారిగా ఉద్రిక్తంగా మార్చింది. అధికారులపై నమ్మకం కోల్పోయామంటూ వారు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఎంపీడీవో పద్మావతి, సర్పంచులను తిరిగి సమావేశానికి రావాలని కోరుతూ నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం, అవసరమైన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. ఎంపీడీవో హామీతో కొంతమేర శాంతించిన సర్పంచులు తిరిగి సమావేశ ప్రాంగణానికి చేరుకుని చర్చల్లో పాల్గొన్నారు. అయితే, ఈ ఘటన మండలంలో ప్రజాప్రతినిధులు–అధికారుల మధ్య సమన్వ యం లోపాన్ని మరోసారి బయటపె ట్టింది. భవిష్యత్తులో ఇలాంటి వివాదాలు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతు న్నారు. ఈ సంఘటన స్థానికంగా చర్చనీయాం శంగా మారగా, ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడే విధంగా సమావేశాల నిర్వహణలో మార్పులు అవసరమనే అభిప్రాయం వ్యక్తమవు తోంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి లింగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న – సదానందం, సర్పంచులు మధుసూదన్ రెడ్డి, పర్లపెల్లి విజయ్, కప్పల పోచయ్య, కొండ అర్జున్, గాజనవేణి లక్ష్మి,పద్మ,కుమార స్వామి, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# బెదిరింపులు ఫలించవు..

# సమ్మె మరింత ఉధృతం

## 9రోజుకి చేరిన విద్యుత్ కార్మికుల ఆందోళన



**మెట్ పల్లి, (సింగిడి):** బెదిరింపులకు తలొగ్గి సమ్మె విరమించబోమని ఆర్టిజన్, అన్‌మ్యాన్ విద్యుత్ కార్మికులు స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి డివిజన్ పరిధిలో ఆర్టిజన్, అన్‌మ్యాన్, బిల్ కలెక్టర్ కార్మికులు గురువారం 9రోజు సమ్మెను కొనసాగించారు. ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు సంయుక్తంగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మి కులకు ఏపీఎస్ఈబి నిబంధనలు అమలు చేయాలని, విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ చేపట్టాలని డిమాం డ్ చేశారు. అన్‌మ్యాన్ కార్మికులను ఆర్టిజన్ లుగా గుర్తించి సంస్థలో విలీనం చేయాలని కోరారు. స్టార్ట్ బిల్డర్ కార్మికులకు జీఓ నెం.11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని, 2026 పీఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయబద్ధ మైన డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె కొనసాగుతుం దని, ఎలాంటి బెదిరింపులకు భయపడబోమని కార్మి కులు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఆందోళన ను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ బాబు యాదవ్, జిల్లా కో–చైర్మన్ కాశెట్టి రాంబాబు, జిల్లా కన్వీనర్ దమ్మ రవీందర్ రెడ్డి, జిల్లా ట్రెజరర్ కోడూరు శ్రీధర్, డివిజన్ చైర్మన్ సామల కోటేశ్వర్, డివిజన్ కో–చైర్మన్ పిట్టల మహేష్, కో–కన్వీనర్ పాలడుగు రాజేందర్, అడ్వైజర్ పరమేశ్వర్, మీడియా ఇంచార్జ్ విష్ణు, నాగార్జున, ఆర్గనైజర్ శరణ్య తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్, జగిత్యాల జాతీయ రహదారి పనులు వేగవంతం చేయాలి

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం



**కరీంనగర్, (సింగిడి )** చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం బుధవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కరీంనగర్-- జగిత్యాల జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 563) విస్తరణ పనులు ఆలస్యమవుతున్నాయని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ రహదారి పూర్తయితే ఉత్తర తెలంగాణ జిల్లాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వాణిజ్యం, వ్యవసాయ రంగాలకు కూడా ఊతమిస్తుందని ఎమ్మెల్యే వివరించారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంబంధిత అధికారులతో చర్చించి పనులు వేగవంతం చేసే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రజలకు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు



**మల్లాపూర్, (సింగిడి):** మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలో సర్పంచ్ ఎగ్యరపు లింబాద్రి ఆధ్వర్యంలో గ్రామంలో తాగునీటి కొరత లేకుండా ఉండాలనే లక్ష్యంతో మూడు బోర్లను ఏర్పాటు చేశారు. ఈ బోర్లను గురువారం ప్రారంభించారు. కొత్తగా ఏర్పాటు చేసిన బోర్ల ద్వారా గ్రామంలోని పలు వీధులకు తాగునీటి సరఫరా మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ఎండాకాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బద్దం హరీష్, బద్దం సుధాకర్ పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఐక్యతతో ముందుకుసాగాలి

## కరీంనగర్‌లో పట్టణ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

## డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్‌లో భగత్ నగర్ పెద్దమ్మ దేవాలయ ఆవరణలో పట్టణ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ ఉపమేయర్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు ఆయన సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారికి శాలువాలతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ సభ్యులు కూడా ఉపమేయర్‌ను ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, ముదిరాజ్ సంఘం బలోపేతానికి సభ్యుల ఐక్యత, ఏకాభిప్రాయం కీలకమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో భాగస్వాములవుతూ సంఘాన్ని మరింత బలపర్చాలని పిలుపునిచ్చారు. సంఘ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని భరోసా ఇచ్చారు. పెద్దమ్మ తల్లి అనుగ్రహంతో రాజకీయంగా అనుకూలత లభించిందని పేర్కొంటూ, ఆలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న సంఘ భవనానికి గతంలో 30 లక్షల రూపాయలు కేటాయించామని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముదిరాజ్ వర్గ సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం నూతన కార్యవర్గం అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ వేణు, పొన్నం లక్ష్మీమొండయ్య ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోలకాని నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పండగ నాగరాజు, గౌరవ అధ్యక్షులు పిట్టల లింగయ్య, నర్సయ్య, ఉపాధ్యక్షులు కంకటి కనకయ్య, కీర్తి అంజయ్య, రాగిళ్ళ లక్ష్మణ్, కార్యదర్శులు మహెంధర్, రాజయ్య, కనకచంద్రం, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యూనిక్ మార్కెట్ ఇండియా కంపెనీపై మోసం ఆరోపణలు

## డిపాజిట్ చేసిన లక్షలు తిరిగి ఇవ్వలేదని బాధితుల ఫిర్యాదు



**కరీంనగర్, (సింఒగిడి):** వీలాంగుల కాలనీ, శాతవాహన విశ్వవిద్యాలయం సమీపంలో నివసి స్తున్న మొగిలి మల్లయ్య టూ టౌన్ పోలీసులకు గురువారం రోజున ఫిర్యాదు చేశారు. 2019 జనవరి 24న యూనిక్ మార్కెట్‌లో ఇండియా సంస్థలో రూ.1,00,000 డిపాజిట్ చేసినట్లు తెలిపారు. 3 సంవత్సరాల తరువాత రూ.2,00,000గా తిరిగి ఇస్తామని కంపెనీ ప్రతినిధులు హామీ ఇచ్చి నట్లు చెప్పారు. ఆ హామీ నమ్మి తాను మాత్రమే కాకుండా మరికొంత మంది కూడా సంస్థలో డబ్బులు పెట్టుబడి పెట్టినట్లు వెల్లడించారు. అయితే గడువు పూర్తయ్యిన తర్వాత కూడా డబ్బులు తిరిగి ఇవ్వకుండా సంస్థ యాజ మాన్యం వాయిదాలు వేస్తూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. కంపెనీ చైర్మన్, సిబ్బందిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుని తమ డబ్బులు తిరిగి అందేలా చూడాలని బాధితులకు న్యాయం చేయాలనీ పోలీసులను కోరుతున్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన హాసినిప్రియ

## విలువలతో కూడిన విద్య అందించడమే ఆవాస విద్యాలయం లక్ష్యం

## రాష్ట్రంలో మూడో ర్యాంకు సాధించిన విద్యార్థికి సన్మానం..



**జమ్మికుంట, (సింగిడి):** విలువలతో కూడిన విద్యను అందిం చడం శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాల యానికి మాత్రమే సాధ్యమని చదువుతోపాటు సంస్కారం నేర్పడం ఈ కళాశాల ప్రత్యేకత అని సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. ఇటీవల విడుదలైన తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మొదటి సంవత్సర రాష్ట్రంలో మూడవ (3)స్థానం సాధించిన శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయ విద్యార్థిని గుడికం దుల హసిని ప్రియను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీ విద్యాలయ ఆవాస విద్యాలయం విద్యార్థిని గుడికందుల హర్షిని రాష్ట్రంలో మూడో ర్యాంకు సాధించి తన సత్తాను చాటారని భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో ఇంకా మెరుగైన ఫలితాలను సాధించాలని ఆమెను ఆశీర్వదించారు. జాతీయ విద్యా విధానంలో శ్రీ సరస్వతి విద్యాపీఠాలు విలువలతో కూడిన విద్యలను అందిస్తుందని 437/440 అందుకే ఇంటర్మీడియట్లో హసిని ముందు ఉందని కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్ , ప్రబంధకారిణి కార్యదర్శి దాసరి రవీందర్, బచ్చు శివకుమార్, కనుమల గణపతి, దయ్యాల ప్రభాకర్, ఎక్కడి రఘుతం రెడ్డి, మెరుగు కృష్ణార్జున రావ్, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ ఆచార్యులు పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన...

## 104 మందికి పరీక్షలు.. 8 మందికి ఆపరేషన్లు అవసరం అని నిర్ధారించిన డాక్టర్లు









**హుస్నాబాద్, (సింగిడి);** హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామంలో సిద్దిపేట ఆద్య కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్య బృందం మొత్తం 104 మందికి అత్యాధు నిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహిం చారు. పరీక్షల అనంతరం ఎనిమిది మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు నిర్ధారించారు. వీరికి త్వరలోనే శస్త్రచికిత్సలు నిర్వహించేలా తదుపరి ఏర్పాట్లు చేయనున్నట్లు వైద్య సిబ్బంది వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పోలు సంపత్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామమని పేర్కొన్నారు. పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఈ శిబిరంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, ఉప సర్పంచ్ శ్రీశైలం టెక్నికల్ అసిస్టెంట్ పరశురాములు, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, ఆద్య కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించిన ఆసుపత్రి బృందానికి ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# భరోసా కేంద్రాలు బాధితులకు

# బలమైన ఆశ్రయం

**లైంగిక వేధింపుల కేసుల్లో వేగవంతమైన సహాయం..**

**కఠిన శిక్షలపై అధికారులకు ఆదేశాలు**

**రాష్ట్ర అదనపు డీజీపీ (సీఐడీ, ఏసీబీ) చారు సిన్హా**



**కరీంనగర్, (సింగిడి):** లైంగిక వేధింపులకు గురైన మహిళలు, చిన్నారులకు సురక్షిత వాతావరణంలో సహాయం అందిస్తూ 'భరోసా' కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని రాష్ట్ర అదనపు డీజీపీ (సీఐడీ, ఏసీబీ) చారు సిన్హా తెలిపారు. జిల్లాలోని కొత్తపల్లిలో ఉన్న భరోసా కేంద్రాన్ని ఆమె సందర్శించి, సేవల నిర్వహణను పరిశీలించారు. కేంద్రంలోని విభాగాలను తనిఖీ చేసిన ఆమె, సిబ్బందితో మాట్లాడి పనితీరును సమీక్షించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు బాధితు లకు తక్షణ న్యాయ సహాయం, మార్గదర్శక కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా పక్కా ఆధారాలు సేకరిం చాలని, బాధితులకు ప్రభుత్వం అందించే నష్టపరి హారం ఆలస్యం లేకుండా చేరేలా చూడాలని అధికారు లకు ఆదేశించారు. మహిళా భద్రత విభాగం ఆధ్వర్యం లో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటైన ఈ కేంద్రాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఒకేచోట అన్ని సేవలు అందించడం ద్వారా బాధితులు పోలీస్ స్టేషన్, ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుం డా చేస్తున్న ఈ కేంద్రాల పనితీరును ఆమె అభినందిం చారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వెంకటస్వామి, పాల్గొన్నారు.

# బీజేపీ నేత జేఎస్ఆర్‌కు బీరప్ప స్వామి ఉత్సవ ఆహ్వానం



**హుజురాబాద్ (సింగిడి):** సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామంలో అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ బీరప్ప స్వామి ప్రతిష్ఠ మరియు కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జేఎస్ఆర్ (జీూ=) ను ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. మే 11వ తేదీ నుండి 22వ తేదీ వరకు సుమారు 12 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు సంబంధించి రూపొందించిన ఆహ్వాన పత్రికను వారు జేఎస్ఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఉత్సవ విశేషాలను వివరించి, భక్తులు భారీగా తరలివచ్చే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# తెలంగాణపై అవమానకర వ్యాఖ్యలు

**తేజస్వి సూర్యపై చర్యలకు డిమాండ్**

**ఉద్యమ త్యాగాలను తక్కువ చేసిన వ్యాఖ్యలను ఖండించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**



**కరీంనగర్, (సింగిడి):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి జంగాలపల్లి కుమార్ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్‌తో పోల్చడం ద్వారా ఆయన ఉద్యమ చరిత్రను, అమరవీరుల త్యాగాలను, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారని అన్నారు. దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ఉద్యమం పట్ల అవగాహన లేకుండా చేసిన ఈ వ్యాఖ్యలు ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించ పరిచేలా మాట్లాడిన వారిని ఎవరైనా ఖండిం చాలని ఆయన పిలుపునిచ్చారు. తేజస్వి సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని, పార్లమెంట్ రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగించాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా తీసుకుని ఖండించాలని సూచించారు.

# బుగ్గారం మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్దాం

**ఎంపీడీవో అనుమల్ల వాసవి ..**

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి:తహసిల్దార్ భూమేశ్వర్**





**బుగ్గారం, (సింగిడి):** జగిత్యాల జిల్లా బుగ్గారంమండల కేంద్రంలోని శ్రీ ముత్యాల పోచమ్మ నల్లపోచమ్మ ఆలయ ఫంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించిన మం డల స్థాయి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం ఇన్చార్జి ఎంపిడిఓ అనుమల్ల వాసవి అధ్యక్షతన జయవంతమైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మండలంలోని 10 గ్రామాల ప్రజాప్రతినిధులతో మండల స్థాయి సమావేశం ఎంపీడీవో అనుమల వాసవి నిర్వహించారు. దీనిలో భాగంగా ముందుగా దీపారాధన అనం తరం తెలంగాణ గీతం, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 10 గ్రామాలలో నిర్వ హించిన కార్యక్రమాల వీడియోలను ఫోటోలను డిజిటల్ మాధ్యమాలలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మం డల స్పెషల్ ఆఫీసర్ సుజాత ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన నిరుపేదలు తప్పనిసరిగా పొందాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న పలు శాఖల అధికారులు మాట్లాడుతూ మండల పరిధిలోగల వనరులను లబ్ధిదా రులుగా ప్రజలు పొందిన లబ్ధిని వివరించారు. బుగ్గారం తహసిల్దార్ మాట్లాడుతూ భూభార తిలో జరిగిన మార్పులను వివిధపథకాలద్వారా మండలంలోని ప్రజలు పొందుతున్న సేవలను లబ్ధిని తెలిపారు. సభ అధ్యక్షత వహించిన ఇన్చార్జ్ ఎంపీడీవో వాసవి మాట్లా డుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో జరు గుతున్న సంక్షేమ గురించి వివరిస్తూ సర్పం చులు వార్డు సభ్యులైన ప్రజాప్రతినిధులందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజలకు కావలసిన వసతులన్నీ కల్పించే దిశగా పనిచేయాలని తెలి పారు. ఇలా ఐకమత్యంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ,వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి, హెల్త్ సూపర్వైజర్,ఐసిడిఎస్, సిడిపిఓ,ఏసిడీపీఓ, సూపర్వైజర్,డిఆర్డిఏ, సిసి పిఆర్ఏ, ఇరిగేషన్ ఎఈ,అధికారులు పాల్గొని మాట్లాడారు.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
SINGIDI తెలుగు దినపత్రిక
Singidi
మంగళవారం 30-6-2026

# మహిళా పోలీసుల సాధికారతకు షీ లీడ్స్ వేదిక

**రోడ్డు భద్రత వారోత్సవాలు, మహిళా శక్తివృద్ధిపై దృష్టి**

**తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి**




**కరీంనగర్, (సింగిడి):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాలకు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన "షీ లీడ్స్" మహిళా పోలీసుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో మహిళల ప్రాతినిధ్యం పెంపు కోసం సివిల్ విభాగంలో 33 శాతం, ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో 10 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు తెలిపారు. తెలంగాణలో ప్రారంభమైన షీ టీమ్స్ విధానం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని, భరోసా కేంద్రాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడం గర్వకారణమని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వివరాల ప్రకారం, మహిళా సిబ్బందికి నాయకత్వం, సైబర్ నేరాల అవగాహన, ఒత్తిడి నిర్వహణ, ప్రాణరక్షణ శిక్షణలు అందిస్తున్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, విధుల సౌలభ్యం కోసం స్కూటీలు, రక్షణ పరికరాలు పంపిణీ చేశారు. విద్యార్థుల్లో సైబర్ భద్రత, మత్తు పదార్థాల నివారణపై "స్నేహిత" కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నారు. మహిళా పోలీసులు వృత్తిపరంగా మాత్రమే కాకుండా సామాజిక నాయకులుగా ఎదగడానికి "షీ లీడ్స్" కీలక వేదికగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

# కలెక్టర్ ఆకస్మిక పర్యటన

## నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాల పరిశీలన



**బుగ్గారం, (సింగిడి):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంతో పాటు యశ్వంతరావు పేట గ్రామంలో శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించారు. యశ్వంతరావు పేటలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. అనంతరం బుగ్గారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఆయా కాంట్రాక్టర్ లతో, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో, సంబంధిత శాఖల అధికారులతో ఆయన మాట్లాడారు. నిర్మాణ పనులు త్వరగా, నాణ్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు. బిల్లుల చెల్లింపులు కూడా త్వరలోనే అవుతాయని, పనులు ఆలస్యం కాకూడదని





తెలిపారు. డీఆర్డీఏ పిడి రఘువరన్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ గౌడ్, మండల తహసీల్దార్ భూమేశ్వర్, ఇంచార్జ్ ఎంపిడివో అనుమల్ల వాసవి, ఎపిఎం రమాదేవి, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ, ఉప సర్పంచ్ జంగ లావణ్య, వార్డ్ సభ్యులు బెజ్జారపు రాజు, పంచాయతీ కార్యదర్శి అక్బర్, విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, విడిసి కోర్ కమిటీ చైర్మన్ పెద్దనవేని రాగన్న, కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సా గౌడ్ తదితరులు ఉన్నారు.

# అల్ఫోర్స్‌లో సర్వేపల్లిరాధాకృష్ణన్ వర్ధంతి



**కరీంనగర్, (సింగిడి):** మహనీయుడి సేవలు, విద్యా తత్వం స్మరణ విద్యార్థులకు ప్రేరణగా నిలిచిన కార్యక్రమం అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్‌లో భారతదేశ ప్రముఖ తత్వవేత్త, మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డా.రాధాకృష్ణన్ భారతదేశానికి రాష్ట్రపతిగా, తాత్వికవేత్తగా విశిష్ట సేవలు అందించిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన జ్ఞానం, దూరదృష్టితో ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేసిన గొప్ప రాజనీతిజ్ఞుడని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తిని గౌరవప్రదంగా నిలబెట్టి, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర అపారమని తెలిపారు. అతని సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారతరత్నను ప్రదానం చేయడం, ఆయన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం గర్వకారణమన్నారు. వివిధ విద్యాసంస్థల్లో ప్రొఫెసర్‌గా పనిచేసి విద్యా ప్రాముఖ్యతను విస్తృతంగా తెలియజేసి, విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో విజయవంతం అయ్యారని చెప్పారు. అంతేకాక, రాయబారిగా సేవలందిస్తూ భారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఆయన, హిందూ వేదాంతాన్ని పాశ్చాత్య దేశాలకు పరిచయం చేసిన గొప్ప తత్వవేత్తగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాణదాతకు ప్రజల నీరాజనం...

**డయాలసిస్ సెంటర్‌ల మంజూరుతో ప్రణవ్ చిత్రపటానికి పాలాభిషేకం...**
**యువ నేతపై ప్రజల్లో పెరుగుతున్న అభిమానం**
**ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా యువ నేత**



**జమ్మికుంట, (సింగిడి):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య వైద్య విషయంలో పేద మధ్యతరగతి జీవితాలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకుంటున్నామని, డయాలసిస్ రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వారు సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేసుకోవడం ఇబ్బందిగా ఉందని గమనించి వారికి ఇబ్బందులు తలెత్తకుండా జమ్మికుంట, కమలాపూర్ దవాఖానలో డయాలసిస్ సెంటర్లు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మంజూరు చేయించడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం నాడు హుజూరాబాద్, జమ్మికుంట, కమలాపూర్ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో డయాలసిస్ కేంద్రాలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రులు, ఇంచార్జి మంత్రులకు, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇదొక చారిత్రక నిర్ణయమని, పేదల పక్షాన నిలిచి బాగోగులే వ్యాధి బారిన పడితే సుదూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స చేసుకోవడం ఇబ్బందిగా మారిందని, ఇప్పుడు ఈనిర్ణయం వల్ల కేవలం హుజూరాబాద్ ప్రాంతమే కాకుండా చుట్టు పక్కల ఉన్న ప్రాంతాల ప్రజలకు కూడా ఉపయోగ పడుతుందని అన్నారు. వైద్య విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని ఆసుపత్రుల మౌలిక సదుపాయాల కోసం నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ జమ్మికుంట హుజూరాబాద్ ప్రధాన ఆసుపత్రులకు చెరొక 15 లక్షలు కేటాయించారని, ఇప్పుడు ఈ సెంటర్లు మంజూరు చేయించారని వారికి హుజూరాబాద్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ వైస్ పర్సన్ సుశీల, కౌన్సిలర్లు, జమ్మికుంట కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, గౌడ్ మాచర్ల రాజు చందారాజు కుతాడు తిరుపతి తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య దేశిని కోటి సాయిని రవి మార్కెట్ చైర్మన్ హనుమాన్ దేవస్థాన చైర్మన్, పట్టణమండల అధ్యక్షులు, యువజన అధ్యక్షులు సీనియర్ నాయకులు, మైనారిటీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# చరిత్ర సృష్టించిన జ్యోతక్కకు ఘన నివాళి...



**మెట్‌పల్లి, (సింగిడి):** మహిళా రాజకీయ ప్రాతినిధ్యం కోసం స్వర్గీయ కొమిరెడ్డి జ్యోతక్క చేసిన సుదీర్ఘ పోరాటాన్ని స్మరించుకుంటూ పట్టణంలో ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం ఆమె నివాసంలో నిర్వహించిన సమా వేశంలో కళాశాల విద్యార్థినులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లోక్‌సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమ లుపై జరుగుతున్న చర్చ కొత్తది కాదని, 1998లోనే మెట్‌పల్లి ఎమ్మెల్యేగా ఉన్న జ్యోతక్క దేశవ్యాప్తంగా మహిళా ప్రాతినిధ్యం కోసం ఉద్యమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఆల్ ఇండియా ఉమెన్ లెజిస్లేటర్స్ ఫోరం స్థాపించి మహిళల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం దేశరాజకీయాల్లో కీలక ముద్ర వేసిందన్నారు. దాదాపు 27 ఏళ్ల తర్వాత మహిళా రిజర్వేషన్ అమలు దిశగా ముందడుగు పడడం జ్యోతక్క దూరదృష్టి, ఉక్కు సంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం ఆమె చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిదని, రాజకీయాల్లో మహిళలకు మార్గదర్శకురాలిగా నిలిచారని కొనియాడారు. ఆమె సిద్ధాంతాలు, ఆలోచనలు మహిళలకు, యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. అనంతరం జ్యోతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, విద్యార్థినులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జ్యోతక్క సేవలను స్మరించుకున్నారు.

# పెండింగ్ సమస్యల సాధనకై నల్ల బ్యాడ్జీలతో నిరసన

**ఎమ్మార్వోకు వినతి పత్రం అందించిన ప్రభుత్వ ఉద్యోగులు**



**జమ్మికుంట,(సింగిడి):** దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్ల పరిష్కారానికి టీజే ఈ జాక్ రాష్ట్ర కార్యవర్గ ఆదేశాల మేరకు జమ్మికుంటలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ పీఆర్సీ అమలు చేయడంతో పాటు 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్, సిపిఎస్ రద్దుతోపాటు పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, జిల్లా అధ్యక్షులు రవీందర్, పి ఆర్ టి యు టి ఎస్ జమ్మికుంట అధ్యక్షులు పంజాల కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు రాజేందర్ కుమార్ ,జమ్మికుంట మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కొండపాక తిరుపతి, మర్రి అవినాష్, నాగరాజు, ఎండి రజాక్ పాషా ,వేణుమాధవ్ సంపత్, గుడిమల్ల బలరాం, గోనె కుమారస్వామి, పురుషోత్తమ మూర్తి, రాజిరెడ్డి రఘు ,సమ్మయ్య, తిరుపతి వంశీకృష్ణ, రాజు, డింగరి రవి, కిరణ్ ,కుమార్ ,అరుణ సంపత్, హరీష్ ,కుమార్ తోపాటు రెవెన్యూ పంచాయతీరాజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# డి.ఏలు, పీఆర్‌సీలు వెంటనే విడుదల చేయాలి

**ఉద్యోగులు,ఉపాధ్యాయుల డిమాండ్**



ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను

**మెట్ పల్లి, (సింగిడి):** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం జగిత్యాల జిల్లా మెట్ పల్లి రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న డి.ఏలు, పీఆర్‌సీలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీజేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు, ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. పెండింగ్ బకాయిలు విడుదల చేసి ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను తొలగించాలని సూచించారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ నాయకులు, ఉపాధ్యాయులు అల్లకట్టు సత్యనారాయణ, నర్సింగారావు, శ్రీనివాస్ రెడ్డి, సీర్నేంచ రవీందర్, జగన్, గంగాప్రసాద్, మల్లేశం రాజేందర్, స్కైలాబ్, నవీన్, మనోజ్, కవిత, లతతో పాటు వివిధ శాఖల ఉద్యోగులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగి సాంబారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 'మిలీనియం' ప్రఖ్యాతి

**మరో మైలురాయి సాధించిన స్కూల్**

**జాతీయ స్థాయిలో 'శిక్ష' అవార్డు అందుకున్న పాఠశాల**

**జమ్మికుంట,(సింగిడి):** ప్రసిద్ధ విద్యా సంస్థ "లీడ్" నిర్వహించిన "శిక్ష" అవార్డులలో భాగంగా సంస్థ రూపొందించిన కరికులం ఆధారంగా దేశంలోని అనేక పాఠశాలలను సమీక్షించి..ఆ కరికులాన్ని అత్యుత్తమంగా అమలు చేసిన స్కూళ్లను ఎంపిక చేసి ఈఅవార్డులను అందజేస్తారు. జమ్మికుంట పట్టణానికి చెందిన మిలీనియం స్కూల్ జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచి "శిక్ష అవార్డు"ను సొంతం చేసుకుంది. ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమం హైదరాబాద్ నోవాటెల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మిలీనియం స్కూల్ చైర్మన్ ఎం.తిరుపతిరెడ్డిఅవార్డును స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ..ఈ విజయానికి ప్రధాన కారణం స్కూల్స్ ప్రిన్సిపాల్స్, టీచర్లు, సిబ్బంది, విద్యార్థుల కృషి అని తెలిపారు. ప్రతి ఒక్కరి అంకితభావం, క్రమశిక్షణ, నాణ్యమైన బోధన విధానాల వల్లే ఈ గౌరవం సాధ్యమైందని పేర్కొన్నారు. మిలీనియం స్కూల్ ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా అప్డేటెడ్ వెర్షన్‌లో ముందుకు సాగుతూ, ఆధునిక విద్యా విధానాలను అమలు చేస్తోందని, విద్యార్థులకు ఉత్తమమైన నేర్చుకునే వాతావరణాన్ని అందించడం తమ లక్ష్యం అని వెల్లడించారు. మిలీనియం స్కూల్ ఎల్లప్పుడూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ, ఆధునిక




బోధన విధానాలను అనుసరిస్తూ ముందుకు సాగుతోం దనీ వివరించారు. ఈ అవార్డు, స్కూల్ నాణ్యతకు, బోధనలో ఉన్న ప్రతిభకు మరో గుర్తింపుగా నిలిచిందనీ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో విజయాలను సాధిస్తూ..విద్యా రంగంలో మిలీనియం స్కూల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని తెలియచేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్స్ వరుణ్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# "ఖాకి"వనంలో గంజాయి మొక్క ఎస్సై శ్రీకాంత్..

**లైంగిక దాడికి పాల్పడినట్లు కేసు నమోదు**
**సస్పెండ్ అయినా తీరుమారని సబ్ ఇన్స్పెక్టర్**



**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట పోలీస్‌స్టేషన్‌కు ఈనెల 2న బదిలీపై వచ్చిన ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పై హనుమ కొండ సుబేదారి పోలీసు స్టేషన్లో లైంగికదాడి కేసు నమోదు అయ్యింది. ఎస్సై శ్రీకాంత్‌కు ఫేస్‌బుక్‌లో సుబేదారి పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ మహిళతో కొద్ది నెలల క్రితం పరిచయం తోఆమెను లొంగదీసుకొని లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీకాంత్ పై కేసు నమోదు చేశారు. ఈమేరకు విచారణ చేస్తున్నట్లు పోలీ సులు తెలిపారు. ఇటీవల తిమ్మాపూర్ మండలం ఎల్ ఎండి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తుండగా ఇసుక వివాదం లో సస్పెండ్ అయిన ఎస్ఐ శ్రీకాంత్. ఈనెల 2న జమ్మికుంట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన 16రోజులకే సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్ పీ అత్యాచారంపై కేసు నమోదు కావడంతో జిల్లాలో సంచలనం సృష్టించింది. అంతేకాకుండా గతంలో జగిత్యాలలో పనిచేసినప్పుడు సైతం రెండు మూడు కేసులు నమోదు అయినట్లు విశ్వసనీయ వర్గాల వినికిడి. ఖాకీ వనంలో గంజాయి మొక్కల శ్రీకాంత్ చేస్తున్న పనులతో పోలీస్‌శాఖ ప్రతిష్టకు భంగం కలుగుతుంది. ప్రస్తుతం ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ పరారీలో లో ఉన్నట్లు తెలిసింది.

# 11వ వార్డులో నీటి ఎద్దడికి చెక్

**వాటర్ ట్యాంకర్లతో సరఫరా పునరుద్ధరించిన కౌన్సిలర్ పూదరి వరప్రసాద్**



**హుస్నాబాద్,(సింగిడి):** హుస్నాబాద్ పట్టణంలోని 11వ వార్డు ప్రజల తాగునీటి కష్టాలను తీర్చడానికి స్థానిక కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ తక్షణ చర్యలు చేపట్టారు. వార్డులోని కొన్ని ప్రాంతాల్లో గత కొద్దిరోజులుగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే విషయం కౌన్సిలర్ దృష్టికి వచ్చింది. సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన వెంటనే స్పందించి, ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ఏర్పాట్లు చేశారు. వార్డులోని ప్రతి గల్లీలోనూ ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తూ, నివాసితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. తాగునీటి సమస్యపై ఫిర్యాదు అందిన వెంటనే యుద్ధప్రతిపాదికన స్పందించి, సొంత పర్యవేక్షణలో నీటి పంపిణీని క్రమబద్ధీకరించడం పట్ల వార్డు సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అవసరాలను తీర్చడమే తన ప్రధమ కర్తవ్యమని, భవిష్యత్తులో కూడా వార్డులో ఎలాంటి మౌలిక సదుపా యాల సమస్య తలెత్తకుండా నిరంతరం అందుబాటులో ఉంటానని ఈ సంద ర్భంగా కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ స్పష్టం చేశారు. నీటి సరఫరా పునరుద్ధరణతో వార్డు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# నల్ల బ్యాడ్జీలతో మున్సిపల్ ఉద్యోగుల నిరసన



**హుజురాబాద్, (సింగిడి)::** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ మున్సిపాలిటీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి మరియు తెలంగాణ మున్సిపల్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, హుజురాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు శుక్రవారం భోజన విరామ సమయంలో అన్ని విభాగాల ఉద్యోగులు ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ సెంట్రల్ ఫోరం జిల్లా వైస్ ప్రెసిడెంట్ రావుల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులందరికీ స్మార్ట్ హెల్త్ కార్డులు మంజూరు చేయడం, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయడం వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంచిన 63 డిమాండ్లను అమలు చేయకపోతే రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ సయ్యద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ దరిపల్లి కిరణ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ నాయిని అశ్వినీ గాంధీ, జూనియర్ సహాయకులు దాసరి అన్నయ్య, మహమ్మద్ వలీ పాషా, తిప్పారపు రాజయ్య, రవీందర్ రెడ్డి, సానిటరీ మేస్త్రీ రొంటాల సుధీర్, వార్డు అధికారులు సంపత్, ఖలీల్, శ్రీకాంత్, బాలగంగాధర్ తిలక్, శంకర్, పారిజాత, అనూష, లత, రమాదేవి తదితరులతో పాటు మున్సిపాలిటీకి చెందిన అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సంఘం డైరీ ఆవిష్కరణ



**మల్లాపూర్, (సింగిడి):** మల్లాపూర్ మండల కార్యాలయంలో ఎంపీడీవో, సర్పంచులు, మండల కార్యదర్శుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం డైరీ2026ను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, డైరీలో మండలంలోని పంచాయతీలకు సంబంధించిన ముఖ్యమైన వివరాలు, ప్రభుత్వ పథకాల సమాచారం, కార్యాచరణ వివరాలు పొందుపరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జగదీష్, రాఘవపేట్ సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శిల జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, మండలంలోని పలువురు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు. డైరీ ఆవిష్కరణ సందర్భంగా సంఘం సభ్యులను అభినందిస్తూ, గ్రామ అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.

# ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**మల్లాపూర్, (సింగిడి):** ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. (తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ) తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాలలో భాగంగా మల్లాపూర్ మండల కేంద్రంలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. అనంతరం స్థానిక తహసీల్దార్ శ్రీనుకు తమ డిమాండ్లతో కూడిన మెమోరాం డంను సమర్పించారు. ఈ సందర్భంగా జాక్టో జిల్లా బాధ్యులు తుంగూరి సురేష్, అంబటి భూమేశ్వర్, సంధి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్సి కమిషన్ నివేదికను తక్షణమే తీసుకు వచ్చి జూన్ 2లోపు అమలు చేయా లని డిమాండ్ చేశారు. అలాగే పెం డింగ్ బిల్లులను వెంటనే చెల్లించడంతో పాటు ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య కార్డులు మంజూరుచేయాలని కోరారు. కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానం ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం ను పునరుద్ధరించాలని, 01/09/2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) అమలు



చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 64 డిమాండ్లలో మిగిలిన అంశాలను ప్రభు త్వం వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల బాధ్యు లు ఇ. శ్రీనివాస్, నిరంజన్ గౌడ్, దేశరాజు రాజేష్, రాజా రత్నం, రాజేందర్, మోలుగురి నరేష్, బంధరుకంటి శ్రీనివాస్, నర్సింగరావు, లావుడ్య రాజయ్య, రవి గౌడ్, హరీష్, ప్రతాప్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మీషన్లు ప్రారంభం

**కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమేష్**



**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో 2026-27 విద్యాసంవత్సరంగాను డిగ్రీ అడ్మీషన్లు ప్రారంభమయ్యాయని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ తెలిపారు. వచ్చే విద్యా సంవత్సర అడ్మీషన్ల కోసం శుక్రవారం ప్రచారం చేపట్టారు. కళాశాలలోని అధ్యాపకులు నాలుగు బృందాలుగా ఏర్పడి వీణవంక, ఇల్లంద కుంట, జమ్మికుంట మండలాలలోని పలు గ్రామాలలో ఇంటింటా ప్రచారం చేశారు. కరపత్రాలు, వాల్ పోస్టర్ లతో ఇంటింటా తిరుగుతూ కళాశాలలోని వసతులు, బోధనా పద్ధతులు, కోర్సుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డిగ్రీ అడ్మీషన్ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. విద్యార్థులు దోస్త్ ద్వారా అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొదటి విడత రిజిస్ట్రేషన్ మే 7 వరకు ఉందన్నారు. విద్యార్థుల మొబైల్ కు ఆధార్ కార్డు లింక్ ఉండాలని, విద్యార్థులు తమ ఎసెస్సీ మెమో, అలాగే కుల, ఆధాయ ధృవీకరణ పత్రాలు, ఒక ఫోటో, ఆధార్ కార్డుతో పాటు ఇంటర్ పాసైనా హాల్ టిక్కెట్ నంబర్ లేదా షార్ట్ మెమో తీసుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వస్తే, కళాశాలలో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్ పాసైనా విద్యార్థులు జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని కోరారు. అర్హత, నైపుణ్యం గల అధ్యాపకుల బోధనలు, కళాశాల వసతులను సద్వినియోగం చేసుకోనాలన్నారు. కార్యక్రమంలో వైస్ - ప్రిన్సిపల్

# నేడు జగిత్యాలకు కేటీఆర్ హరీష్ రావు

**జగిత్యాల (సింగిడి):** ఈనెల 20న జరగనున్న జగిత్యాల జైత్రయాత్ర బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతున్న నేపథ్యంలో శనివారం టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు జిల్లాలో ఏర్పాట్ల పరిశీలన సభా ప్రాంగణాన్ని పరిశీలించనున్నారు. అలాగే జన సమీకరణలో ప్రభుత్వం కల్పిస్తున్న ఆటంకాలు అధికమించడం కోసం వ్యూహాలను రచించడం కోసం జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం కార్యకర్తలు సమావేశం కానున్నట్లు జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఒక ప్రకటనలు తెలిపారు.

# అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేనివి: వాసవి క్లబ్ ప్రతినిధులు





**హుస్నాబాద్,(సింగిడి):** తమ ప్రాణా లను పణంగా పెట్టి ప్రజల ఆస్తులను, ప్రాణా లను కాపాడే అగ్నిమా పక సిబ్బంది సేవలు ఎనలేనివని వాసవి క్లబ్ గ్రేటర్ హుస్నాబాద్ మరియు వనిత క్లబ్ ప్రతిని ధులు కొనియా డారు. శుక్రవారం హుస్నాబాద్ లోని స్థానిక ఫైర్‌స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవా లను పురస్కరించుకొని సిబ్బందిని ఘనంగా సన్మానించారు. వారు మాట్లా డుతూ,అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు భయంతో పరుగులు తీస్తుంటే, ఫైర్ సిబ్బంది మాత్రం మంటల్లోకి వెళ్లి ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తారని వారి సాహ సాన్ని ప్రశంసించారు. ఆపద సమయంలో నిరంతరం అందుబాటులో ఉంటూ అంకిత భావంతో పనిచేస్తున్న సిబ్బందిని గౌరవిం చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. అనంతరం ఫైర్ స్టేషన్ ఎస్ఐ సిహెచ్. రాజ య్యతో పాటు ఇతర సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు వనపర్తి వంశీ, ప్రధాన కార్యదర్శి కంభంపాటి సందీప్, కోశాధికారి గౌరిశెట్టి రవితేజ, వనిత క్లబ్ అధ్యక్షురాలు చొల్లేటి లత, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభాతవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం Singidi మంగళవారం 30-6-2026

# ఉత్తర తెలంగాణకు వరం..



## ఖనిలో సింగరేణి అత్యాధునిక హృదయ చికిత్స కేంద్రం




**గోదావరిఖని, జూన్ 29 (సింగిడి):** ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక గుండె వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తూ సింగరేణి సంస్థ గోదావరిఖని రామగుండం-1 ఏరియా ఆసుపత్రిలో తొలి క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏడాదిలోనే ఈ కేంద్రాన్ని పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేసింది. ఈ కేంద్రంలో గుండెపోటు బాధితులకు గోల్డెన్ అవర్‌లోనే యాంజియోగ్రామ్, యాంజియోప్లాస్టీ, స్టెంట్ అమరిక వంటి అత్యవసర చికిత్సలు అందనున్నాయి. సింగరేణి ఉద్యోగులతో పాటు పెద్దపల్లి, మంచిర్యాల, భూపాలపల్లి, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రజలకు కూడా ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రతి నెల సుమారు 3 వేల మంది ఈ వైద్య సేవలను వినియోగించుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు

## డబుల్ బెడ్‌రూమ్‌లు తక్షణమే కేటాయించాలి

**అనర్హుల కేటాయింపులపై ఉన్నతస్థాయి విచారణ చేపట్టి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్**




**కరీంనగర్, జూన్ 29(సింగిడి):** అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదల తరఫున పెద్ద సంఖ్యలో దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ, కరీంనగర్ పట్టణంలో గత రెండు దశాబ్దాలుగా సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో నివసిస్తూ కూలీ పనులతో జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. భర్తను కోల్పోయి పిల్లలను పోషిస్తున్న వితంతువులకు గృహాల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, వంద మందికి పైగా అనర్హులకు రాజకీయ సిఫార్సుల ఆధారంగా ఇళ్లు కేటాయించారని విమర్శించారు. ఈ అంశంపై ఉన్నతస్థాయి కమిటీతో సమగ్ర విచారణ నిర్వహించి, అనర్హుల కేటాయింపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం న్యాయం చేయాలని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిజమైన లబ్ధిదారులకు ఇళ్లు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో పేదల తరఫున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, బద్రి నేతతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

గాయత్రి బ్యాంకు సేవలు

## అభినందనీయం..

**మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్..**
**మృతుడి కుటుంబానికి నిర్భయ డెత్ చెక్కు పంపిణీ..**

**జమ్మికుంట, (సింగిడి)** గాయత్రి బ్యాంక్ అందిస్తున్న సేవలు అభినందనీయమని అతి తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలు పొంది బ్యాంకు కస్టమర్లకు అత్యుత్తమ సేవలను అందిస్తుందని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. గాయత్రి బ్యాంకు కస్టమర్ నాగపురి వెంకటస్వామి ఇటీవల ప్రమాదవశత్తు మరణించగా మృతుడికి శ్రీ గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నందు నిర్భయ సేవింగ్ ఖాతా ఉండగా దానిపై నిర్భయ ప్రమాద బీమా సౌకర్యం ద్వారా మృతుడి భార్య నాగపురి విజయకు ఒక లక్ష రూపాయల చెక్కును ఆయన అందించారు. గాయత్రి బ్యాంకు అందిస్తున్న సేవలు ఖాతాదారులకు ఎంతో సౌకర్యంగా ఉన్నాయని భవిష్యత్తులో బ్యాంకు మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మధ్య తరగతి వ్యాపార, ఉద్యోగ వర్గ ప్రజలకు గాయత్రి బ్యాంకు వారు ఋణాలను ఇస్తున్నారని, నామమాత్రపు చార్జీలతో లక్ష రూపాయల ప్రమాద భీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతు బాధ్యతని నిర్వర్తించ గలుగుతున్నారని అన్నారు. వినియోగదారులకు 24 గంటలు ఏటీఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మహేందర్ కౌన్సిలర్స్ పోనగంటి రాము, కొలుగురి సురేష్, చింతల శ్రీనివాస్, చుంచు శివ, కందాల రాము తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులపై నిర్లక్ష్యం అసలు వద్దు

**కరీంనగర్, (సింగిడి)** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ చిత్ర మిశ్రా సమీక్ష నిర్వహిం చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ, రెవెన్యూ, సంక్షేమం, నీటిపా రుదల, విద్యుత్, పశుసంవర్ధక, పంచాయతీ తదితర శాఖల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను కలెక్టర్ పరిశీలించారు. వాటిపై నిర్లక్ష్యం వహించకుండా, విభాగాల వారీగా వర్గీకరించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తరచుగా వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని సూచిం చారు.

## చేనేత సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తా. వొడితల ప్రణవ్..



**జమ్మికుంట జూన్ 29 (సింగిడి):** రాంపూర్-రంగాపూర్ లోగల బాపూజీ చేనేత సహకార సంఘాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా పాలకవర్గం ఏర్పాటుకాగా కొత్తగా ఎన్నికైన వారిని శాలువాతో ప్రణవ్ సత్కరించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల అభివృద్ధికి కట్టుబడి ఉన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ముషం వెంకట నారాయణ, ఉపాధ్యక్షుడు జడల వెంకటేశ్వర్లు, కోశాధికారి ముషం రవి, సభ్యులుగా వెంకటేశ్వర్లు, ప్రభులింగం, సదానందం, శాంతయ్య, బండారి శోభా-సదానందం, పద్మ, జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం, జిల్లా అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబయ్య, యూత్ కాంగ్రెస్ సజ్జు, గ్రామ శాఖల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రామచంద్రం, నరసింహ రెడ్డి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట అగ్నిమాపక సిబ్బందికి వాసవి క్లబ్ ఘన సన్మానం



**జమ్మికుంట, (సింగిడి):** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 'క్యాలెండర్ ఆఫ్ ది ఇయర్' కార్యక్రమాల్లో భాగంగా, జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక అగ్నిమాపక కేంద్రం సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ప్రాణాలకు తెగించి ప్రజల ఆస్తిపాస్తులను కాపాడే అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు కొనియాడారు. సమాజ సేవలో వాసవి క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోవాసవి క్లబ్ ప్రెసిడెంట్ గుడివాడ వెంకట సతీష్, సెక్రెటరీ రేణికుంట రాజు, గో సేవ కోఆర్డినేటర్ రావికంటి నీలకంఠం, జోన్ చైర్ పర్సన్ అయితు రమేష్, వాసవి క్లబ్ ప్రతినిధులు పాల్గొని సిబ్బందికి శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## కళలు విద్యార్థుల్లో ప్రతిభ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయి

**అల్ఫోర్స్ విద్యార్థినికి రాష్ట్రస్థాయి నటరాజ నందీశ్వర అవార్డు**
**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, జూన్29(సింగిడి):** స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థిని జె. అదిత్రి రావు రాష్ట్రస్థాయిలో ప్రతిష్ఠాత్మక నటరాజ నందీశ్వర అవార్డు అందుకోవడం పట్ల అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించడం అవసరమని, వాటిలో పాల్గొనడం ద్వారా ప్రతిభ వెలుగులోకి వచ్చి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలిపారు. కళల పట్ల ఆసక్తి, నైపుణ్యం పెరగడం వల్ల ఒత్తిడి తగ్గడంతో పాటు పాఠ్యాంశాలపై అవగాహన కూడా మెరుగుపడుతుందని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు విద్యార్థులను విద్యతో పాటు సాంస్కృతిక రంగంలోనూ ప్రోత్సహిస్తున్నాయని, వివిధ స్థాయిల పోటీల్లో పాల్గొని విజయాలు సాధించేలా అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని నృత్యమాల నాట్యకళ సంక్షేమ సంఘం రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన మూడో తరగతి విద్యార్థిని జె. అదిత్రి రావు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నటరాజ నందీశ్వర అవార్డు అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తకొండ ఆలయంలో చండీ హోమం నిర్వహణ



**భీమదేవరపల్లి, (సింగిడి)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయం లో అమావాస్య సందర్భంగా శుక్రవారం చండీ హోమం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గురించి ఆలయ ఈవో పి. కిషన్ రావు తెలిపారు. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా భక్తులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అర్చకులు, ఆలయ సిబ్బంది సమక్షంలో భక్తిశ్రద్ధలతో చండీ హోమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## జనగామ చెరువుకు జీవం పోయండి.

**కార్పొరేటర్ తోకల శ్యామని రమేష్ ప్రజావాణిలో వినతి.**



**పెద్దపల్లి, జూన్ 29 (సింగిడి)** జనగామ గ్రామ చెరువును కలుషిత జలాల నుంచి రక్షించి పూర్వవైభవం తీసుకురావాలని కోరుతూ రామగుండం కార్పొరేషన్ 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామని రమేష్ ఆధ్వర్యంలోసోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం నుంచి వచ్చే మురుగునీటి వల్ల రైతులు, మత్స్యకారులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సింగరేణి నిర్మిస్తున్న ఎస్‌టీపీ పనులను త్వరగా పూర్తి చేసి, శుద్ధి చేసిన నీటినే చెరువులోకి విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కలుషిత నీటి ప్రభావంతో చెరువుపై ఆధారపడిన సుమారు 250 కుటుంబాలు, 350 ఎకరాల సాగుభూమి తీవ్రంగా నష్టపోతున్నాయని, పంటల దిగుబడి తగ్గడం, చేపలు మృతి చెందడం, పశువులకు తాగునీటి సమస్యలు ఏర్పడుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కలవేన రవీందర్, అరెల్ల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్... జమ్మికుంట పోలీస్

## యూట్యూబ్‌లో చూసి హత్యకు కుట్ర

**24 గంటల్లో హత్య కేసు నిందితుడి అరెస్ట్**
**నిందితుడి పై రౌడీషీట్ ఓపెన్...**
**మీడియా సమావేశంలో హుజరాబాద్ ఏసిపి మాధవి**




**జమ్మికుంట, జూన్ 29 (సింగిడి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో జరిగిన హత్య కేసులో నిందితున్ని జమ్మికుంట పోలీసులు అరెస్టు చేశారు. జమ్మికుంట పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హుజరాబాద్ ఏసిపి మాధవి మాట్లాడుతూ మృతుడు పైతరి మొగిలి హత్యకు పాల్పడిన గంగారపు మహేష్ కు చెందిన భూమి పక్కనే ఓ వివాహిత మహిళ కౌలుకు భూమిని తీసుకుని వ్యవసాయం చేస్తుండగా ఇద్దరి మధ్య సన్నిహిత్యం ఏర్పడింది. ఇదే అదనుగా భావించిన అంకుషాపూర్ గ్రామానికి చెందిన మృతుడు పైతరి మొగిలి అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అత్యాచార యత్నానికి పాల్పడగా ఇటీవల జైలుకు వెళ్లాడు. జైలు నుండి విడుదలైన తర్వాత కూడా ప్రవర్తనలో మార్పు లేక పోవడంతో రెండు కుటుంబాల మధ్య మనస్పర్ధలు రావడంతో మొగిలిని ఎలాగైనా హతమార్చాలని యూట్యూబ్ లలో హత్యకు సంబంధించిన సన్నివేశాలు చూసి ఈ నెల 27 న మడిపల్లి లో పీరీ ల పండుగకు హాజరై మొగిలి తిరిగి అంకుషాపూర్ వెళుతుండగా రాడుతో మొగిలి తలపై బలంగా విచక్షణారహితంగా దాడి చేయడంతో మృతి చెందాడు. పోలీసులు తమదైన శైలిలో విచారణ చేసి సోమవారం మడిపల్లి లో నిందితుడు గంగారపు మహేష్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

**నిందితుడిపై రౌడీషీట్ ఓపెన్**

హత్య కేసులో నిందితుడిగా ఉన్న గంగారపు మహేష్ పై రౌడీషీట్ ఓపెన్ చేశామని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన సాహించేది లేదని ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

**గంజాయి రవాణాపై సమాచారం అందించండి**

సమావేశంలో ఏసిపి మాధవి మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ మండల పరిధిలో లేక హుజరాబాద్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా మాదకద్రవ్యాలు అమ్మిన సరఫరా చేసిన వినియోగించిన చట్టపరంగా కట్టిన చర్యలు తీసుకుంటామని గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న వారి వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గంజాయి రహిత సమాజమే మనకు ముఖ్యమని నేటి యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ ఎస్ఐ రవి కానిస్టేబుల్స్ జలంధర్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కారించాలి

**ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలనకు ఆదేశాలు రెడ్ క్రాస్ సభ్యత్వంలో జిల్లా ముందుండాలి : జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్, జూన్29(సింగిడి)** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 225 దరఖాస్తులు అందగా, అందులో గృహ నిర్మాణ శాఖకు 102, కరీంనగర్ నగరపాలక సంస్థకు 62 దరఖాస్తులు వచ్చాయి. వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులు, ప్రజావాణి వినతులను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని హాస్టళ్లలో ఏర్పాటు చేసిన శుద్ధి చేసిన తాగునీటి ప్లాంట్ల వివరాలు, విద్యార్థుల సంఖ్య, గతంలో నిర్వహించిన మరమ్మత్తుల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సమాజ సేవ, ఆపదలో ఉన్నవారికి సహాయం అందించే లక్ష్యంతో రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సభ్యత్వ నమోదులో జిల్లా ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించిన మనాలి ఠాకూర్



**గోదావరిఖని, జూన్ 29(సింగిడి)** అమ్మవారి ఆశీస్సులతో రామగుండం నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ అమ్మవారిని వేడుకున్నారు. కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్ శివాజీ నగర్ కూరగాయల మార్కెట్‌లో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ అమ్మవారి బోనాల జాతరలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న నిర్వాహకులను అభినందిస్తూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం వెల్లివిరియాలని మనాలి ఠాకూర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కార్పొరేటర్, ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుకు

## వ్యతిరేకతపై బీజేపీ ఆగ్రహం

**కాంగ్రెస్, మిత్రపక్షాలు మహిళలకు అన్యాయం చేస్తున్నాయని ఉప మేయర్ సునీల్ రావు విమర్శ**

**కరీంనగర్, (సింగిడి)** మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాలు వ్యతిరేకించడం దురదృష్టకరమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ ఉపమేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముందుచూపుతో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి, వారికి సముచిత స్థానం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మరియు మిత్రపక్షాల వైఖరి మహిళల పట్ల అన్యాయంగా ఉందని ఆయన విమర్శించారు. గత నాలుగు దశాబ్దాలుగా ఈ అంశంపై కాంగ్రెస్ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిందని ఆరోపించారు. మహిళా సాధికారతకు వ్యతిరేకంగా వ్యవహరించినందుకు కాంగ్రెస్ మరియు దాని మిత్రపక్షాలు మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మహిళలు సరైన నిర్ణయం తీసుకుని, ఇలాంటి వైఖరికి తగిన సమాధానం ఇస్తారని సునీల్ రావు హెచ్చరించారు.

ప్రభాతనవ SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం
30-6-2026

## బిఎల్ఓలకు పవర్ బ్యాంక్‌ల పంపిణీ



**జమ్మికుంట, జూన్ 29 (సింగిడి) :** దేశవ్యాప్తంగా ఓటరు సవరణ ప్రక్రియ సర్ కార్యక్రమం నిర్వహిస్తున్న బిఎల్ఓ లకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మొబైల్ ఛార్జింగ్ కొరకు పవర్ బ్యాంకులను అందించారు. సోమవారం జమ్మికుంట తహసిల్దార్ గడ్డం సుధాకర్ ఆదేశాల మేరకు మండలంలో పనిచేస్తున్న 77 మంది బిఎల్ఓ లకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలతో పవర్ బ్యాంక్ లను అందించడం జరిగిందని జమ్మికుంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం శంకర్ తెలిపారు. విధినిర్వహణలో ఉన్న బిఎల్ఓ లకు మొబైల్ చార్జింగ్ ఇబ్బంది లేకుండా పవర్ బ్యాంకులను అందించడం జరిగిందని దీని ద్వారా పని మరింత వేగవంతంగా పూర్తి అవుతుందని మండల పరిధిలో పనిచేస్తున్న బిఎల్ఓ లందరికీ ఈ సదుపాయం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిపిఓ లు రాజకీయ శ్రవణ్ బిఎల్ అఖిలాండం విజయ తదితరులు పాల్గొన్నారు.

## "లెంకలపల్లి" గెలుపు వైశ్య సంఘం అభివృద్ధికి మలుపు

కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్

ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు శరత్ కు ఆత్మీయ సన్మానం



**జమ్మికుంట, జూన్ 29 (సింగిడి) :** ఆదివారం జమ్మికుంట పట్టణంలో జరిగిన ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించి పట్టణ అధ్యక్షుడిగా గెలుపొందిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ లెంకలపల్లి శరత్ కుమార్ ను కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ ఘనంగా సన్మానించారు. స్థానిక సంస్థల ఎన్నికల ను తలపించే విధంగా జరిగిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికల లో తనదైన శైలిలో ప్రచారం నిర్వహించి జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా శరత్ గెలుపొందడం సంతోషంగా ఉందని రమేష్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని తనకు అవకాశం ఇచ్చే గెలిపించిన ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తూ సంఘం బలోపేతానికి ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. అనంతరం శరత్ మాట్లాడుతూ, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం తన సాయిశక్తి ల పనిచేస్తూ సంఘం సంక్షేమం కోసం పనులు చేస్తానని తెలిపారు. తనపై అభిమానంతో తనకు శుభాకాంక్షలు తెలిపిన కే డి సి సి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దంపల్లి సర్పంచ్ ఎగిత కుమార్ జవ్వాజి చిరంజీవి జోడు కుమార్ వోల్లాల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మేడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో

## ఉచిత వైద్య శిబిరం

సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు స్థానికులకు నిపుణుల వైద్య సేవలు, ఉచిత ఆరోగ్య పరీక్షలు




**కరీంనగర్, జూన్29(సింగిడి):** కరీంనగర్‌లోని మేడికవర్ ఆస్పత్రి, సింగరేణి పదవీ విరమణ ఉద్యోగుల ఆధ్వర్యంలో సోమవారం విద్యారణ్యపురి కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలకు నిపుణులైన వైద్యులు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి సేవలు అందించారు. సాధారణ వైద్యంతో పాటు ఎముకలు, కీళ్ల సమస్యలు, శస్త్రచికిత్స సంబంధిత వ్యాధులు, స్త్రీ, ప్రసూతి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. అలాగే రక్తపోటు, మధుమేహం, గుండె పరీక్ష (ఈసీజీ), శరీర ద్రవ్యరాశి సూచిక (బీఎంఐ) పరీక్షలను కూడా ఉచితంగా చేశారు. శిబిరంలో డా. లోకేష్, డా. రాకేష్, డా. అబ్దుల్ వారిస్ ఉస్మానీ, డా. నయన పాల్గొని రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి కేంద్ర అధికారి గుర్రం కిరణ్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి ప్రాంతానికే అందించాలనే లక్ష్యంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి ప్రతినిధులు కోట కరుణాకర్, సంతోష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని..

## శివలింగానికి జలాభిషేకం

ప్రత్యేక పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్.. వందలాదిగా తరలివచ్చిన మహిళలు భక్తులు





**జమ్మికుంట, జూన్ 29 (నినాదం)** జమ్మికుంట పట్టణంలోని అతి పురాతన దేవాలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో గల శివలింగాన్ని సోమవారం ప్రజలు వర్షాలు పడాలని కోరుతూ జలాభిషేకం నిర్వహించారు. ఆలయంలో ఉన్న శివలింగం మునిగేంత వరకు వందలాది మంది భక్తులు నీటితో అభిషేకం చేయగా భవాని భజన మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు భజనలు నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తో పాటు పలువురు జలాభిషేకం లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే పంటలు బాగా పడతాయని త్రాగు, సాగు నీటికి ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. జమ్మికుంట పట్టణం పలు ఆలయాలతో వీరాజిల్లుతుందని ఆలయాల అభివృద్ధిలో వైశ్యుల పాత్ర కీలకంగా ఉందని అన్నారు. వైశ్యులతోపాటు ఎంతో మంది వ్యాపారాలు వారికి తోచిన విధంగా ఆలయాల అభివృద్ధి కొరకు విరాళాలు అందిస్తూ అభివృద్ధికి అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రతిరోజు శివాలయంలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమం అద్భుతమని వారు చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భవానీ భజన మండలి సభ్యులు అన్నపూర్ణ సేవా సమితి సభ్యుల తోపాటు పలువురు వ్యాపారులు భక్తులు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రామగుండం సమగ్రాభివృద్ధికి సీఎంకు

# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కీలక వినతి"

800 మెగావాట్ల బీ థర్మల్ ప్లాంట్, ప్రారంభం,

అర్బన్ చాలెంజ్ ఫండ్‌లో కార్పొరేషన్ చేర్పునకు విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 29(సింగిడి):** రామగుండం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలతో ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామగుండం 1ఐ800 మెగావాట్ల బీ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. అలాగే రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌ను అర్బన్ చాలెంజ్ ఫండ్ పథకంలో చేర్చి, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు, పార్కులు, వైద్యం, విద్య తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంగా మరింత అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనలను సానుకూలంగా



పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రామగుండం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.

# నియోజకవర్గ ప్రజల సంక్షేమమే మా లక్ష్యం..

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే

**జమ్మికుంట, జూన్ 29 (సింగిడి):** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి, రాజపల్లి, చెల్పూర్, బొత్తలపల్లి, పెద్దపాపయ్యపల్లి, కాట్రపల్లి గ్రామాల్లో లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం వారి గడప వద్దకే చేరేలా చేసి, బాధిత కుటుంబాలకు ధైర్యం నింపారు. ప్రజలు కష్టాల్లో ఉన్న ప్రతి సందర్భంలో అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తాను. ప్రజల విశ్వాసమే నాకు బలం. వారి సేవ చేయడమే నా బాధ్యత, సంక్షేమమే నా లక్ష్యం" అని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సమయంలో అండగా నిలుస్తూ, ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రతి ఇంటి గడపకు చేర్చడంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, అభివృద్ధి--సంక్షేమమే ఎజెండాగా



ముందుకు సాగుతున్నారు. కార్యక్రమంలో కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి జావెద్, పిఎసిఎస్ చైర్మన్ కొండాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేష్ మరియు గ్రామ సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు బీఆర్ఎస్ కార్యకర్తలు, పాల్గొన్నారు

# నేరాల నియంత్రణకు ప్రజల సహకారమే కీలకం

## డీసీపీ, బి.రామ్‌రెడ్డి

**గోదావరిఖని, జూన్ 29(సింగిడి):** నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం గోదావరి ఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన స్టేషన్ నిర్వహణ, రికార్డులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. అనంతరం డివిజన్ పోలీస్ అధికారులతో సమావేశమై ఆస్తి, సైబర్, మహిళలపై నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ స్ట్రీట్ కార్నర్ సమావేశాలు, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్ర



మాల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే సీసీ కెమెరాల ఏర్పాటు, ట్రాఫిక్ నిబంధనల అమలు, యువతను మాదకద్రవ్యాలు, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి దుష్ప్రవర్తనల నుంచి దూరంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రాజీవ్



రహదారిపై ప్రమాదాల నివారణకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీల్లో వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు రమేష్,మనోహార్, అనూష పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన

ఓటరు సవరణ ప్రక్రియపై మంత్రి సమీక్ష

చిగురుమామిడిలో అభివృద్ధి పనులు, బొమ్మనపల్లిలో ఇంటింటి ఓటరు నమోదు పరిశీలన

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, జూన్29(సింగిడి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో రూ. 16 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న వివో మహిళా సమాఖ్య భవనానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణాన్ని నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మహిళలతో మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, గ్రామాల్లో సామూహిక భోజనాలు, వేడుకల కోసం ప్రభుత్వం అందించిన స్టీల్ ప్లేట్లు, గ్లాసులను వినియోగించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల సమావేశాలు, కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మంత్రి పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు, బూత్



స్థాయి ప్రతినిధులతో మాట్లాడి నమోదు ఫారాల పంపిణీ, నమోదు పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఓటరికి నమోదు ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన పత్రాలతో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఆర్డీవో శర్మిల, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి.

మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

1 కలెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపు.

**పెద్దపల్లి, జూన్ 29(సింగిడి):** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను వెంటనే మంజూరు చేయాలని సీపీఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, స్థలం లేని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. అర్హులైన పేదలకు గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 1న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడికి సీపీఐ పిలుపునిచ్చిందని, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై కూడా ఆయన విమర్శలు



చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, జిల్లా నాయకులు కడారి సునీల్, మార్కాపూర్ సూర్య, రమేష్, నవీన్, కల్లేపల్లి రవి, జింక విఠల్, ఏఐఎస్ఎఫ్ నాయకులు బాలసాని లెనిన్, రేణిగుంట్ల క్రితం తదితరులు పాల్గొన్నారు.

# 35వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

51 లక్షలతో సీసీ రహదారి నిర్మాణానికి భూమిపూజ

ప్రజా అవసరాలకు ప్రాధాన్యమిస్తూ మౌలిక వసతుల విస్తరణ,మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్, జూన్29(సింగిడి):** కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగర అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతు న్నాయని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. నగరంలోని 35వ డివిజన్ పరిధిలో కాపువాడ, వెంకటసాయి థియేటర్ వెనుక ప్రాంతంలో రూ. 51 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రహదారి నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేసి ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ, 35వ డివిజన్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో ఎంపీ నిధుల ద్వారా రూ. 5 లక్షలతో సామాజిక భవనం నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేసినట్లు



పేర్కొన్నారు. నగరంలోని అన్ని డివిజన్‌లలో రహదారులు, మురుగు కాలువలు, పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పనుల్లో నాణ్యతను పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సీసీ రహదారి నిర్మాణంతో కాపువాడ ప్రాంత ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న రవాణా సమస్యలకు ఉపశమనం లభించడంతో పాటు వర్షాకా లంలో నీరు నిల్వ, బురద సమస్యలు తగ్గను న్నాయని మేయర్ అన్నారు. నగర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, 35వ డివిజన్ కార్పొరేటర్ సాదవేని సుజాత శ్రీనివాస్, కార్పొరేటర్ తోట అనిల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి. డీఆర్ఓ రాజేశ్వరి



**పెద్దపల్లి, జూన్ 29 (సింగిడి):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు, ఉద్యోగం కల్పించడం, అక్రమంగా పెన్షన్లు పొందుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వచ్చిన వినతులపై సంబంధిత అధికారులకు పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఓట్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో పాల్గొన్న ప్రణవ్...

- బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలి

బిఎల్ఏ విధిగా బిఎల్ఓతో సర్ కార్యక్రమంలో పాల్గొనాలి..

కొత్త ఓటర్లను జాబితాలో చేర్పించాలని సూచన



**జమ్మికుంట, జూన్ 29 (సింగిడి):** ఓటు జాబితా సవరణ ప్రక్రియ సర్ కార్యక్రమంలో ప్రతి బిఎల్ఏ తప్పనిసరిగా పాల్గొనాలని ప్రతి ఓటు చాలా ముఖ్యం కాబట్టి జాగ్రత్తగా వ్యవహరించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సూచించారు. సోమవారం హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలో ఇంటింటికి జరుగుతున్న ఓటర్ జాబితా సమగ్ర సర్వేలో కో ఆర్డినేటర్లతో కలిసి ప్రణవ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని బూత్ లలో బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని,బిఎల్ఓలు ఇచ్చే సెట్ లను జాగ్రత్తగా నింపాలని,కొత్త ఓట్ల నమోదు ప్రక్రియలో అవగాహన కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఈ సవరణ ప్రక్రియ నిశితంగా పరిశీలిస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరు ఒక్క ఓటు కూడా కోల్పోకుండా,గల్లంతు అవ్వకుండా నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్ ప్రక్రియ కో ఆర్డినేటర్లు,మండల అధ్యక్షుడు,గ్రామ శాఖ అధ్యక్షుడు,గ్రామశాఖ కో ఆర్డినేటర్లు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన కార్ఖానా గడ్డ ప్రభుత్వ భూమి

ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్

**కరీంనగర్, జూన్29(సింగిడి):** కరీంనగర్ నగరంలోని కార్ఖానా గడ్డ సర్వే నంబర్--53లో ఉన్న ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 29వ డివిజన్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదులో భాగంగా, సర్వే నంబర్ 53కు చెందిన 11 ఎకరాలు 14 గుంటల ప్రభుత్వ భూమిని ఫోర్జరీ



ప్రక్రియల ద్వారా కల్లేపల్లి బలరాజు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అనంతరం ఆ భూమి కల్లేపల్లి కనకమ్మ నుంచి బహుమతిగా వచ్చినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి, రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆ స్థలంలో సుమారు 779 గజాల భూమిని అక్రమంగా విక్రయించినట్లు ఫిర్యాదులో వివరించారు. ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి రక్షించి, అక్రమ లావాదేవీలకు పాల్పడిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ జిల్లా యంత్రాంగాన్ని కోరారు.

## గ్రామీణ యువతకు ఎన్‌టిపిసి చేయూత.. పోటీ పరీక్షల కోచింగ్ ప్రారంభం



**గోదావరిఖని , జూన్ 29(సింగిడి):** గ్రామీణ నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు ఎన్‌టిపిసి రామగుండం మరో ముందడుగు వేసింది. దీప్తి మహిళా సమితి (డీఎంఎస్) సహకారంతో ఆరు నెలల పాటు నిర్వహించే పోటీ పరీక్షల కోచింగ్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించింది. ఈ శిక్షణ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు నాణ్యమైన కోచింగ్, మార్గదర్శకత్వం అందించనున్నారు. స్థానికంగానే కోచింగ్ అందించడం ద్వారా విద్యార్థులపై ఆర్థిక భారాన్ని తగ్గించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎన్‌టిపిసి అధికారులు తెలిపారు.

## రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట.

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు




**పెద్దపల్లి , జూన్ 29 (సింగిడి న్యూస్):** రైతుల సంక్షేమం, సహకార రంగం బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండలం నీరుకుల గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కన్స్యూమర్ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్, డీజిల్ బంక్)ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ. 30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు. రైతుల సౌకర్యార్థం భారీ గోదాముల నిర్మాణం చేపడుతున్నామని, సహకార రంగాన్ని బలోపేతం చేస్తూ గ్రామీణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. నీరుకుల గ్రామానికి త్వరలో మానేరు వాగు మంచినీరు, బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# తక్కువ మాటలు.. ఎక్కువ పని

## అభిమానికి సమంత రిప్లై

ప్రస్తుతం అగ్రకథానాయిక సమంత డబుల్ హ్యాపీనెస్‌లో ఉన్న విషయం తెలిసిందే. సుదీర్ఘ విరామం తర్వాత ఆమె నటించిన 'మా ఇంటి బంగారం' విజయం సాధించడంతో అభిమానులు వరుస పోస్ట్‌లు పెడుతున్నారు. వారందరికీ సమంత రిప్లై ఇస్తున్నారు. తాజాగా ఓ అభిమాని పోస్ట్‌ను ఇన్‌స్టాలో షేర్ చేసిన ఆమె ఆసక్తికర క్యాప్షన్ పెట్టారు. 'డియర్ స్వర్ణ (సినిమాలో సమంత పాత్ర పేరు).. ఇంట్లో ఆడపిల్లలు ఎప్పుడూ మహాలక్ష్మిలా ఉండాల్సిన అవసరం లేదు.. ఒక్కోసారి కాళిమాతలాగా కూడా మారాలని నువ్వు నిరూపించావు..' అని సదరు నెటిజన్ చిత్రబృందానికి అభినందనలు తెలిపారు. ఈ పోస్ట్‌ను షేర్ చేసిన సమంత.. 'తక్కువ మాట్లాడాలి. ఎక్కువ పనిచేయాలి. మన పనే మన విజయాన్ని చూపిస్తుంది. మీ అందరి అభిమానానికి కృతజ్ఞతలు. మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది' అని రాసుకొచ్చారు.



**రూ.73కోట్ల 'మా ఇంటి బంగారం'..**
కాగా.. విడుదలకు ముందు నుంచే టికెట్ల బుకింగ్స్‌లో హవా చూపిన ఈ చిత్రం.. విడుదల అనంతరం మౌత్ టాక్‌తో మంచి వసూళ్లను ఖాతాలో వేసుకుంటోంది. పది రోజుల్లో రూ. 73కోట్లు సాధించింది. నార్త్ అమెరికాలో రెండు మిలియన్ల క్లబ్‌లో చేరింది. దీంతో త్వరలోనే ఈ సినిమా రూ. 100కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు విశ్వాసంగా ఉన్నారు.




# వైజాగ్ వేదికగా నేడు లెనిన్ ట్రైలర్ విడుదల

అక్కినేని అఖిల్ అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మాస్ కంబ్యాక్ మూవీ 'లెనిన్' ఇప్పుడు ప్రమోషన్స్‌లో వేగం పెంచింది. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొనగా, తాజాగా ట్రైలర్ లాంచ్‌కు సంబంధించిన అప్‌డేట్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతోంది.

చిత్ర బృందం 'లెనిన్' థియేట్రికల్ ట్రైలర్‌ను జూన్ 30న విశాఖపట్నంలో గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించింది. సాయంత్రం 4 గంటలకు నగరంలోని ప్రముఖ శరత్ థియేటర్‌లో ఈ ఈవెంట్ జరగనుంది. ట్రైలర్ లాంచ్ కోసం ఇప్పటికే భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అఖిల్ అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోస్టర్‌లో అఖిల్ పూర్తిస్థాయి రస్టిక్ లుక్‌లో సైకిల్ తొక్కుతూ కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. 'ఏజెంట్' తర్వాత అఖిల్ నుంచి వస్తున్న ఈ సినిమా ఆయన కెరీర్‌కు కీలకంగా మారనుంది. చాలా కాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న అఖిల్, ఈసారి పూర్తిస్థాయి మాస్ యాక్షన్ కథను ఎంచుకోవడం విశేషం. ఈ చిత్రంలో అఖిల్ సరసన యువ నటి భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. వీరిద్దరి కెమిస్ట్రీ కూడా సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మనం ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై మంచి అంచనాలు నెలకొన్నాయి. జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'లెనిన్' చిత్రం అఖిల్ కెరీర్‌లో అత్యంత కీలకమైన సినిమాగా భావిస్తున్నారు.

# ఎన్నో యుద్ధాలు చేశాం

## రాహుల్ సాంకృత్యాయన్‌కు విజయ్ బర్త్‌డే విషెస్



విజయ్ దేవరకొండ హీరోగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'రణబాలి'. నేడు రాహుల్ పుట్టినరోజు సందర్భంగా విజయ్ ఆయనకు విషెస్ చెప్పారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'టాక్సీవాలా'ను గుర్తుచేసుకున్నారు. టాక్సీవాలా' వచ్చి తొమ్మిదేళ్లు దాటింది. ఈ తొమ్మిదేళ్లలో మనమిద్దరం ఎన్నో విషయాల్లో ఎదిగాం. అర్థవంతమైన కథలు రాయాలి.. ప్రేక్షకులను అలరించాలనే నీ పట్టుదలలో.. నీ పాత్రకు ప్రాణం పోయాలనే నా తపనలో ఎలాంటి మార్పూ రాలేదు. మనం కలిసి చేసింది కేవలం రెండు సినిమాలే.. అయినా వాటి కోసం ఎన్నో యుద్ధాలు చేశాం. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాం. అన్ని అడ్డంకుల మధ్య విడుదలైన మన మొదటి సినిమా. ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు రెండో చిత్రానికి కూడా నేను నీకు తోడుగా ఉన్నాను. మనం మళ్లీ ఆ ప్రేక్షకాదరణను పునరావృతం చేద్దాం. విజయాన్ని అందుకుందాం అని విజయ్ దేవరకొండ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. రాహుల్ సినిమాలో భాగమవడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు విజయ్ తెలిపారు. ఆయన పనితనాన్ని ప్రపంచం చూడబోతున్నందుకు ఎంతో ఉత్సాహంగా ఉందని పేర్కొన్నారు. విజయ్ దేవరకొండకు జోడీగా రష్మిక నటిస్తోన్న ఈ సినిమా సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. 1854 నుంచి 1878 మధ్యకాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా 'రణబాలి' చిత్రం రూపొందుతోంది.

# ఇరుముడి కట్టు లిరికల్ వీడియో విడుదల

Irumudi Kattu




మాస్ మహారాజా రవితేజ హీరోగా దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న డివోషనల్ థ్రిల్లర్ 'ఇరుముడి'సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన తొలి పాట 'ఇరుముడి కట్టు' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అయ్యప్ప స్వామి భక్తి నేపథ్యంలో రూపొందిన ఈ గీతం భక్తి భావాలను మళ్లీ మళ్లీ గుర్తు చేసేలా ఉండటంతో సోషల్ మీడియాలో మంచి స్పందనను సొంతం చేసుకుంది. సోమవారం చిత్ర బృందం విడుదల చేసిన ఈ లిరికల్ వీడియోలో రవితేజ భక్తి పారవశ్యంలో మునిగి పోయిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ ప్రారంభమయ్యే ఈ పాట, చివరి వరకు భక్తి రసాన్ని కొనసాగిస్తూ శ్రోతలను అలరిస్తోంది. పాటలో అయ్యప్ప మాలధారణలో కనిపించిన రవితేజ, భక్తి భావాలతో నిండిన స్టెప్పులు వేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన లుక్, ఎక్స్‌ప్రెషన్స్, పాట చిత్రీకరణకు సంబంధించిన విజువల్స్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచాయి. విడుదలైన కొద్ది గంటల్లోనే ఈ పాట సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ గ్లామరస్ హీరోయిన్ మెహ్రీన్ పిర్జాదా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. 2016లో విడుదలైన 'కృష్ణగాడి వీర ప్రేమగాథ' చిత్రంతో తెలుగు సినీ పరిశ్రమలో అడుగుపెట్టిన ఈ బ్యూటీ, తొలి సినిమాతోనే మంచి విజయంతో పాటు ప్రేక్షకుల ప్రశంసలను అందుకుంది.ఆ తర్వాత వరుస అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. కొంతకాలం స్టార్ హీరోయిన్‌గా వరుస సినిమాలతో

# బికినీ అందాలతో టెంపరేచర్ పెంచేస్తున్న మెహ్రీన్ పిర్జాదా

అలరించిన మెహ్రీన్‌కు ప్రస్తుతం అవకాశాలు కొంత తగ్గినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం తన గ్లామర్‌తో ఎప్పటికప్పుడు అభిమానులను ఆకట్టుకుంటూనే ఉంది. తాజాగా మెహ్రీన్ షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బికినీ అవుట్‌ఫిట్‌లో స్టైలిష్‌గా కనిపిస్తూ తన గ్లామర్‌తో అభిమానులను ఫిదా చేసింది.ఆమె హాట్ లుక్, కిల్లింగ్ పోజులు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటుండగా, ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో భారీగా ట్రెండ్ అవుతున్నాయి.



Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737